RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :156 మంగళవారం, సెప్టెంబర్ 23, 2025, పేజీలు -20 వెల :5/-



## వీధి వ్యాపారుల కోసం
# ప్రత్యేక వెండింగ్ జోన్స్

- వీధి దీపాలకు సోలార్ విద్యుత్ వినియోగం
- చెరువుల వద్ద పైలట్ ప్రాజెక్టుగా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు
- తెలంగాణ రైజింగ్ కోర్ అర్బన్ అభివృద్ధిపై స్పెషల్ ఫోకస్
- అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ రెడ్డి సూచన 2లో

## సింగరేణి కార్మికులకు
# దసరా బొనాంజా

**34శాతం బోనస్ ప్రకటించిన ప్రభుత్వం**

**ఒక్కో కారమికుడికి రూ.1,95,610 చెల్లింపు**

(తెలంగాణ పత్రిక ప్రతినిధి)దసరా సందర్భంగా సింగరేణి కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం తీపి కబురు అందించింది. ముందుగానే బోనస్ ప్రకటించింది. 2లో





## రహదారుల నిర్మాణానికి త్వరగా భూసేకరణ

- భూ సేకరణ విషయంలో మానవీయ కోణం
- రహదారుల నిర్మాణంపై రైతులకు వివరించాలి
- రైతులకు తక్షణమే పరిహారం అందేలా చేయాలి
- చిన్నచిన్న కారణాలతో పనులు ఆసల్యం కారాదు
- రహదారుల నిర్మాణపై ఉన్నత స్థాయి సమీక్షలో సిఎం రేవంత్

వివరాలు 2లో.

# సింగరేణి ...
# ఓ ఉద్యోగాల గని



(తెలంగాణ పత్రిక ప్రతినిధి)సింగరేణి సంస్థ బొగ్గు గని మాత్రమే కాదని, అది ఒక ఉద్యోగ గని అని డిప్యూటి సిఎం భట్టివిక్రమార్క తెలిపారు. సింగరేణి సంస్థ రాష్ట్రప్రభుత్వానికి ఆత్మవంటిదని అన్నారు. సింగరేణి కార్మికులకు బోనస్ ప్రకటించిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సింగరేణి సంస్థను జాగ్రత్తగా నడుపుతున్న కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న సింగరేణి యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు. సింగరేణి సంస్థలో అన్ని రకాల ఉద్యోగులు కలిసి 71 వేల మంది ఉన్నారని, రాష్ట్రప్రభుత్వం, సింగరేణి సంస్థ కలిసి గొప్ప నిర్ణయం తీసుకున్నాయని అన్నారు. సింగరేణి లాభాల్లో కొంత మొత్తాన్ని ఉద్యోగులకు పంపిణీ చేయాలని నిర్ణయించామని, గత పదేళ్లుగా సింగరేణి సంస్థ కొత్త బ్లాక్ లకు వేలంలో పాల్గొనలేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి లాభాల్లో 34 శాతాన్ని కార్మికులకు పంచాలని నిర్ణయం తీసుకున్నామని, ఒక్కో కార్మికుడికి బోనస్ రూ. 1,95,610 పంపిణీ జరుగుతుందని అన్నారు. మొత్తంగా రూ. 819 కోట్లను సింగరేణి కార్మికులకు పంపిణీ చేస్తామని, సింగరేణి సంస్థ మొత్తంగా రూ.6,394 కోట్లు- ఆర్జించిందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.



## భద్రకాళి ఆలయంలో
# శరన్నవరాత్రి




## బాసరలో ఘనంగా శరన్నవరాత్రి

**వేడుకగా ఉత్సవాలు ప్రారంభం**

**చిన్నారుల అక్షరాభ్యాసాలకు రద్దీ**

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) ప్రముఖ పుణ్యక్షేత్రం బాసరలో దేవీ శరన్నవరాత్రులు సోమవారం వైభవంగా ప్రారంభం అయ్యాయి. తొలిరోజు అమ్మవారు శైలపుత్రిగా దర్శనమిచ్చారు. 12లో

## ఆక్రమనల తొలగింపులో వెనక్కి తగ్గం

**ఆక్రమణల నుంచి మొత్తం 923 ఎకరాల రక్షణ**

**హైడ్రాకమిషనర్ రంగనాథ్ వెల్లడి**

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) ఆక్రమణలను తొలగించడంలో వెనక్కి తగ్గేది లేదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ మరోమారు స్పష్టం చేశారు. ఇప్పటివరకు మొత్తం 923 ఎకరాలను ఆక్రమణల నుంచి రక్షించామని హైడ్రా (ఐ÷ూసశ) కమిషనర్ రంగనాథ్ తెలిపారు. హైదరాబాద్‌లో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సుమారు రూ.50 వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూములు రక్షించినట్లు- తెలిపారు. హైదరాబాద్ నగరంలో దాదాపు 60 చెరువులు కనుమరుగయ్యాయని చెప్పారు. - మిగతా2లో



## 26న రేవంత్ చేతుల మీదుగా బతుకమ్మ కుంట ప్రారంభం: రంగనాథ్ 2లో



## నేడు మేడారం సందర్శనకు
# సిఎం రాక

**ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి సీతక్క**

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం మేడారం సందర్శించనున్నారు. సిఎం పర్యటన నేపథ్యంలో పంచాయితి రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క మేడారంలో అభివృద్ధి పనులను పరిశీలించారు. తాడ్వాయి మండలం లోని మేడారం సమ్మక్క సారలమ్మ తల్లులను మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, ఎస్పి షబరిష్ లతో కలిసి దర్శించుకున్నారు. - మిగతా2లో

## మానవత్వం చాటుకున్న మంత్రి సీతక్క

బైక్ ను బస్ ఢీకొట్టడం తో గాయాలపాలైన వ్యక్తిని దగ్గర ఉండి హాస్పటల్‌కు పంపించిన మంత్రి సీతక్క



## మనవాళ్ళకు ఆటంకంగా మారిన
# అమెరికా విధానాలు

**కేంద్రం రిమ్మకె నీరెత్తినట్లుగా ఉంది: పొన్నం**

హుస్నాబాద్ శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో కుటుంబం సమేతంగా అమ్మవారిని మంత్రి పొన్నం ప్రభాకర్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. 2లో

## పేదల ఇళ్లపై బుల్డోజర్లు



- కాంగ్రెస్‌ను నమ్మినందుకు నిండా మునిగారు
- బిఆర్ఎస్ అధ్యక్షుడు కెటిఆర్

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇళ్లను కూల్చివేస్తోందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. పేదలు కట్టుకున్న గూళ్లను కూల్చేస్తే వారు ఎక్కడికి పోతారని ప్రశ్నించారు. తాజా కూల్చివేతలపై ఆయన మండిపడ్డారు. - మిగతా2లో



## కెటిఆర్ పరువు నష్టంపై
# బండి కౌంటర్ దాఖలు

- ఫోన్ ట్యాపింగ్ నిందితుల వాంజ్మూలం ఆధారంగా ఆరోపణలు
- క్షమాపణలు చెప్పడం కూడా అనవసరం

- మిగతా2లో

# నగరంలో మరోమారు కుంభవృష్టి

## భారీ వర్షంతో తల్లడిల్లిన రాజధాని
## భారీ వర్షంతో రోడ్లపైనిలిచిన వాననీరు

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) రాజధాని హైదరాబాద్ నగరవ్యాప్తంగా క్యూమిలో నింబస్ మేఘాలు అలుముకున్నాయి. దీంతో నగరంలో మరోమారు భారీ వర్షం కురిసింది. పలు ప్రాంతాల్లో మధ్యాహ్నం మూడు గంటల నుంచి తేలికపాటి జల్లులు పడుతుండగా.. ఆ తర్వాత అవి జోరువానగా మారాయి. దీంతో ఎక్కడిక్కడ నీరు నిలిచిపోవడంతో వాహనదారులు ట్రాఫిక్ చిక్కుల్లో పడ్డారు. నగరంలో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు.



## ఎన్‌కౌంటర్‌లో మరో ఇద్దరు
# అగ్రనేతల హతం

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో మరో ఎన్‌కౌంటర్ జరిగింది. ఇందులో ఇద్దరు అగ్రనేతలు హతమయ్యారు. ఎదురు కాల్పుల్లో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ- సభ్యులు ఇద్దరు మృతిచెందారు. - మిగతా2లో





# సమ్మక్కసాగర్ ప్రాజెక్ట్‌కు ఛత్తీస్‌ఘడ్ సుముఖత

**నీటమునిగే భూమికి పరిహారం చెల్లింపునకు ఉత్తమ్ అంగీకారం**

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) తెలంగాణ రాష్ట్రంలోని సమ్మక్కసాగర్ ప్రాజెక్ట్‌కు ఎన్‌ఓసీ ఇచ్చేందుకు ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం ముందుకు వచ్చింది. రాయ్‌పూర్‌లో సీఎం విష్ణు దేవ్ సాయిని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ కలిశారు. నీట మునిగే భూభాగం పరిహారం భరించేందుకు తెలంగాణ అంగీకారం తెలిపింది. ములుగు జిల్లాలో 6.7 టీఎంసీ సామర్థంతో ఈ సమ్మక్క సాగర్ డ్యామ్ నిర్మాణం జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్టు వల్ల నల్గొండ, వరంగల్‌లో తాగునీటి సమస్యలకు పరిష్కారం లభించనుంది.రామప్ప-పాఖాల లింక్ కెనాల్ కింద కొత్తగా 12,146 ఎకరాలకు నీరు అందుతుంది. - మిగతా2లో



## ఓటుకు నోటు కేసులో ముగిసిన విచారణ

**తీర్పును రిజర్వ్ చేసిన సుప్రం కోర్టు**

## అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై ప్రాథమిక నివేదిక

**పైలట్ల పనితీరుపై విమర్శలు సరికాదని సుప్రీం వ్యాఖ్య**

న్యూఢిల్లీ:అహ్మదాబాద్ ఎయిరిండియా విమా న ప్రమాదానికి సంబంధించిన ప్రాథమిక నివేదికపై సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. పైలట్ల పని తీరులో లోపాలు ఉన్నట్లు ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో ప్రాథమిక నివేదికను అత్యున్నత న్యాయ స్థానం పరిగణనలోకి తీసుకుంది. ఈ నివేదికఈ నివేదికపై ఊహాజనిత కథనాలు దురదృష్టకరమని, అది బాధ్యతారాహిత్యమేనని పేర్కొంది. - మిగతా12లో

## సింగరేణి కార్మికులకు దసరా బొనాంజా

**-మొదటిపేజీ తరువాయి:** దసరా సందర్భంగా సింగరేణి కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం తీపి కబురు అందించింది. ముందుగానే బోనస్ ప్రకటించింది. లాభాల్లో 34 శాతం కార్మికులకు పంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. ఒక్కో కార్మికుడికి బోనస్‌గా రూ.1,95,610 ఇవ్వనున్నట్లు- తెలిపారు. హైదరాబాద్‌లో పలువురు మంత్రులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ మేరకు వెల్లడించారు. కాంట్రాక్ట్ కార్మికులకూ బోనస్ చెల్లిస్తామని భట్టి తెలిపారు. కాంట్రాక్ట్ కార్మికులకు బోనస్ ఇవ్వడం దేశ చరిత్రలోనే తొలిసారని చెప్పారు. సింగరేణి సంస్థలోని 41వేల మంది శాశ్వత ఉద్యోగులకు మొత్తంగా రూ.819 కోట్లు- బోనస్‌గా పంపిణీ చేస్తాం. 30వేల మంది కాంట్రాక్ట్ ఉద్యోగులకూ రూ.5,500 చొప్పున అందజేస్తాం. కోల్ ఇండియా నుంచి వచ్చే బోనస్‌ను దీపావళికి పంపిణీ చేస్తాం. భవిష్యత్‌లోనూ సింగరేణి కార్మికులకు అండగా ఉంటాం. జీఎస్టీ మార్పుల వల్ల రాష్ట్రాలు ఆదాయం కోల్పోతున్నాయి. కోల్పోతున్న ఆదాయాన్ని కేంద్రం భర్తీ చేయాలి. ఏకపక్షంగా నిర్ణయం తీసుకుని రాష్ట్రాలపై భారం వేయడం సరికాదు. వచ్చే ఐదేళ్లపాటు- కేంద్రం వయబులిటీ గ్యాప్ ఫండ్ ఇవ్వాలని రేవంత్‌రెడ్డి అన్నారు.

# వీధి వ్యాపారుల కోసం ప్రత్యేక వెండింగ్ జోన్స్

**-మొదటిపేజీ తరువాయి:** వీధి వ్యాపారుల కోసం ప్రత్యేక వెండింగ్ జోన్స్‌ను ఏర్పాటు- చేయాలని సిఎం రేవంత్ రెడ్డి అధికారులకు దిశానిర్దేశం చేశారు. మల్టీ స్టోరేజ్ బిల్డింగ్స్, ఫైర్ సేఫ్టీ అంశాలపై పలు సూచనలు చేశారు ముఖ్యమంత్రి. వీధి దీపాలకు సోలార్ విద్యుత్ వినియోగం, కొత్తగా పునరుద్ధరిస్తున్న చెరువుల వద్ద పైలట్ ప్రాజెక్టుగా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు- అంశాన్ని పరిశీలించాలని సీఎం సూచించారు. తెలంగాణ రైజింగ్ కోర్ అర్బన్ ఏరియా అభివృద్ధిపై సంబంధిత అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రతిపాదనలను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి అధికారులు తీసుకువచ్చారు . ఐదు ప్రధాన అంశాల ప్రాతిపదికన అభివృద్ధి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు- సీఎంకు వివరించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. కోర్ అర్బన్ రీజియన్‌లో వీధుల ఆధునీకరణ, సుందరీకరణ చేపట్టాలని మార్గనిర్దేశర చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలోని పబ్లిక్ టాయిలెట్స్ నిర్వహణకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు- చేయాలని సూచించారు ముఖ్యమంత్రి. విద్యుత్ సబ్ స్టేషన్ల అప్‌గ్రేడేషన్‌తో పాటు-, విచ్చలవిడిగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లను స్ట్రీమ్ లైన్ చేసి రీ-లొకేట్ చేయాలని దిశానిర్దేశర చేశారు సీఎం. మంచినీటి, మురుగునీటి వ్యవస్థపై నిర్వహణ వేర్వేరుగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనుమతుల విషయంలో వివిధ విభాగాల మధ్య సమన్వయం ఉండేలా చూసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

# రహదారుల నిర్మాణానికి త్వరగా భూసేకరణ

**-మొదటిపేజీ తరువాయి:** తెలంగాణ రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి భూ సేకరణ, పరిహారం పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. భూ సేకరణ విషయంలోమానవీయ కోణంలో వ్యవరించాలని... అదే సమయంలోరహదారుల నిర్మాణంతో కలిగేలాభాలనురైతులకు వివరించి ప్రక్రియను వేగవంతంచేయాలని కలెక్టర్లను సీఎం ఆదేశించారు. ఆర్బిట్రేషన్ కేసులనుత్వరగాపరిష్కరించాలని సూచించారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణం.. అనుమతుల జారీ, నూతనప్రతిపాదనలకు ఆమోదం తదితర అంశాలపైప్రత్యేక దృష్టి సారించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ), జాతీయ రహదారుల విభాగం (ఎన్‌హెచ్), జాతీయ రహదారులు, రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ (మోర్త్), రహదారులు, భవనాల శాఖ, అటవీ శాఖ అధికారులతోసచివాలయంలో సోమవారం సమీక్ష నిర్వహించారు. జాతీయ రహదారులకునెంబర్ల కేటాయింపు... సూత్రప్రాయ అంగీకారం తెలుపుతున్నా... తర్వాత ప్రక్రియలో ఆలస్యంపై ముఖ్యమంత్రి ఆరా తీశారు.. చిన్న చిన్నకారణాలతో పలురహదారుల పనుల్లో జాప్యం వాటిల్లుతుండడం సరికాదని.. వెంటనే ఆయా సమస్యలనుపరిష్కరించాలని సంబంధిత శాఖాధికారులకు సీఎం సూచించారు. భూ సేకరణను వేగవంతం చేసి పరిహారం తక్షణమే అందేలా చూడాలని సీఎం అధికారులను ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల పనులువేగవంతంచేయాలని సూచించారు. రీజినల్ రింగు రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) నార్త్ నిర్మాణానికి సంబంధించి కేంద్రం లేవనెత్తిన పలు అంశాలపై సెం ఆరా తీసారు. సందేహాలన్నింటిని ఒకేసారి పంపాలనిఅధికారులకు సూచించారు.. ఆ అంశంపై తాము చర్చించుకున్నామని... ఎటువంటి సందేహాలు లేవని, ఏవైనా ఉంటే వెంటనేపంపుతామని ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు సీఎంకు తెలియజేశారు. ఆర్‌ఆర్‌ఆర్ నార్త్.. సౌత్‌ను రెండు వేర్వురు ప్రాజెక్టులుగా చూడవద్దని... సౌత్‌కు కూడా నార్త్‌కు ఇచ్చిన నెంబర్‌ను కొనసాగించాలని...వెంటనే అనుమతులు మంజూరు చేసి ఏకకాలంలో రెండింటి పనులు ప్రారంభమయ్యేందుకు సహకరించాలని ఎన్‌హెచ్‌ఏఐ అధికారులకు సీఎం సూచించారు. అందుకు ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు సుముఖతవ్యక్తం చేశారు. ఆర్‌ఆర్‌ఆర్ సౌత్ అలైన్‌మెంట్‌కు వెంటనే ఆమోదముద్రవేయాని సీఎం కోరారు...భారత్ ఫ్యూచర్సిటీ-అమరావతి-మచిలీపట్నం 12వరుసల గ్రీన్‌ఫీల్డ్ హైవేకు వెంటనే అనుమతులు ఇవ్వాలని ఎన్‌హెచ్‌ఏఐ అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఫ్యూచర్ సిటీ-లో తాము డ్రైపోర్ట్... లాజిస్టిక్ పార్క్.. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు- చేస్తామని సీఎం తెలిపారు. ఈ గ్రీన్‌ఫీల్డ్ హైవేతో రెండు రాష్ట్రాల రాజధానులమధ్య అనుసంధానం ఏర్పడడంతో సరకురవాణా, ప్రయాణికులకు ఎంతగానో సౌకర్యవంతంగా ఉంటుందని సీఎం అన్నారు. హైదరాబాద్-విజయవాడల మధ్య 70కిలోమీటర్లు దగ్గరవడంతో పాటు- సరకురవాణాతో భారత దేశంలో మరే జాతీయ రహదారిపై లేనంతరద్దీ.. ఆదాయం ఈ గ్రీన్‌ఫీల్డ్ హైవేతో ఉంటుందని సీఎం తెలిపారు. రాష్ట్ర పునర్విభజనచట్టంలోనూ రెండు రాష్ట్రాల మధ్య గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మించాలనిపేర్కొన్నారని సీఎం గుర్తు చేశారు. ఈ నేపథ్యంలోతక్షణమేరంగంలోకి దిగి పీఎంగతిశక్తి లేదా మరేపథకంలోనైనా ఈ రహదారికి అవసరమైన అనుమతులు ఇవ్వడంతో పాటు- అలైన్‌మెంట్ ఖరారు చేయాలని సూచించారు. ఈ రహదారికి సమాంతరంగా తాము రైలు మార్గం అడుగుతున్నామని... బెంగళూర్-శంషాబాద్ ఎయిర్‌పోర్ట్-అమరావతి మధ్య రైలు మార్గం అవసరమని.. వందేభారత్ సహా ఇతర రైళ్ల రాకపోకలకు ఇది అనువుగా ఉంటు-ందని.. లాభసాటిమార్గమని సీఎం అన్నారు. హైదరాబాద్-శ్రీశైలం మార్గంలో రావిర్యాల-మన్ననూర్‌కు సంబంధించి ఎలివేటెడ్ కారిడార్‌కు వెంటనే అనుమతులు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. శ్రీశైలందేవస్థానం, శ్రీశైలంరిజర్వాయర్, -టైగర్ ఫారెస్ నేపథ్యంలోహైదరాబాద్ నుంచి నిత్యం పెద్ద సంఖ్యలో భక్తులు రాకపోకలు సాగిస్తారని సీఎం తెలిపారు. ఎలివేటెడ్ కారిడార్‌కు అవసరమైన అనుమతులు మంజూరు చేసి తక్షణమే పనులు ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని ఎన్‌హెచ్‌ఏఐ అధికారులకు సీఎం సూచించారు. హైదరాబాద్-మన్నెగూడ రహదారిలోమర్రి చెట్ల తొలగింపునకు సంబంధించి ఎన్జీటీలో ఉన్న కేసు పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శికి సీఎం సూచించారు. హైదరాబాద్-మంచిర్యాల-నాగ్‌పూర్ నూతనరహదారికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే సమర్పించిన ప్రతిపాదనలనే అంగీకరించాలని సీఎం కోరారు. తాము ప్రతిపాదించిన మార్గంతో నూతన పారిశ్రామిక పార్క్‌ల ఏర్పాటుతో పాటు పలు జాతీయ రహదారుల అనుసంధానం పూర్తవుతుందని సీఎం తెలిపారు. మంచిర్యాల-వరంగల్-ఖమ్మం-విజయవాడ జాతీయ రహదారి (ఎన్‌హెచ్-163జి), ఆర్మూర్- జగిత్యాల-మంచిర్యాల (ఎన్‌హెచ్-63), జగిత్యాల-కరీంనగర్ (ఎన్‌హెచ్-563), మహబూబ్‌నగర్-మరికల్- దియోసుగూర్ (ఎన్‌హెచ్-167) రహదారులకు సంబంధించి భూ సేకరణ... పరిహారం పంపిణీలో జాప్యంపై ఆయా జిల్లాల కలెక్టర్లను వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. పలుచోట్ల కోర్టు కేసులు పెండింగ్‌లో ఉన్నాయనికలెక్టర్లుముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. అన్ని జిల్లాల్లో ఉన్న కేసులన్నింటిపై నివేదిక రూపొందించి వారంలోపు అడ్వకేట్ జనరల్‌తో చర్చించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వప్రధానకార్యదర్శిరామకృష్ణారావును సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. పరిహారం పంపిణీలో ఆలస్యంపై సీఎం ప్రశ్నించగా కాలా నుంచి నిధుల విడుదలలో జాప్యం ఉందని కలెక్టర్లు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయమై ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు స్పందిస్తూ జాబితాలు అప్‌లోడ్ అయిన వెంటనే నిధులు విడుదలచేస్తున్నామని, కలెక్టర్లు ఆ పనులుత్వరగాచేయాలన్నారు. ఈ విషయంలో ఏమాత్రం జాప్యాన్ని సహించమని సీఎం కలెక్టర్లనుహెచ్చరించారు. భూ సేకరణలోఆర్బిట్రేషన్ కేసులు పెండింగ్‌లో ఉంచడంసరికాదని.. వెంటనే వాటిని పూర్తి చేయడంతో పాటు- కాలాకుజాబితాలను అప్‌లోడ్ చేయాలనికలెక్టర్లను సీఎం ఆదేశించారు. భూసేకరణ, పరిహారం పంపిణీని అక్టోబరు నెలాఖరుకు కచ్చితంగా పూర్తి చేయాల్సిందేనని సీఎం కలెక్టర్లను ఆదేశించారు. భూ సేకరణ, పరిహారంనిర్ణయం, పంపిణీ విషయంలోఅలసత్వం చూపే కలెక్టర్లు, ఆర్డీవోలు, తహశీల్దార్లపై వేటు- వేస్తామని



సీఎం హెచ్చరించారు. జాతీయ రహదారుల నిర్మాణంలో అటవీ, పర్యావరణ శాఖ పెడుతున్న కొర్రీలపైనా సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. 2002 నుంచి 2022వరకు రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో అటవీ, పర్యావరణ నిబంధనలను ఉల్లంఘించారని... దాంతో ప్రస్తుతం అనుమతులు ఇవ్వడం లేదని ఫారెస్ట్ సౌత్ రీజియన్ ఐజీ త్రినాధ్ కుమార్ తెలిపారు. దానిపై ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి అసహనంవ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో పని చేసిన అధికారులు ఇప్పుడు లేరన్నారు. ఉల్లంఘనలకు సంబంధించి వివరాలు సమర్పించాలనిసీఎస్‌ను సీఎం ఆదేశించారు. అవసరమైనచోట ప్రత్యామ్నాయ భూమిని అటవీ పెంపకానికి ఇస్తామని సీఎం తెలిపారు. ఈ విషయంలోఅవసరమైతే జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్యాదవ్‌లతో తాను స్వయంగా భేటీ- అవుతానని సీఎం తెలిపారు. వన్యప్రాణులు లేని అటవీ ప్రాంతాల్లోనూ వన్య ప్రాణుల చట్టంఅమలుచేస్తున్నారని సీఎం అన్నారు. నాన్ వైల్డ్ లైఫ్ ఏరియాల్లో వైల్డ్ లైఫ్ మిటిగేషన్ ఎ÷-లాన్‌కి ఎన్‌హెచ్‌ఏఐలో ఎటువంటి ప్రొవిజన్స్ లేకపోవడంతోఅనుమతులుఆలస్యమవుతున్నాయని అధికారులు సీఎం దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయంలోఅవసరమైనవ్యయంభరించేందుకు సిద్ధంగా ఉన్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ విషయంలోచొరవ చూపి అటవీఅనుమతులప్రక్రియనుత్వరగా పూర్తి చేయాలనిపీసీసీఎఫ్డాక్టర్సువర్ణకు సీఎం సూచించారు. తమకార్యాలయ నిర్మాణానికి హైదరాబాద్‌లో రెండు ఎకరాల భూమి కేటాయించాలని ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. వారికి అవసరమైన భూమిని చూసి ప్రక్రియ ప్రారంభించాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. తమ విజ్ఞప్తికి సత్వరమే స్పందించి నందుకు ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు ముఖ్యమంత్రిరేవంత్‌రెడ్డికికృతజ్ఞతలు తెలిపారు.సమావేశంలో రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ మంత్రి కోమటిరెడ్డివెంకట్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేంనరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వప్రధానకార్యదర్శికె.రామకృష్ణారావు, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీలువి.శేషాద్రి, కె.ఎస్. శ్రీనివాసరాజు, ముఖ్యమంత్రిఓఎస్డీ వేముల శ్రీనివాసులు, ఆర్ అండ్ బీ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్, రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శివినయ్ కుమార్ రజావత్, ఎన్‌హెచ్‌ఏఐ సభ్యుడు (ప్రాజెక్ట్స్) అనిల్ చౌదరి, మోర్త్ రీజినల్ ఆఫీసర్ కృష్ణ ప్రసాద్, ఎన్‌హెచ్‌ఏఐరీజినల్‌ఆఫీసర్శివశంకర్, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, అటవీ, పర్యావరణ శాఖ ముఖ్య కార్యదర్శిఅహ్మద్ నదీం తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమనల తొలగింపులో వెనక్కి తగ్గం

**-మొదటిపేజీ తరువాయి:** ఆరు చెరువులకు పూర్తిగా పునరుజ్జీవం కల్పించినట్లు- వివరించారు. గాజులరామారంలో కొందరు రౌడీషీటర్లు ప్రభుత్వ భూమిని ఆక్రమించారు. ఆదివారం అక్కడి ప్రభుత్వ భూమిలోని ఆక్రమణలనే తొలగించాం. ఇందులో నకిలీ పట్టాలు తీసుకుని నిర్మాణాలు చేపట్టారు. ప్రభుత్వ భూమిలోని 260 నిర్మాణాలను తొలగించాం. ప్రస్తుతం 51 డీఆర్‌ఎఫ్ బృందాలు ఉన్నాయి. త్వరలోనే 72కు పెంచుతాం. నగరంలో 150 మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీ-మ్స్ ఉన్నాయి. నాలాల వద్ద ఆక్రమణలు గుర్తించి తొలగిస్తున్నాం. వాటిలో పూడిక తొలగింపును ముమ్మరం చేశాం. వర్షం నీరు చెరువుల్లోకి వెళ్లే పరిస్థితి, నీరు నిల్వ చేసే పరిస్థితి లేదు. కాంక్రీ-టైజేషన్ వల్ల వర్షపు నీరు భూమిలోకి ఇంకడం లేదు. అధిక కాలుష్యం వల్ల నగరాల్లోనే వర్షాలు ఎక్కువగా కురుస్తున్నాయి. భవిష్యత్ అంతా యువతరానిదే కాబట్టి పార్కులు, చెరువుల గురించి జన్ జడ్ ఆలోచించాలని రంగనాథ్ సూచించారు.

## 26న రేవంత్ చేతుల మీదుగా బతుకమ్మ కుంట ప్రారంభం: రంగనాథ్

**-మొదటిపేజీ తరువాయి:** హైదరాబాద్ అంబర్ పేటలోని బతుకమ్మ కుంటను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారని హైడ్రా కమిషనర్ రంగనాథ్ చెప్పారు. సెప్టెంబర్ 26న బతుకమ్మ కుంటను ప్రారంభిస్తారని తెలిపారు. కోర్టు ఆదేశాల మేరకే చెరువును పునరుద్ధరిస్తున్నామని చెప్పిన ఆయన.. ఎక్కడా కోర్టులను దిక్కరించడం లేదని చెప్పారు. చెరువుల పునరుద్ధరణలో భాగంగా బతుకమ్మ కుంటను రూ.7.40 కోట్లతో హైడ్రా అభివృద్ధి చేసింది. 5 ఎకరాల 12 గుంటల్లో ఉన్న బతుకమ్మ కుంట చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు- చేసింది. 1962-63 లెక్కల ప్రకారం ఇక్కడ 14 ఎకరాల 6 గుంటల్లో బతుకమ్మ కుంట ఉండగా, అప్పట్లో బఫర్ జోన్ తో కలిపి 16 ఎకరాల13 గుంటలు ఉండేది. క్రమంగా ఆక్రమణలకు గురికాగా, తాజాగా హైడ్రా నిర్వహించిన సర్వే ప్రకారం 5 ఎకరాల 15 గుంటలు ఉన్నట్లు- గుర్తించి ఈ స్థలంలో చెరువుని అభివృద్ధి చేసింది. ఈ ఏడాది బతుకమ్మ పండుగ ఉత్సవాలు ఇక్కడే నిర్వహిస్తామని ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. అందుకు అనుగుణంగా హైడ్రా పనులు చేసింది. ఒకప్పటి బతుకమ్మ కుంటతో ప్రస్తుతం పోలిస్తే పూర్తిగా రూపురేఖలు మారాయి.

## నేడు మేడారం సందర్శనకు సిఎం రాక

**-మొదటిపేజీ తరువాయి:** మంగళవారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సమ్మక్క సారలమ్మ దేవాలయాన్ని సందర్శించనున్న నేపథ్యంలో పర్యాటక పనులను మంత్రి సీతక్క పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు, దిశా నిర్దేశర చేశారు. ఈ సమావేశంలో ఎ ఎస్ పి శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ- చైర్మన్ రేగ కళ్యాణి, ఆర్ డిఒ వెంకటేష్, పూజారుల సంఘం అధ్యక్షుడు జగ్గరావు, ఇఒ వీరస్వామి, ఎ పి ఓ వసంత రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు. సిఎం రేవంత్ పర్యటనను విజయవంతం చేసేందుకు అధికారులు భారీ ఏర్పాట్లు- చేస్తున్నారు. మేడారం మహాజాతరకు సంబంధించిన పనులకు శంకుస్థాపన, గద్దెల మార్పుపై ఫైనల్ డిజైన్ విడుదల వంటి కీలక కార్యక్రమాలు ఈ సందర్శనలో భాగంగా ఉన్నాయి. మంత్రి సీతక్క ఈ సందర్భంగా పలు శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

## మనవాళ్ళకు ఆటంకంగా మారిన అమెరికా విధానాలు

**-మొదటిపేజీ తరువాయి:** హుస్నాబాద్ శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో కుటు-ంబ సమేతంగా అమ్మవారిని మంత్రి పొన్నం ప్రభాకర్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు కట్ట సుందరీకరణ, సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమెరికాతో దౌత్య సంబంధాల్లో కేంద్ర ప్రభుత్వం విఫలమైంది అని ఆరోపించారు. ప్రస్తుత పరిస్థితుల్లో అమెరికా దేశానికి సంబంధించిన నియమ నిబంధనలు మనవాళ్లు చదువుకోవడానికి ఉద్యోగాలు చేయడానికి ఆటంకంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఇక, మన దేశానికి సంబంధించి 100 మంది సీఈఓలు ఇతర దేశాల్లో ఉన్నారు అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. వారి తెలివి తేటలను మన దేశంలో పెట్టాలని కోరుతున్నాను.. ఇక్కడి ప్రభుత్వాలు రెడ్ కార్పెట్ వేసి కంపెనీలకు స్వాగతం పలుకుతున్నాయి. ఇక, విదేశాల్లో ఉన్న తెలంగాణ వారంతా తెలంగాణలో పెట్టు-బడులు పెట్టాలి అని కోరారు. గ్రామీణ ప్రాంతాలను పారిశ్రామికంగా సాంకేతికంగా అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను అని పొన్నం ప్రభాకర్ చెప్పారు.

## మానవత్వం చాటుకున్న మంత్రి సీతక్క

**-మొదటిపేజీ తరువాయి:** బైక్ ను బస్ ఢీకొట్టడం తో గాయాలపాలైన వ్యక్తిని దగ్గర ఉండి హాస్పటల్‌కు పంపించిన మంత్రి సీతక్క సూర్యాపేట నుండి ఏటూరు నాగారం వెళ్తున్న బస్‌ని చిన్నబోయిన పల్లి నుంచి వస్తున్న బైకును ఢీకొట్టడంతో బైకు పైన ప్రయాణిస్తున్న వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. అయితే తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క సారలమ్మ సన్నిధికి మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెళ్లనున్నారు. దీంతో ఆ పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి సీతక్క అనంతరం మంగపేట మండల పర్యటనకు వెళ్తున్న క్రమంలో గాయాలతో ఉన్న వ్యక్తిని చూశారు. వెంటనే దగ్గరుండి అతడిని హాస్పటల్‌కు పంపించి మానవత్వం చాటుకున్నారు.మంత్రి వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# కెటిఆర్ పరువు నష్టంపై బండి కౌంటర్ దాఖలు

**-మొదటిపేజీ తరువాయి:** కేటీఆర్ వేసిన పరువు నష్టం దావా పై కేంద్రమంత్రి బండి సంజయ్ కౌంటర్ దాఖలు చేశారు. బండి సంజయ్ కుమార్ కౌంటర్ అఫిడవిట్‌లో పేర్కొన్న ప్రధాన అంశాలు.. తాను చేసిన వ్యాఖ్యలు ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్టయిన నిందితులు ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా ఉన్నాయని బండి సంజయ్ పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ఆయన కుటు-ంబ సభ్యుల కోసం ఫోన్‌లు ట్యాప్ చేయబడ్డాయని నిందితులు ఒప్పుకున్నారని అఫిడవిట్‌లో తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో కేటీ-ఆర్ పాత్ర గురించి తనకు తెలియదని బండి సంజయ్ పేర్కొన్నారు. కేటీఆర్ తెలంగాణను అత్యంత సంపన్న రాష్ట్రంగా మార్చారన్న పిటిషనర్ వాదనను ఆయన తోసిపుచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో వ్యవసాయం, విద్య, ఆరోగ్యం వంటి రంగాల్లో అవకతవకలు జరిగాయని బండి సంజయ్ ఆరోపించారు. 2014 నుండి 2023 నవంబర్ వరకు రాష్ట్ర అప్పులు భారీగా పెరిగాయని, అలాగే పెండింగ్ బిల్లులు కూడా పెరిగాయని ఆయన తెలిపారు. ఈ కేసులో కోర్టు ఇంజంక్షన్ మంజూరు చేస్తే, అది వాక్ స్వాతంత్ర్యానికి భంగం కలిగిస్తుందని బండి సంజయ్ పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై మాట్లాడినందుకు తన భావ ప్రకటన స్వేచ్ఛను అడ్డుకోవడం సరికాదని ఆయన వాదించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ఆయన కుమారుడు కేటీ-ఆర్ ప్రభుత్వ యంత్రాంగాన్ని దుర్వినియోగం చేసి ప్రతిపక్ష నాయకులు, న్యాయమూర్తులు, వ్యాపారవేత్తల ఫోన్‌లను ట్యాప్ చేయడానికి ఆదేశించారని బండి సంజయ్ ఆరోపించారు. కేటీ-ఆర్ కోరిన రూ. 10 కోట్లు- చెల్లించాల్సిన అవసరం లేదని బండి సంజయ్ అన్నారు. తాను చేసిన వ్యాఖ్యలు నిందితుల వాంగ్మూలం, ప్రభుత్వ పబ్లిక్ డాక్యుమెంట్ల ఆధారంగా ఉన్నందున క్షమాపణలు చెప్పడానికి కూడా నిరాకరించారు.

## సమ్మక్కసాగర్ ప్రాజెక్ట్‌కు ఛత్తీస్‌ఘడ్ సుముఖత

**-మొదటిపేజీ తరువాయి:** వరంగల్, సూర్యాపేట, మహబూబాబాద్, జనగాం, ఖమ్మం జిల్లాలకు లబ్ధి చేకూరుతుంది. నల్గొండ, వరంగల్‌లో తాగునీటి సమస్యలకు సమ్మక్కసాగర్ పరిష్కారం దక్కుతుంది. 90 కిలోమీటర్ల టన్నెల్ నెట్‌వర్క్‌తో భారీ ఇంజనీరింగ్ డిజైన్ కింద మూడు పంప్‌హౌసులు, క్రాస్ డ్రెయినేజ్ వర్క్స్ ప్రాజెక్ట్‌లో భాగంగా నిర్మించ నున్నారు. ఛత్తీస్‌గఢ్‌లో 73 హెక్టార్ల భూభాగం నీట మునిగే అవకాశం ఉంది. పరిహారం, పునరావాసం భరించేందుకు తెలంగాణ సిద్ధం అని ఛత్తీస్‌ఘడ్ సిఎంకు మంత్రి ఉత్తమ్ హామీ ఇచ్చారు. ఐఐటీ- ఖరగ్‌పూర్ సబ్‌మెర్జెన్స్ స్టడీ ఫైండింగ్స్ అమలు చేస్తామని ఉత్తమ్ తెలిపారు. ఎన్‌ఓసీ జారీకి ముందే అడ్వాన్స్ చెల్లింపులు ఇవ్వడానికి తెలంగాణ సిద్ధంగా ఉందన్నారు.

## ఎన్‌కౌంటర్‌లో మరో ఇద్దరు అగ్రనేతల హతం

**-మొదటిపేజీ తరువాయి:** మృతులను మావోయిస్టు కేంద్ర కమిటీ- సభ్యులు కట్టా రామచంద్రారెడ్డి అలియాస్ రాజు, కదారి సత్యానారాయణ రెడ్డి అలియాస్ కోసాగా గుర్తించారు. ఘటనా స్థలిలో ఏకే 47, ఆయుధాలు, పేలుడు పదార్థాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌ను బస్తర్ ఐజీ సుందర్ రాజ్ ధ్రువీకరించారు.

# పేదల ఇళ్లపై బుల్డోజర్లు

**-మొదటిపేజీ తరువాయి:** జూబ్లీహిల్స్ నియోజకవర్గ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సెలవు రోజుల్లో కూల్చివేతలు వద్దని హైకోర్టు స్పష్టంగా చెప్పిందన్నారు. కానీ ఆదివారం సెలవురోజునే గాజులరామారంలో పేదల ఇళ్లు కూల్చారని విమర్శించారు. కాంగ్రెస్‌కు ఓటు- వేస్తే.. బుల్డోజర్ రాజ్యానికి లైసెన్స్ ఇచ్చినట్లే అని వ్యాఖ్యానించారు. హైడ్రా బుల్డోజర్ పేదల ఇళ్లపైకే వెళ్తుందని.. పెద్దల ఇళ్లకు వెళ్లదన్నారు. భారత రాష్ట్ర సమితి కార్యకర్త సర్దార్ ఇంటిని ప్రభుత్వం కూల్చివేసింది. ఆయనకు మళ్లీ ఇల్లు నిర్మించి ఇచ్చే బాధ్యత నాది. నిన్న మోదీ హెచ్1 బీ వీసా గురించి మాట్లాడతారని ఆశించాం. దాని గురించి మాట్లాడకుండా జీఎస్టీ పండగ అని చెప్పారు. నిన్నటి వరకు రక్తం తాగి.. ఇప్పుడు పండగ చేసుకో అంటు-న్నారు. జీఎస్టీ పేరు మీద 8 ఏళ్ల పాటు- ప్రజల నుంచి ఎంతో భారం వేశారు. మోదీ గతంలో చెప్పినట్లు- ప్రజలందరికీ రూ.15 లక్షలు ఇస్తే పండగ చేసుకుంటామని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

# బుద్ధ విహార్ లో కొనసా...గుతున్న వర్ష వాస్

**వాంకిడి, సెప్టెంబర్ 22 (తెలంగాణ పత్రిక):-**

వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో 34వ వర్ష వాస్ లో భాగంగా 74 వ రోజు ఆదివారం ఉప్రే విద్యాసాగర్ అంబేద్కర్ రచించిన బుద్ధ మరియు అతని ధర్మం పై ప్రవచనం చేశారు. బుధవారం ఖీర్ దాన్ (ప్రసాదం ) ను ఉపాసక్ విజయ్ సంపత్ ఉప్రే అంబేద్కర్ నగర్ వాంకిడి ఏర్పాటు చేశారు. బౌద్ధ సమాజం ఉపాసక్ విజయ్ సంపత్ ఉప్రే మరియు వారి కుటుంబానికి




కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రవచనానికి మండల కేంద్రంలోని అంబేద్కర్ యువజన సంఘం, సిద్ధార్థ



యువజన సంఘం మరియు రమబాయి మహిళా మండలి నాయకులు హాజరయ్యారు.

# పెళ్లి కావడం లేదని యువకుడి ఆత్మహత్య

**కామారెడ్డి, సెప్టెంబర్ 22,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

పెళ్లి వయసచ్చిన పెళ్లి కావడం లేదని పెళ్లి సంబంధం కుదరడం లేదని ఓ యువకుడు రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ విషాద ఘటన కామారెడ్డి మండలం నర్సన్నపల్లి గ్రామంలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ధ్యాప మహేష్ (28) దుబాయ్‌కి వెళ్లి వచ్చాడు. పెళ్లి చేస్తే భారం దిగుతుందని, ఇంటికి ఓ కోడలు కూడా వస్తుందని తండ్రి సాయిలు భావించాడు. కొడుకు కోసం చాలా వరకు పెళ్లి సంబంధాలు చూసాడు. అయినా ఒక్క సంబంధం కూడా కుదరలేదు. దాంతో మహేష్ తనకెందుకు పెళ్లి సంబంధాలు కుదరడం లేదని మధనపడేవాడు. గతంలో రెండు



సార్లు ఆత్మహత్యాయత్నం చేసి ప్రాణాలతో బయటపడ్డాడు. అయితే ఆదివారం రాత్రి 8 గంటల ప్రాంతంలో బయటకు వెళ్లిన మహేష్ చాలా సేపైనా ఇంటికి రాకపోవడంతో తండ్రి సాయిలు ఆందోళనకు గురయ్యాడు. గ్రామంలో వెతుక్కుంటూ వెళ్తుండగా రైలు పట్టాలపై విగతజీవిగా కనపడ్డాడు. దీంతో ఆ తండ్రి కన్నీరుమున్నీరుగా విలపించాడు. విషయం కాస్త క్షణాల్లో గ్రామంలో వ్యాపించగా గ్రామస్తులంతా రైల్వే ట్రాక్ వద్దకు చేరుకున్నారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. యువకుని ఆత్మహత్య రైల్వే అధికారులకు చేరవేయగా తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఒక్కగానొక్క కొడుకు మృతి చెందడంతో తాను ఎవరికోసం బ్రతకాలి అంటూ తండ్రి పడే వేదన గ్రామస్తులను కలిచివేసింది. మహేష్ మృతితో ఆ ఇంటికి వారసులు లేకుండా పోయారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు

**-జోరు వానలు సైతం లెక్కచేయకుండా ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు..**

**తిరుమలాయపాలెం సెప్టెంబర్ 22 (మనం న్యూస్ )**

తిరుమలాయపాలెం మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి గుడి సమీపంలో బతుకమ్మ సంబరాలు తొలిరోజు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. గ్రామంలోనీ మహిళలు ఉయ్యాల పాటలు మారుమోగాయి. తొలిరోజు ఎంగిలి పూల బతుకమ్మ వేడుకల్లో.. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మల చుట్టూ చిన్నాపెద్ద సంతోషంగా ఆడిపాడారు. పెత్రమాసం తొలిరోజు ఎంగిలిపూల బతుకమ్మతో వేడుకలు మొదలయ్యాయి. తొలిరోజు



గ్రామంలో బతుకమ్మ శోభ ఉట్టిపడింది. రంగు రంగుల పూలను ఒద్దికగా పేర్చి.. రాగయుక్తమైన పాటలకు లయబద్ధమైన తాళం వేస్తూ మహిళలు ఆడిపాడారు. పూల సింగిడి నేలకు దిగిందా అన్నట్టుగా.. గ్రామంలోని వీధులన్నీ బతుకమ్మలతో మురిసిపోయాయి. తీరొక్క పూలతో తీరుగా పేర్చిన బతుకమ్మలన్ని నేలతల్లిని సింగారించాయా అన్నట్టు.. మైమరిపించాయి. రహదారులన్ని కోలాహలంగా మారాయి. ఉయ్యాల పాటలు.. గాజుల చేతుల చప్పట్లతో వీధులన్ని మారుమోగాయి. రంగురంగు పూలతో బతుకమ్మలు... ఆడపడుచుల ఆటపాటలు... సంప్రదాయ నృత్యాలతో ఎర్రగడ్డ గ్రామని హోరుఎత్తించారు. ఈ కార్యక్రమంలో పిండిప్రోలు గ్రామ పెద్దలు, గ్రామంలోని మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# బతుకమ్మ, అది ఒక చరిత,అది ఒక ఘనత

**-కవి,లెక్చరర్ ఉమాశేషారావు**

**కామారెడ్డి ,సెప్టెంబర్ 22, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

బతుకు అంటే జీవితం, చైతన్యం. నవచైతన్యంతో జీవనాన్ని అనుగ్రహించే ప్రాణ శక్తి బతుకమ్మ. పూలపుంతగా, పువ్వుల పొదరిల్లలోకి, ప్రకృతి పొత్తిళ్లలోకిపులకితయామినిగా బతుకమ్మ విచ్చేస్తుంది. పుష్పాలు సాఫల్యశక్తికి సంకే తం. సుమాలతో దైవాన్ని ఆరా ధించడం పరిపాటి. అయితే ఆ పూలబాలల అమరికనే దైవ స్వరూపంగా భావించి పూజిం చడమే బతుకమ్మ వేడుకలో వైశిష్ట్యం. సమస్త ప్రకృతికి సూచికగా పువ్వుల దొంతరను పేర్చి, నవరాత్రుల్లో తెలంగాణ వ్యాప్తంగాబతుకమ్మనుఆటపాటలతోఆరాధిస్తారు. మహాలయ అమావాస్య నుం చి దుర్గాష్టమి వరకు తొమ్మిది రోజులపాటుభక్తిభావసంభరితంగాఈవేడుకలుచూడ ముచ్చటగా కొనసాగుతాయి. బతుకమ్మ పండుగ అంటే- పూలు, పాటలు, పడతులు. రంగురంగుల పుష్ప సౌందర్యా ల హంగుల్ని సింగారించుకునే కుసుమాలకల్పవల్లిగాబతుకమ్మను మహిళామణులు భావి స్తారు. ఓ పళ్లెంలో గుమ్మడి ఆకుల్ని పరచి వాటిపై పసు పు,కుంకుమ,పుట్టమన్ను, నవధాన్యాల్ని ఉంచుతారు. సస్యకారక శక్తిగా బతుకమ్మను ఆహ్వానించి పళ్ళెంలో తంగే డు, రుద్రాక్ష, గోరింట, మందా ర, చేమంతి, బంతి వంటి పుష్పాల్ని వర్తులాకారంలో క్రమానుగతంగా అమరుస్తారు. ఈ పుష్పరాశి పైన గుమ్మడి పువ్వును ఉంచి, అందులో



తమలపాకు, పసుపుతో చేసి న గౌరమ్మను ప్రతిష్టిస్తారు. పుష్ప శోభతో మెరిసి మురిసే ఈ సముదాయమే బతుకమ్మ. తొమ్మిది రోజులపాటు వర్ధిల్లే బతుకమ్మ స్వరూపం తొమ్మిది వరసలతో కూడి ఉంటుంది. తొమ్మిది పూర్ణత్వం సంఖ్య. నవదుర్గలకు, నవవిధ భక్తి మార్గాలకు, నవనిధులకు, నవగ్రహాలకు,నవావరణాలకు, నవరాత్రులకు ఈ తొమ్మిది వరసలు ప్రతిబింబం. ఈతొమ్మి ది రోజుల్లో మొదటి రెండురోజు లూ బొడ్డెమ్మగా, మూడోరోజు మహాలక్ష్మిగా, నాలుగోరోజు గౌరమ్మగా, అయిదోనాడు అట్ల బతుకమ్మగా, ఆరో రోజుఅలిగి న బతుకమ్మగాఎనిమిదోరోజు మహాదుర్గగా, తొమ్మిదోనాడు సద్దుల బతుకమ్మగా ఆరా ధిస్తారు. ఈ తొమ్మిది రోజులూ సాక్షాత్తు గౌరీదేవి పుష్ప హాసి నిగాతమ పుట్టింటికి తరలి వచ్చినట్లు భావిస్తారు. తొమ్మిదో నాడు సద్దుల బతుకమ్మను శివుడి సమక్షానికి సాగనంపు తూ, సకల సౌభాగ్యాల్ని అనుగ్రహించడానికి ఏటేటా తరలిరమ్మని వేడుకుంటారు. పసుపుబొట్టు పేరిట తాంబూ లాలు ఇచ్చిపుచ్చుకోవడం, బతుకమ్మకు వివిధ రకాల పదార్థాల్ని నివేదించి ఆట పాటల అనంతరం ప్రతినిత్యం జలాశయాల్లో నిమజ్జనం చేయడం బతుకమ్మ వేడుకల్లో సంప్రదాయాలు. శ్రీచక్రార్చనకు ప్రతిపదమే జానపదుల బతుక మ్మ సంబరం. ప్రాణద,ప్రాణదా త్రి, ప్రాణదాయిని అనే జగన్మా త నామధేయాలకు బతుకమ్మ ప్రతీక. దుర్గా త్రిశతి జగదీశ్వ రిని పసుమేశ్వరిగా పేర్కొంది. ఈ కుసుమేశ్వరే బతుకమ్మ. చండీతంత్రం మహామాయను జీవానందదాయినిగాఅభివర్ణిం చింది. అందుకు ప్రత్యక్ష రూపం బతుకమ్మ. దివ్య సౌందర్య శోభిని, ప్రకృతినిలయ, లతాం తా,లావణ్య రూపా వంటి శక్తిమాత పేర్లు బతుకమ్మ సూచించే మహిషాసురుడితో యుద్ధం చేస్తూ మహాశక్తి అలసిపోతే, ఆమెకు సేద తీర్చ డానికి విరులతో పూజిస్తూ మహిళలు పాటలు పాడారు. నవ చైతన్యాన్ని అందించారు. ఆ నవ్య చైతన్య రూపిణిగా దుర్గమ్మ మహిషాసురుణ్ని అంతంచేసి లోకానికి కొత్త బతుకును అనుగ్రహించింది. అలా ఆ దుర్గమ్మే బతుకమ్మ అని ప్రతీతి. దక్షయజ్ఞ సంద ర్భంలో అగ్నికి ఆహుతి అయి న సతీదేవికి ప్రతీకగా, దేవత లు పసుపు గౌరమ్మను సృష్టిం చారు. ఆ గౌరమ్మ కొత్త రూపు ను సంతరించుకుని జగతికి భవ్యశక్తిని అనుగ్రహించింది. ఆ గౌరమ్మ రూపాన్నే బతుక మ్మగా కీర్తిస్తున్నారు. సప నీళ్ళలానికి, సన్మంగళత్వానికి, సామరస్యపూరిత సమష్టి జీవ న సంవిధానానికి బతుకమ్మ సంబరాలు సమున్నతమం.

## చిమ్మని చీకట్లో బతుకమ్మ ఎలా ఆడుకోమంటారు

**పంచాయతీ కార్యదర్శి గారు**

**గొల్లపల్లి సెప్టెంబర్ 22తెలంగాణ పత్రిక**

గొల్లపల్లి మండలం కేంద్రంలో బస్టాండ్ లో కొద్ది రోజుల క్రితం స్ట్రీట్ లైట్ చెడిపోయినప్పటికీ పట్టించుకునే నాధుడు కరువయ్యారు గ్రామ ప్రజలు వ్యాపారస్తులు పాదాచారులు విమర్శిస్తున్నారు ఈ విషయంపై సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చిన పట్టించుకునే నాధుడే కరువయ్యారు బతుకమ్మ దుర్గా నవరాత్రులు దసరా పండుగ ఉన్నప్పటికీ వీధులలో రాత్రి సమయంలో లైట్లు లేకుండా చిమ్మును చీకటి గా తయారయింది అసలే వర్షాకాలం పాములు తేళ్లు ఎక్కువగా తిరుగుతుంటాయి ఇప్పటికైనా సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శి దృష్టి సారించి వీధిలైట్లు ఏర్పాటు చేయాలని అమ్మ దీక్షాపరులు బతుకమ్మ ఆడే మహిళలు వేడుకుంటున్నారు.

### క్రీడల శాఖ మంత్రిని కలిసిన

# జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్



**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 22**

క్రీడలు పశు సంవర్ధకశాఖ మంత్రి వాకిటి శ్రీహరి ని వారి కార్యాలయం లో కలిసి చల్గల్ లో 10 ఎకరాలలో స్పోర్ట్స్ స్టేడియం ఏర్పాటు చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ .జగిత్యాల పట్టణంలో వివేకానంద మినీ స్టేడియంలో మధ్యలో ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేయటం వల్ల మైదానం చిన్నగా మారింది అని,జిల్లా స్తాయి క్రీడల సమయంలో ఇబ్బందిగా ఉందని,జగిత్యాల జిల్లా కు ఒక మైదానం ఏర్పాటు ఆవశ్యకం గా ఉందని,జగిత్యాల నిజామాబాద్ జాతీయ రహదారి లో చల్గల్ వాలంతరి క్షేత్రం లో స్థలం ఉందని ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్ కూడా మంజూరు అయినది అని,10 ఎకరాల్లో మినీ స్టేడియం నిర్మించాలని ,జగిత్యాల రాయికల్ కోరుట్ల కథలాపూర్ ధర్మపురి ప్రాంతాల ప్రజలకు ఉపయోగంగా ఉంటుందని, జిల్లా స్తాయి క్రీడల సమయంలో జిల్లా కేంద్రానికి దగ్గర గా ఉండడం వల్ల రవాణా సౌకర్యం కూడా ఉందని,వాలంతరికి ఛైర్మెన్ గా ముఖ్యమంత్రి ఉండగా,వారి సలహాదారు వేం నరేందర్ రెడ్డికి గతంలోనే 10 ఎకరాలలో స్పోర్ట్స్ స్టేడియం ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది అని మంత్రి శ్రీహరికి తెలుపగా సానుకూలంగా స్పందించిన మంత్రి స్పోర్ట్స్ స్టేడియం ఏర్పాటుకు సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తెలిపారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో కేసుల్లో 29 మందికి జైలు శిక్షతో పాటు జరిమానా

**-కామారెడ్డి పట్టణ సిఐ నరహరి**



**కామారెడ్డి ,సెప్టెంబర్ 22,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో మద్యం సేవించి దొరికిన 29 మందికి జైలు శిక్షతో పాటు జరిమానా విధించినట్లు కామారెడ్డి పట్టణ సీఐ నరహరి తెలిపారు. 29 మందిని సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా నలుగురికి ఒకరోజు చొప్పున జైలు శిక్ష, మిగతా వారికి జరిమానా విధించినట్లు తెలిపారు. అనంతరం వీరికి కౌన్సిలింగ్ నిర్వహించినట్లు చెప్పారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, ట్రాఫిక్ రూల్స్‌ని ప్రతి ఒక్కరు తప్పకుండా పాటించాలని సూచించారు.

## జర్నలిస్ట్ మిత్రుడి సతీమణి కి నివాళులు అర్పించిన టిడబ్ల్యూజెప



**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- సెప్టెంబర్ 22. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-**

మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలం జనంసాక్షి విలేకరి శెట్టి పరుశు రాం సతీమణి, శెట్టి పల్లవి మౌనిక స్ట్రోక్ తో మృతి చెందడం తో, వారి స్వగ్రామం ఎంచగూడెం గ్రామం లో, టిడబ్ల్యూజేఏ జిల్లా అధ్యక్షుడు బానోత్ లక్ష్మణ్ నాయక్, టిడబ్ల్యూజేఏ నాయకులతో పాటుగా, సహచర విలేకరులతో కలిసి శెట్టి పల్లవి మౌనిక పార్థివదేహానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. శోక సంద్రం లో ఉన్నా శెట్టి పరుశురాం కుటుంబ సభ్యులను ఓదార్చి భరోసా ఇచ్చారు. ఆయన వెంట టిడబ్ల్యూజెఏ గౌరవ అధ్యక్షుడు వాసం వెంకటేష్, కార్యనిర్వాహక అధ్యక్షుడు గుగులోతు మహేందర్, రాష్ట్ర నాయకులు, తాటి సుదర్శన్, ఐజేయు నాయకులు అజ్మీర్, గోగు విజయ్, టి న్యూస్ రిపోర్టర్ వెంకన్నలు ఉన్నారు.



తెలంగాణ పత్రిక



## పటేల్ గూడలో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి



పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 22 తెలంగాణ పత్రిక

అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని పటేల్ గూడ సిద్ధార్థ ఎంక్లేవ్ కాలనీలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ రహదారి నిర్మాణానికి మాజీ ఎంపీపీ దేవానందం 5 లక్షల రూపాయలు స్వయంగా అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పటేల్ గూడ గ్రామ పరిధిలోని ప్రతి కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రథమ ప్రాధాన్యతనిస్తున్నామని, పటేల్ గూడను అభివృద్ధికి ప్రతీకగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ నితీశా శ్రీకాంత్, కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## షిరిడి సాయి నగర్ లో ఘనంగా బతుకమ్మ సంబరాల వేడుకలు



కోదాడ : సెప్టెంబర్ 22 ( తెలంగాణ పత్రిక )

కోదాడ పట్టణ పరిధిలోని షిరిడి సాయి నగర్ కాలనీ నందు బతుకమ్మ ఉత్సవాల సంబరాలను ఘనంగా ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని భక్తితో అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించి. బతుకమ్మ ఆటపాటలతో కోలాటాలతో నృత్యాలు చేస్తూ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కాలనీ మహిళలు తదితరులు పెద్దలు పాల్గొన్నారు.

## క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన వారిని అభినందించిన జిల్లా ఎస్పీ



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 22

జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని జగిత్యాల మినీ స్టేడియంలో జిల్లా క్రీడలు,యువజన శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడ పోటీల్లో క్రికెట్, బ్యాడ్మింటన్ పోటీల్లో విజేతలుగా నిలిచిన పోలీస్ టీం సిబ్బంది ఈరోజు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా క్రికెట్ లో మొదటి బహుమతి సాధించిన టీం కెప్టెన్ వినోద్ రెడ్డి జట్టు సభ్యులను, బ్యాడ్మింటన్ పోటీ లో విజేతగా నిలిచిన కానిస్టేబుల్ రాజేందర్ ను ఎస్పీ అభినందించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ క్రీడలు మన శారీరక ఆరోగ్యానికి బలాన్ని అందించడమే కాకుండా, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి అని అన్నారు.క్రీడలతో మనలో పోటీ భావన పెరుగుతుంది,అలాగే సహచరులను ప్రోత్సహించే స్ఫూర్తి కూడా వస్తుంది. క్రీడల్లో ప్రతిభ చూపిన సిబ్బంది భవిష్యత్తులో రాష్ట్ర,జాతీయ స్థాయిలోను రాణించాలని అన్నారు.ఎస్పీ ని కలిసిన వారిలో రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్లు వినోద్ రెడ్డి,దినేష్, సుమన్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.ు

## బతుకమ్మ ఆటపాట తెలంగాణ సంస్కృతి. ఎర్నేని కుసుమ బాబు

కోదాడ : సెప్టెంబర్ 22 ( తెలంగాణ పత్రిక )



కోలాహలంగా ఎంగిలి పువ్వు బతుకమ్మ ఆట పాటలతో బతుకు నిచ్చే తల్లి బతుకమ్మ పండుగ అని కోదాడ మాజీ సర్పంచి ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు అన్నారు. కోదాడ పట్టణంలోని గోపిరెడ్డి నగర్ లో తొలిరోజు ఎంగిలి పువ్వు బతుకమ్మ పండుగలో భాగంగా బతుకమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి బతుకమ్మ ఆట పాట ప్రారంభించారు.ఈ బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల సంస్కృతి సంప్రదాయాల్లో భాగమన్నారు. పట్టణ మహిళలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పూలనే దేవత గా భావించుకొలిచే పండుగ బతుకమ్మ అన్నారు. కాగా రంగు రంగుల పూలతో బతుకమ్మ లు ముస్తాబు చేసి గోపి రెడ్డి నగర్ మహిళ లు పెద్ద సంఖ్యలో ఆటపాట నిర్వహించారు.

# తెలంగాణ పూల సంబరం-'బతుకమ్మ'

**సంస్కృతికి చిహ్నం.**

**తొమ్మిది రోజుల పూల సంబరం**

కామారెడ్డి,సెప్టెంబర్22, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

బతుకమ్మ ఓ పూల పండుగ,ప్రకృతిని ఆరాధ్య దైవంగా కొలిచే గొప్ప పండుగ.అందరి బతుకును,క్షేమాన్ని కోరుకుంటుంది.జీవకోటి మనుగడ ఈ ప్రకృతిపై ఆధారపడి ఉన్నందున్న,మన చుట్టూ ఉన్న పర్యావరణాన్ని కన్నతల్లిగా భావించి పూలతో ఆరాధించడం అనాదిగా వస్తున్న ఆచార-సంప్రదాయం. సమాజం,ఆధునికత,సాంకేతికత మేళవింపుగా దూసుకెళ్తున్న ప్రస్తుత సమయంలో,నేటి యువత బతుకమ్మ వేడుకలపై ఆసక్తి చూపుతున్నారు.ఈనేపథ్యంలో బతుకమ్మ పండుగ విశిష్టతను తెలుసుకుందాం.

**"విశిష్టత"...**

ప్రకృతితో మమేకమై ఆటపాటలతో,ఆనందోత్సాహాల మధ్య పండుగ జరుపుకోవాలనేదే బతుకమ్మ ప్రధాన ఉద్దేశం.ఏటా ఈ పండుగ సమీపించే సమయానికి ప్రకృతి అంతా పూలవనంగా మారిపోతుంది.ప్రకృతిలో సేకరించిన పూలను ప్రకృతికే సమర్పించుకోవాలనే బతుకమ్మలను నీటిలో నిమజ్జనం చేసి విడిచిపెడతారు.నిత్యనూతనమై తెలంగాణ వాకిట్లో సిరులొలికించే ప్రకృతి పండుగ బతుకమ్మను మహిళలు భక్తి పారవశ్యంతో జరుపుకోవడం ఆనవాయితీ.వర్షాకాలపు చివర్లో,శీతాకాలపు తొలిరోజుల్లో వచ్చే ఈ పండుగ వేళ వర్షాలతో జలాశయాలు కళకళ లాడుతుంటాయి.రకరకాల పువ్వులు,రంగురంగులతో ఆరుబయళ్లలో వికసించి ప్రకృతికే కనువిందు చేస్తుంటాయి.గునుగుపూలు,తంగేడు పూలు ఎక్కడ చూసినా విరబూసే ఉంటాయి.బంతి,చేమంతి,నందివర్ధనం లాంటి పూలకు కూడా ఇదే సీజన్.సీతాఫలాలు కూడా ఈ సమయంలోనే ఒక ప్రత్యేక ఆకర్షణ.గుమ్మడి,కట్లాయి,అల్లీపూలు ఇదే సమయంలో బాగా విరబూస్తాయి. మహాలయ అమావాస్యతో బతుకమ్మ వేడుకలు ఆరంభమవుతాయి.అష్టమి వరకు కొనసాగే ఈ పండుగలో కేవలం ఆచారమే కాదు..శాస్త్రీయత దాగి ఉంది.కొత్త బట్టలు ధరించి,ఇత్తడి తాంబూలంలో గుమ్మడి ఆకులు పరిచి,వాటిమీద తంగేడు పూలు పేరుస్తారు.కాస్తఎత్తులో పూలను పేర్చిన తర్వాత గునుగు,బంతి,చామంతి,అడవి చామంతి,ముత్యాలపువ్వు, రుద్రాక్ష,నీల గోరింట,పట్టుకుచ్చులు,కట్ల,బీర ఇలా బతుకమ్మలను పేర్చడంలో రకరకాల పూలను వినియోగిస్తారు.

**'విశిష్టత..'అమవాస్యతో ప్రారంభమై..**





అశ్వయుజ మాసం పెత్రమాస (మహాలయ అమావాస్య, పితృ అమావాస్య)తో బతుకమ్మ వేడుకలు ఆరంభమవుతాయి.అష్టమి వరకు కొనసాగే ఈ పండుగలో కేవలం ఆచారమే కాదు..శాస్త్రీయత దాగి ఉంది.కొత్త బట్టలు ధరించి,ఇత్తడి తాంబూలంలో గుమ్మడి ఆకులు పరిచి,వాటిమీద తంగేడు పూలు పేరుస్తారు.కాస్తఎత్తులో పూలను పేర్చిన తర్వాత గునుగు,బంతి,చామంతి,అడవి చామంతి,ముత్యాలపువ్వు,రుద్రాక్షనీల,గోరింట,పట్టుకుచ్చులు,కట్ల,బీర ఇలా బతుకమ్మలను పేర్చడంలో రకరకాల పూలను వినియోగిస్తారు.

**'ఔషధ గుణాల వాడే పూలన్నీ వాడటం....**

బతుకమ్మకు వాడే పూలన్నీ ఎన్నో ఔషధగుణాలు కలిగి ఉంటాయి.తంగేడు పూలు గొంతు,మూత్ర సంబంధిత సమస్యలకు ఔషధం.గునుగు పువ్వు యాంటీ డయేరియా,యాంటీ డయాబెటిక్ లక్షణాలు కలిగి ఉంటుంది.బంతిపువ్వు క్రిమిసంహారిణి,దోమలను నివారించే శక్తికలిగి ఉంటుంది.చామంతిని కాలిన గాయాలకు,దెబ్బలకు,కంటి సంబంధిత రోగాలకు,జీర్ణానికి ఔషధంగా వాడతారు.ఇది యాంటీ బ్యాక్టీరియా లక్షణాలు కలిగి కాలుష్య కారకాలను బెంజిన్,అమ్మోనియా వాయువులను పీల్చుకుని గాలిని శుద్ధి చేస్తుంది.ఇలా బతుకమ్మ పేరిట వాడే ప్రతీ పువ్వుకు అనేక ఔషధ గుణాలున్నాయి.ఈ పూలన్నింటినీ గోపురంలా పేర్చాక పైన గుమ్మడి పువ్వుగొడుగు పెడతారు.తమల పాకులో పసుపుతో చేసిన గౌరమ్మను ఉంచి పక్కనే దీపం వెలిగిస్తారు.పసుపు శుభసూచకం.అంతేకాదు క్రిమి సంహారిణి కూడా. ఇక దీపం జ్ఞానానికి సంకేతం.అది గాలిని శుద్ధి చేస్తుంది.క్రిములను హరిస్తుంది.బతుకమ్మల్లోని పూలకున్న ఔషధగుణాలు నిమజ్జనం సందర్భంగా నీటిని శుద్ధి చేసి,నీటి ద్వారా వచ్చే రోగాలను హరిస్తాయి.

**'బతుకమ్మ విశిష్టత ఇలా..**

తొమ్మిది రోజులు జరుపుకునే బతుకమ్మ పండుగలో ఎన్నో విశిష్టతలు దాగి ఉన్నాయి.అడపడుచులు తమ మనోభావాలను పాటల ద్వారా వెల్లడిస్తారు.సంతోషాన్ని అడుగులు,చప్పట్ల ద్వారా ప్రదర్శిస్తూ పారవశత్వం చెందుతారు.స్త్రీల సౌందర్య ఆరాధనం,అలంకార నైపుణ్యం,కళాత్మక దృష్టి,బతుకమ్మను పేర్చడంలో ఉట్టిపడుతుంది.పండుగలో తల్లి బతుకమ్మ,పిల్ల బతుకమ్మలు పేర్చడం ద్వారా తల్లి పక్కనే పిల్ల ఉండాలనే స్త్రీమాతృ హృదయం ఎలాంటిదో అవగతమవుతుంది.త్రికోణం స్త్రీకి సంకేతం.త్రికోణం (పిరమిడ్ ఆకారం)లోని పసుపుముద్ద సంతాన,సౌభాగ్య ప్రదాయిని అయిన గౌరీదేవికి చిహ్నమని పూర్వీకులు ఆడపడుచులకు అర్థమయ్యే రీతిలో చెబుతుంటారు.'బతుకమ్మ బ తుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో' అంటూ సాయంత్రం ఇంటి ముందు కానీ, వీధిలో కానీ,దేవాలయంలో,చెరువు,వాగుల్లో ఇలా ప్రతి చోటా ఆడపడుచులంతా చేరి బతుకమ్మలను మధ్యలో ఉంచి పాటలు పాడతారు.ఒకరు పాడుతుంటే మిగతా మహిళలంతా వంతపాడుతుంటారు.

**'బతుకమ్మ అంటే..**

తొలిరోజు ఎంగిలిపూల బతుకమ్మ,రెండోరోజు అటుకుల బతుకమ్మ,మూడోరోజు ముద్దపప్పు బతుకమ్మ,నాలుగో రోజు నాన బియ్యం బతుకమ్మ,ఐదోరోజు అట్ల బతుకమ్మ,ఆరోరోజు అలిగిన బతుకమ్మ,ఏడోరోజు వేపకాయల బతుకమ్మ,ఎనిమిదో రోజు వెన్నముద్ద బతుకమ్మ,తొమ్మిదోరోజు సద్దుల బతుకమ్మ ఇలా రోజుకో పేరుతో అమ్మవారిని కొలుస్తారు.ఆరో రోజున అలిగిన బతుకమ్మకు నివేదన ఉండదు.మిగిలిన రోజుల్లో రకరకాల పదార్థాలను అమ్మకు నైవేద్యంగా సమర్పిస్తారు. బతుకమ్మ పండగను తెలంగాణ రాష్ట్ర ప్రజలు మహిళలు అత్యంత వైభవంగా జరుపుకుంటారు కామారెడ్డి నిజామాబాద్ జిల్లాలో ఈ పండుగ ప్రత్యేకత కలిగి ఉంటుంది ఇలాది మంది మహిళలు కొత్త బట్టలు అభరణాలతో అలంకరించుకొని బతుకమ్మలను పూలతో పిరమిడ్ ఆకారంలో పేర్చి ప్రతిరోజు బతుకమ్మల పేరుస్తూ చెరువు లలో నిమజ్జనం చేస్తారు చివరి సద్దుల బతుకమ్మ రోజు బతుకమ్మతో వాడ వాడల ఆడుకుంటూ వెళ్లి సాయంత్రం చెరువులో నిమజ్జనం చేసి అక్కడే వెంట తెచ్చుకున్న ప్రసాదాలు ఇంకెలిపోవాలి చెరువు వద్ద కూర్చుని ప్రసాదాల స్వీకరిస్తారు

## ఖమ్మం లో గాయత్రి మానసిక దివ్యాంగుల శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

**-దివ్యాంగుల హక్కులు - సమాజ బాధ్యత**

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 22 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం నగరంలోని గాంధీచౌక్, పంపింగ్ వెల్ ప్రాంతాల్లో గాయత్రి మానసిక దివ్యాంగుల ప్రత్యేక శిక్షణ పునరావాస కేంద్రం ఆధ్వర్యంలో మానసిక దివ్యాంగులైన పిల్లలపై అవగాహన సదస్సు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా, అంగన్వాడి కేంద్రాల సిబ్బంది మానసిక దివ్యాంగులైన పిల్లల పరిస్థితిని, వారి విద్య, ఆరోగ్య, పౌష్టిక అవసరాలను పరిశీలించారు. తల్లిదండ్రుల ఇళ్లకు వెళ్లి ప్రత్యక్షంగా మాట్లాడి వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. పిల్లల అభివృద్ధిలో ఎదురయ్యే సవాళ్లను, శిక్షణ అవసరాన్ని వివరించి, దివ్యాంగులైన పిల్లలను ప్రత్యేక శిక్షణా సంస్థలకు పంపించడం ద్వారా వారికి సక్రమమైన మార్గదర్శనం లభిస్తుందని వివరించారు. అలాగే అంగన్వాడి కేంద్రాలకు పిల్లలను పంపడం వలన తల్లిదండ్రులకు కలిగే ప్రయోజనాలను స్పష్టంగా తెలియజేశారు. పౌష్టికాహారం అందించడంతో పాటు, పిల్లల ఎదుగుదలలో ఉన్న ఏవైనా లోపాలను





ప్రారంభ దశలోనే గుర్తించే అవకాశం ఉందని, అలా చేస్తే సరైన సమయంలో ప్రత్యేక శిక్షణ ఇచ్చి భవిష్యత్‌లో తలెత్తే వివిధ రకాల వికలాంగ్యాలను నివారించవచ్చని అవగాహన కల్పించారు. సమాజం మొత్తం దివ్యాంగుల పట్ల సహానుభూతితో ముందుకు రావాలని, కుటుంబాలు ఒంటరిగా ఈ సవాళ్లను ఎదుర్కోవాల్సిన అవసరం లేదని ఈ సందర్భంగా తెలియజేశారు. దివ్యాంగుల పిల్లలు కూడా సమాజంలో సమాన హక్కులు, అవకాశాలు పొందాలని, వారికి ప్రత్యేక శిక్షణ, విద్య, పౌష్టికాహారం, వైద్యసేవలు అందించడంలో ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలతో పాటు సామాజిక సంస్థలు కూడా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ అవగాహన కార్యక్రమంలో గాయత్రి మానసిక దివ్యాంగుల ప్రత్యేక శిక్షణ పునరావాస కేంద్రం అధ్యక్షులు చట్టు నందిని లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అలాగే యాజమాన్య సభ్యులు సైదులు , మంజుల, అంగన్వాడి టీచర్ సువర్ణ , నర్స్ శైలజ , తల్లిదండ్రులు, స్థానికులు పాల్గొన్నారు. సభలో పాల్గొన్న తల్లిదండ్రులు, ఇటువంటి అవగాహన కార్యక్రమాలు తమకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని, దివ్యాంగులైన పిల్లలకు సరైన మార్గనిర్దేశం అందించడంలో తమకు ధైర్యం కలిగించాయని కృతజ్ఞతలు తెలిపారు.

## సాయి మందిర్ ప్రారంభోత్సవానికి సీఎం రేవంత్‌రెడ్డికి ఆహ్వానం

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)

కల్వకుర్తి పట్టణంలో నూతనంగా నిర్మించిన సాయి మందిర్ వచ్చే నెల అక్టోబర్ 11 వ తేదీన ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ నాయకులు, సాయి మందిర్ కమిటీ సభ్యులు హైదరాబాద్ లో సీఎం రేవంత్ రెడ్డిని కలిసి ప్రారంభోత్సవ కార్యక్రమానికి రావాలని ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ విషయం పై సీఎం సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, వెల్దండ మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్ రెడ్డి, సాయి మందిర్ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.



# నిర్మల్ జిల్లా కలెక్టరేట్ సమీపంలోని ఈవీఎంల గోదాంను పరిశీలించారు

**-జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

నిర్మల్ జిల్లా:- ప్రతినిధి సెప్టెంబర్ 22 తెలంగాణ పత్రిక





జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సోమవారం కలెక్టరేట్ సమీపంలోని ఈవీఎంల గోదాంను పరిశీలించారు. గోదాంలో భద్రపరచిన బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వీవీ ప్యాట్లను తనిఖీ చేసి సంబంధిత రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణలో పారదర్శకత, నిష్పక్షపాతానికి ఎలాంటి లోటు ఉండకూడదని స్పష్టం చేశారు. గోదాంలో భద్రతా ఏర్పాట్లను మరింత బలోపేతం చేయాలని అధికారులను ఆదేశించారు. 24 గంటల సెక్యూరిటీ, సీసీ కెమెరాల పర్యవేక్షణ, అగ్ని మాపక పరికరాలు తప్పనిసరిగా సిద్ధంగా ఉంచాలని సూచించారు. పోలీసు సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. పారదర్శకమైన ఎన్నికల కోసం అన్ని చర్యలు కచ్చితంగా అమలు చేయాలనీ కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సర్ఫరాజ్, సిబ్బంది రాజశ్రీ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకై మొక్కలు నాటాలి : డాక్టర్ వంశీరెడ్డి

కూకట్‌పల్లి సెప్టెంబర్ 22 (తెలంగాణ పత్రిక)




పర్యావరణాన్ని పరిరక్షించేందుకై ప్రతిఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచాలని వివేకానందనగర్ 122 డివిజన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు డాక్టర్ ఎన్.వంశీరెడ్డి అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ 75 సంవత్సరాల పుట్టినరోజుని పురస్కరించుకొని శక్తి కేంద్రం ఇంచార్జ్ నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సేవా పక్షం కార్యక్రమంలో భాగంగా స్వచ్ భారత్ కార్యక్రమాన్ని సోమవారం వివేకానందనగర్ కాలనిలోని వాకింగ్ ట్రాక్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి అసెంబ్లీ ఇంచార్జి మాధవరం కాంతారావు హాజరై చెట్లకు కొట్టిన మేకులు, పోస్టర్లను తొలగించారు. ఈ సందర్భంగా మాధవరం కాంతారావు, డాక్టర్ వంశీరెడ్డి మాట్లాడుతూ, మనుషులకు అక్షిజన్ ఇచ్చే చెట్లకు మేకులు కొట్టడం దుర్మార్గమని, మనిషికి చిన్న మేకు గాని, దెబ్బ కానీ తగిలితే ఎంత ఇబ్బంది కలుగుతుందో సమాజంలో అందరికి తెలుసు కాబట్టి ఇలాంటి దుర్మార్గపు పని మానుకోవాలన్నారు. స్టిక్కర్లు అతికించే వారిని హెచ్చరించారు. చెట్లకు మేకులు కొట్టడంతో మేకుల నుండి తుప్పు పట్టి చెట్లు వీక్ అవుతున్నాయని, వీటిని తొలగించాలనే ఆలోచన చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, పెద్దసంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

**-అదనపు కలెక్టర్ డి.వేణు**

పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 22 ( తెలంగాణ పత్రిక )



అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణుసంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.దుబ్బలపల్లి గ్రామ పంచాయతీ భవనాన్ని సర్వే నెంబర్ 8 గ్రామానికి దూరం కాకుండా సర్వే నెంబర్ 225 లో గ్రామ ప్రజలకు సౌకర్యవంతంగా నిర్మించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పంచాయతీ రాజ్ ఇంజనీర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామానికి చెందిన సంకేత్ కుమార్ తమకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి మండలం రాఘవపూర్ గ్రామానికి చెందిన బొబ్బిలి సత్యనారాయణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చుట్టూ పిచ్చి చెట్లను తొలగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఎంపిడిఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సుల్తానాబాద్ పట్టణం జవహర్ నగర్ కు చెందిన కీర్తి సరిత తనకు దివ్యాంగుల కోటా క్రింద అటెండర్ ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా వారధీ సొసైటీ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు శివాజీ యువసేన యూత్ క్లబ్ ఆధ్వర్యంలో కబడ్డీ టోర్నమెంట్

**-చేయూతనిచ్చిన మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాగుడోత్ కొమ్మాలు నాయక్**

పెద్ద గూడూరు,/ కొత్తగూడ/ గంగారం:- సెప్టెంబర్ 22. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-



మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలో, శివాజీ యువసేన యూత్ క్లబ్ ఆధ్వర్యంలో కబడ్డీ టోర్నమెంట్ నిర్వహణ దృష్ట్యా, శివాజీ యువసేన యూత్ క్లబ్ సభ్యులు, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మలు నాయక్ ను మర్యాదపూర్వకముగా కలవగా, కబడ్డీ టోర్నమెంట్ ను విజయవంతంగా నిర్వహించాలని, టోర్నమెంట్ నిర్వహణతో గూడూరు మండలానికి ప్రత్యేకమైన గుర్తింపును తీసుకువచ్చే విధంగా కబడ్డీ టోర్నమెంట్ ను నిర్వహించాలని సూచిస్తూ.. టోర్నమెంట్ నిర్వహణ కోసం యూత్ సభ్యులకు 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్ అందజేశారు. వారితోపాటు గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పొన్నం వెంకన్న, తంగళ్ళపల్లి సునీల్, గ్రామ పార్టీ అధ్యక్షుడు మాన్సింగ్, శివాజీ యువసేన యూత్ క్లబ్ సభ్యులు, కొండ శివ, దానబోయిన మధు, చీదురు రాహుల్, చింగుడాల శాంతి వర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి సాగు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు..

**- గుడిహత్నూర్ లో 10 మరియు సిరికొండలో 13 గంజాయి మొక్కలు స్వాధీనం.**
**- 23 గంజాయి మొక్కలు స్వాధీనం.**
**- పంట చేలలో గంజాయి పండిస్తున్న ముగ్గురిపై కేసు నమోదు, అరెస్టు, రిమాండ్.**
**- సిరికొండలో ఒకరూ, గుడిహత్నూర్ లో ఇద్దరు తండ్రి కొడుకుల పై కేసు నమోదు.**
**- ప్రభుత్వ పథకాలు రాకుండా సిఫార్సు.**
**- ఇచ్చోడ సిఐ బందారి రాజు**

తెలంగాణ పత్రిక- బోథ్ - సెప్టెంబర్ 22 :-



ఆదిలాబాద్ జిల్లా ను గంజాయి రహిత జిల్లాగా మార్చేందుకు జిల్లా పోలీసు యంత్రాంగం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు అహర్నిశలు కృషి చేస్తుందని అందులో భాగంగానే గత రెండు రోజుల్లో బోథ్ నియోజకవర్గం లోని గుడిహత్నూర్ అలాగే సిరికొండ ప్రాంతాలలో పంట చేలలో గంజాయి మొక్కలు పండిస్తున్న ముగ్గురిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్ కి తరలించడం జరిగిందని ఇచ్చోడా సీఐ బండారి రాజు తెలియజేశారు. గంజాయి యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, దేశ భవితవ్యం డ్రగ్స్ గంజాయి వల్ల చెడిపోతాయని గంజాయికి దూరంగా ఉండాలని సూచించారు. గంజాయి పండించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటూ, కఠినమైన పోలీసు చర్యలు ఉంటాయని హెచ్చరించారు. గంజాయి పండించిన వారిపై ప్రభుత్వ పథకాలు రాకుండా సిఫార్సు చేయడం జరుగుతుందని తెలిపారు. గంజాయి పండించడం, వ్యాపారం చేయడం, సేవించడం, రవాణా చేయడం చట్ట విరుద్ధం, ఉల్లంఘించిన వారిపై పోలీసు చర్యలు తప్పవని హెచ్చరించారు. గుడిహత్నూర్ నందు ఇద్దరు వ్యక్తులు తండ్రీ కొడుకుల పై కేసు నమోదు చేసి వారి వద్ద నుండి పది గంజాయి మొక్కలు స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించడం జరిగింది. అదేవిధంగా సిరికొండ నందు ఒక్కరి వద్ద 13 గంజాయి మొక్కలు స్వాధీనం చేసుకొని సిరికొండ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది అని తెలిపారు. గంజాయిని జిల్లాలో కనుమరుగు చేసే విధంగా జిల్లా పోలీసు యంత్రాంగం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడిహత్నూర్ ఎస్సై ఎల్ శ్రీకాంత్, సిరికొండ ఎస్సై పూజ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రసాయన శాస్త్రంలో హరి గంగాధర్‌కు పీహెచ్‌డీ

పటాన్చెరువు నియోజకవర్గం సెప్టెంబర్ 22 తెలంగాణ పత్రిక



గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగానికి చెందిన పరిశోధక విద్యార్థి కోట్ని హరి గంగాధర్ డాక్టరేట్ పట్టా సాధించారు. 'క్యాన్సర్ నిరోధక ఏజెంట్లను లక్ష్యంగా చేసుకుని ఎపిడెర్మల్ గ్రోత్ ఫ్యాక్టర్ రిసెప్టర్‌గా కొన్ని కొత్త ఫ్యూజ్డ్ హెటెరోసైక్లిక్ హైబ్రిడ్ అణువుల సంశ్లేషణ' అంశంపై ఆయన పరిశోధన చేశారు. ఈ అధ్యయనంలో అభివృద్ధి చేసిన సమ్మేళనాలు శక్తివంతమైన క్యాన్సర్ నిరోధక లక్షణాలు ప్రదర్శించాయని, ఔషధ రసాయన శాస్త్ర పరిశోధనలకు తోడ్పడతాయని మార్గదర్శకురాలు డా. అన్నాప్రగడ రత్నమాల వెల్లడించారు. హరి గంగాధర్ సిద్ధాంత వ్యాసం పీహెచ్‌డీకి అర్హత సాధించడం పట్ల గీతం యాజమాన్యం, అధ్యాపకులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

## మృతురాలు కనుకుల ఎల్లమ్మ కుటుంబానికి పరామర్శ

**-గూడూరు మాజీ సర్పంచ్, మాజీ ఎంపీపీ నూనావత్ రమేష్ నాయక్**



పెద్ద గూడూరు, కొత్తగూడ/ గంగారం:- సెప్టెంబర్ 22. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, గూడూరు గ్రామ పంచాయతీ పరిధిలోని చంద్రుగూడెం గ్రామానికి చెందిన, కనుకుల ఎల్లమ్మ అనారోగ్యంతో మృతి చెందగా, వారి స్వగృహానికి వెళ్ళి పార్థివదేహానికి నివాళి అర్పించి, వారి కుటుంబానికి, మాజీ సర్పంచ్ మాజీ ఎంపీపీ నూనావత్ రమేష్ నాయక్ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తదానంతరం వారి కుటుంబానికి గుండె ధైర్యాన్నిచ్చి, దహన సంస్కారాల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. వారితో పాటు మండల సీనియర్ నాయకులు కన్నబోయిన వెంకన్న, మాజీ వార్డు సభ్యుడు హెచ్. శివ, నూకల శీను, బేతం లక్ష్మీనారాయణ, దోమ సతీష్, వాంకుడోత్ చందు, తదితరులు పాల్గొన్నారు.

## గుర్మిళవాగులో గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం

**-వాగు దాటుతూ ఓ వ్యక్తి వాగులో కొట్టుకుపోయిన ఘటన**

తెలంగాణ పత్రిక సెప్టెంబర్22



సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం కుస్నూర్ గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. మండల కేంద్ర పరిధిలోని కుస్నూర్ గ్రామానికి చెందిన మత్సకారుడు కృష్ణ (45) ఆదివారం సాయంత్రం రాయికోడ్ చౌరస్తా నుంచి తన సొంత గ్రామమైన కుస్నూర్ కు తన టీవీఎస్ వాహనంపై గుర్మిలా వాగు వంతెనపై నుంచి దాటుతుండగా ప్రమాదవశాత్తు వాహనంతో పాటు కృష్ణ వరద ప్రవాహంలో కొట్టుకుపోయాడని స్థానికులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి అధికారులు రోడ్డుపై ప్రయాణం చేయవద్దని ముందస్తు చర్యలు తీసుకోలేరని స్థానికులు మండిపడుతున్నారు..స్థానికుల సమాచారంతో కొట్టుకుపోయిన వ్యక్తి గురించి ఉదయం పోలీసులు, రెస్క్యూ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకున్నారు..ఈరోజు ఉదయం నుండి గాలించగా నాగ్వార్ గ్రామ శివారులోని వాగులో మృతదేహం లభ్యమైనట్లు పోలీసులు తెలిపారు.. అనంతరం మృతడి భార్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.. లభ్యమైన క్రిష్ణ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జహీరాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు..

## చింతకాని ఎస్ఐ ని కలిసిన నాగిలిగొండ గ్రామ శాఖ అధ్యక్షుడు పగడాల




(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 22 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

చింతకాని మండల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ నూతనము గా విచ్చేసిన శ్రీ వీరేంద్ర ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన నాగిలిగొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పగడాల రాధాకృష్ణమూర్తి నాయుడు ఉపాధ్యక్షుడు ఛాట్ల రాజశేఖర్ మద్దిని. లక్ష్మయ్య, జోనల్ ఇన్చార్జి సట్టు .వెంకటేశ్వర్లు మరియు తదితరులు పాల్గోన్నారు..

## దుండగులను శిక్షించాలని తహసిల్దార్ కు వినతి




**ముధోల్,22సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)**

ఇటీవలే లోకేశ్వరం మండలంలోని రాయపూర్ కాండ్లి గ్రామంలో బీరప్ప ఆలయ శిఖర ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని గ్రామ అభివృద్ధి కమిటీ, ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రమైన ముధోల్ తహసిల్దార్ శ్రీలతకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి కమిటీ, ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. హిందూ దేవాలయ పైన దాడులు జరగడం బాధాకరమైన విషయమన్నారు. దుండగులను తక్షణమే పట్టుకొని శిక్షించాలని వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు విట్టల్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు రోళ్ల రమేష్,మాజీ ఎంపీటీసీ లు పోతన్న యాదవ్,దేవోజీ భూమేష్,మాజీ సర్పంచ్ అనిల్,సభ్యులు ధర్మపురి సుదర్శన్,నారాయణ, మైత్రి సాయినాథ్,తాటేవర్ రమేష్,గడ్డం సుభాష్, జీవన్, మోహన్ యాదవ్,బతిన్నోళ్ల సాయి, విట్టల్,శంకర్, లవన్,శంకర్, భోజన్న,తదితరులు, ఉన్నారు.

## రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా జోగిపేట లోనూతనంగా ఏర్పాటు చేసిన నారాయణి షాపింగ్ మాల్ ను ప్రారంభించారు




**సంగారెడ్డి సెప్టెంబర్ 22 (తెలంగాణ పత్రిక) న్యూస్ పద్నాది....**

సంగారెడ్డి జిల్లాజోగిపేట కేంద్రం లో అతిపెద్ద షాపింగ్ మాల్ ను ఏర్పాటు చేసిన నిర్వాహకులను మంత్రి అభినందించారు . ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహా మాట్లాడారు . వ్యాపార కేంద్రంగా జోగిపేట పట్టణ అభివృద్ధి కి కృషిచేస్తున్నామన్నారు .ఈ కార్యక్రమం లో ఫోక్ సింగర్ నాగ దుర్గ , సురేందర్ గౌడ్ , pcc ఉపాధ్యక్షులు సంగమేశ్వర్ , మార్కెఫెడ్ director శేరి జగన్ మోహన్ రెడ్డి , AMC చైర్మన్ జగన్ మోహన్ రెడ్డి , మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లయ్య , స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు .

## వేప చెట్టుకు నిప్పు పెట్టిన దుండగులు




**చిట్యాల, తెలంగాణ పత్రిక :**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల ప్రాథమిక పాఠశాలలో ఈ రోజు భారీ వేప వృక్షానికి గుర్తు తెలియని దుండగులు నిప్పంటించారు. దీంతో మంటలు వ్యాప్తి చెందాయి. చెట్టు లోపలి భాగం కాలి పోతుండగా స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సమాచారం తెలుసుకున్న స్థానిక ఎస్సై జి. శ్రావణ్ కుమార్, పంచాయతీ సెక్రెటరీ రవికుమార్ ఆధ్వర్యంలో పోలీసులు, ఉపాధ్యాయులు రెండు గంటల శ్రమించి మంటలను అదుపు చేస్తున్నారు. పవర్ స్ప్రే తో చెట్టులోపలి భాగానికి నీటితో మంటలు ఆర్పేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. అనంతరం ఫైర్ స్టేషన్ సిబ్బంది సంఘటన స్థలం చేరుకొని మంటలు అదుపు చేశారు.

## సీనియర్ జర్నలిస్ట్ బాబురావుకి ఘన సన్మానం

**(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 22 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)**





ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ ఇండియన్ జర్నలిస్టుల యూనియన్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ అవార్డు గ్రహీత డాక్టర్ మోటపోతుల బాబురావును ఖమ్మం పట్టణంలోని కైకొండాయిగూడెం ఒకటవ డివిజన్లో జరిగినటువంటి బతుకమ్మ వేడుకల సందర్భంగా డాక్టరేట్ వచ్చిన శుభ సందర్భంగా కాలనీవాసులందరూ కులాలు మతాలు రాజకీయాలు కట్టేతంగా సమిష్టిగా కమిటీ సభ్యులందరూసన్మానించినటువంటి శుభ సందర్భం వారందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు

# హైడ్రా బుల్డోజర్లతో భూకబ్జా మాఫియాకు చెక్








**-మరి రోడ్డునపడ్డ నిరుపేదల సంగతేంటి?**
**-లాభం ఎవరికి? నష్టం ఎవరికి?**
**-అమాయక ప్రజల గోడు ప్రభుత్వానికి పట్టదా?**
**-కబ్జాలను కట్టడి చేయలేరా?**
**-ప్రభుత్వాలు మారినా,,, కబ్జాలతీరు మారట్లేదు**

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 21:**

గాజులరామారం భూములపై బడాబాబులు వేసిన కబ్జాలకు ఆదివారం హైడ్రా గట్టి చెక్ పెట్టింది. దశాబ్దాలుగా కొనసాగుతున్న ఈ దందా ఒక్క రోజులోనే బహిర్గతం కావడం సంచలనం సృష్టించింది. పెద్ద పెద్ద రాజకీయ నాయకులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, అధికారుల వరకు ఈ భూదందాలో భాగమయ్యారని హైడ్రా ఆధారాలతో బయట పెట్టింది. మేడ్చల్ - మల్కాజ్ గిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండల పరిధిలో ఉన్న గాజులరామారం సర్వే నంబర్లలో జరిగిన ఈ అక్రమాలకు హైడ్రా ఒక్కసారిగా బుల్డోజర్లు దింపింది. సర్వే నంబర్ 307లో మాత్రమే 317 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాలకు గురైనట్లు రికార్డులు చెబుతున్నాయి. ఈ భూమిని ఆంధ్రప్రదేశ్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కి అప్పట్లో అప్పగించారు. అయితే రాష్ట్ర విభజన తర్వాత ఆస్తుల పంపకం ఆలస్యమవ్వడాన్ని మాఫియా అవకాశంగా మార్చుకుంది. ఒక్కో సర్వేలో దర్జాగా వెంచర్లు, లే-ఔట్లు వేస్తూ బోర్డులు పెట్టి ప్లాట్లు అమ్మేశారు. ఇక ఆదివారం హైడ్రా దాడులు మొదలవగానే కబ్జాదారులు భయంతో దాక్కున్నా, వారి అక్రమ నిర్మాణాలు మాత్రం నేలమట్టమయ్యాయి. ఈ దాడులు చుట్టుపక్కల ప్రాంతాల్లో భూకబ్జా మాఫియాలకు షాక్ ఇచ్చాయి.

**317 ఎకరాల భూమి విముక్తి - కోట్ల రూపాయల విలువ**

ప్రభుత్వానికి చెందిన ఈ భూముల విలువ సుమారు 15 వేల కోట్ల రూపాయల వరకు ఉంటుందని అంచనా. ఇంత పెద్ద ఆస్తి కబ్జాదారుల చేతుల్లో ఉండటం నిజంగా దారుణం. వెంచర్లు వేశాక ప్లాట్లకు కరెంట్ కనెక్షన్లు, రహదారులు వేసి దాదాపు పూర్ణ స్థాయి టౌన్‌షిప్‌లా మార్చేశారు. ప్రజలకి 60 గజాలు, 120 గజాలుగా అమ్మేసి కోట్ల రూపాయలు సంపాదించారు. నిజానికి ఈ భూములు ఫైనాన్స్ కార్పొరేషన్ అవసరాల కోసం కేటాయించబడ్డాయి. కానీ కొంతమంది అధికారులు కూడా మాఫియాతో చేతులు కలపడంతో దందా ఇంకా పెరిగింది. స్థానికుల నుంచి ప్రజావాణిలో ఫిర్యాదులు అందకపోతే ఈ దందా ఇంకొన్ని సంవత్సరాలు కొనసాగేదే. చివరకు ఫిర్యాదుల ఆధారంగా ఆరు నెలలపాటు పూర్తి స్థాయి విచారణ జరిపిన హైడ్రా, జీహెచ్ఎంసీ, రెవెన్యూ, పోలీసుల సాయంతో పెద్ద ఆపరేషన్ చేపట్టింది. జెసిబీలతో 12 ఎకరాల్లో ఉన్న వెంచర్, 20 ఎకరాల లే-ఔట్‌ను కూల్చేసింది. తాత్కాలికంగా వేసిన షెడ్లు, ప్రహరీలు అన్నీ కూలిపోయాయి. బోర్డులు పెట్టినవారి కలలు ఒక్క రోజులోనే ఛిద్రం అయ్యాయి. ఈ చర్యలతో భూమి మాఫియాకు ఇకనైనా అడ్డుకట్ట పడుతుందో లేదో అన్నది చూడాలి.

**భూ కుంభకోణంలో రాజకీయ నేతల హస్తం బహిర్గతం...**

ఈ భూకబ్జా కుంభకోణంలో పలువురు రాజకీయ నాయకులు ఉన్నారని హైడ్రా అధికారులు స్పష్టం చేశారు. పూర్వపు కార్పొరేటర్లు, మాజీ ఎమ్మెల్యేలు, రియల్ ఎస్టేట్ వ్యాపారులతో చేతులు కలిపి ప్రభుత్వ భూమిని పంచుకున్నారు. సర్వే నంబర్లలో ఒక్కోరికి వందల గజాలు రిజిస్ట్రేషన్ చేసి పెట్టుకున్నట్లు రికార్డులు బయటపడ్డాయి. ఈ కేసులో కొన్ని రిజిస్ట్రేషన్ పత్రాలు కూడా జోరుగా వెలుగులోకి వచ్చాయి. విచారణలో ఉన్నతస్థాయి అధికారుల వరకు కూడా సంబంధాలు ఉన్నట్లు బయటపడటంతో సంచలనం రేగింది. పేదవాడి 60 గజాల ఇంటిని కూల్చడానికి వెనుకాడని అధికారులు, 317 ఎకరాలు దొంగిలించిన వారిని పట్టుకోవడంలో ఆలస్యం చేయడం అనుమానాలకు తావిస్తోంది. ఇదే అంశాన్ని స్థానికులు మండిపడి ప్రశ్నిస్తున్నారు. "సాధారణ మనిషి గోడపై ఇటుక పెడితే జెసిబీలు వస్తాయి. కానీ బడాబాబులు 100 ఎకరాలు కబ్జా చేస్తే ఎందుకు మౌనం?" అని ఆగ్రహిస్తున్నారు. ఈ ఆరోపణలపై ప్రభుత్వం సమగ్ర విచారణ చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

**పేదల ఇళ్లు కూల్చి, పెద్దల భవనాలు వదిలారా?**

ఇక ప్రజల్లో మొదలైన చర్చ మాత్రం వేరే దిశలో సాగుతోంది. పేదవాడు తన ఇంటి ముందు కంచె కట్టుకున్నా హైడ్రా జెసిబీలు తక్షణమే దూసుకెళ్తాయి. చిన్న చిన్న షెడ్లు, రెండు గదుల ఇళ్లు కూల్చడం మాత్రం అధికారులు గొప్ప పని చేసినట్టు చూపుతారు. కానీ గాజులరామారం, దుండిగల్, బాచుపల్లి పరిధిలో బడాబాబులు వందల ఎకరాల ప్రభుత్వ భూమిని దోచుకున్నా సంవత్సరాల తరబడి ఎవరూ చూడలేదు. ఆ భవనాలు, వెంచర్లు, లే-ఔట్లు మామూలు కళ్లకు కనబడవా? లేదా అధికారులు కావాలనే మౌనం వహించారా? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. నిజానికి 317 ఎకరాలు కబ్జా అయ్యేలోపు ఎన్నో సార్లు ప్రజలు ఫిర్యాదు చేశారు. కానీ ఆ ఫిర్యాదులు డ్రాయర్‌లోనే పడిపోయాయి. ఆ భూములపై ఏర్పడిన కంక్రీటు కట్టడాలను అధికారులు ఎందుకు వదిలారో అని స్థానికులు మండిపడుతున్నారు. పేదవాడి కర్రకట్టడాన్ని తుడిచేయడమే ధైర్యం అయితే, కోట్ల విలువైన అక్రమాలను ఎందుకు కూల్చలేదని ప్రశ్నిస్తున్నారు.

**సర్వే నంబర్లు చెబుతున్న నిజాలు...**

గాజులరామారం సర్వే నంబర్ 307, 308, 309లలో ఉన్న భూములన్నీ పూర్వం నుంచే ప్రభుత్వ ఆస్తులుగా రికార్డుల్లో ఉన్నాయి. ఇవి ఫైనాన్స్ కార్పొరేషన్, హౌసింగ్ బోర్డు, ఇండస్ట్రియల్ యూజ్ కోసం కేటాయించబడ్డ భూములే. కానీ విభజన తర్వాత పత్రాలపై గందరగోళాన్ని సృష్టించి మాఫియా పగ్గాలు చేపట్టింది. నకిలీ పాసుబుక్స్, బోగస్ పేట్టాలు, తప్పుడు రిజిస్ట్రేషన్లతో ఒక్కోరికి వందల గజాలు అమ్మేశారు. రియల్ ఎస్టేట్ దళారులు "సర్వే నంబర్ క్లియర్" అని బోర్డులు పెట్టి పేదలను మోసం చేశారు. ఈ పత్రాలన్నీ ఇప్పుడు హైడ్రా స్వాధీనం చేసుకుంది. విచారణలో సుమారు 120కి పైగా నకిలీ రిజిస్ట్రేషన్ పత్రాలు బయటపడ్డాయి. సర్వే నంబర్లు తేల్చే క్రమంలో రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం కూడా బట్టబయలైంది. సర్వే నంబర్లే అసలు సాక్ష్యం అవుతుండటంతో, ఈ దందా వెనుక ఉన్న మేధావులు ఎవరో ఇప్పటికీ బయటకు రావడంలేదు.

**మున్సిపల్ అవినీతి - భూ మాఫియాకు ఆశీస్సులా?**

ఈ దందా ఇంతకాలం కొనసాగడానికి ప్రధాన కారణం మున్సిపల్ అవినీతి అని స్థానికులు ఆరోపిస్తున్నారు. లే-ఔట్లు, వెంచర్లు ఏర్పడినప్పుడు వాటికి అనుమతులు ఎవరు ఇచ్చారు? రహదారులు వేయడానికి, కరెంట్ సప్లై ఇవ్వడానికి ఎవరు సంతకం చేశారు? అన్న ప్రశ్నలకు సమాధానం లేదు. కానీ వాస్తవం ఏమిటంటే ‚ ఈ ప్రక్రియ అంతా అధికారుల ఆశీస్సులు లేకుండా జరగదని అందరికీ తెలుసు. జీహెచ్ఎంసీ, రెవెన్యూ, సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలు, స్థానిక రాజకీయ నాయకులు అందరూ ఈ మాఫియా వలయంలో ఉన్నారని అనుమానం. ఒక సర్వేలో 100 ఎకరాలు అక్రమంగా మారిపోవడానికి కనీసం పది శాఖల నుండి కనెక్షన్లు ఉండాల్సిందే. ఈ అవినీతి గూళ్లు తొలగించకపోతే మళ్లీ కొత్త కబ్జాలు మొదలవుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పత్రికల్లో వచ్చిన ఎక్స్‌పోజ్‌లు కూడా సత్యం చెబుతున్నాయి. అవినీతే అసలైన బలహీనత అని ప్రజలు గట్టిగా ప్రశ్నిస్తున్నారు.

**ప్రజా వాణి ఫలించిందా?**

స్థానికుల విన్నపాలు, నిరసనలు, ప్రజావాణి ద్వారా చేసిన ఫిర్యాదులే ఈ ఆపరేషన్‌కు మూల కారణమని చెప్పవచ్చు. గత రెండు సంవత్సరాలుగా గాజులరామారం, బాచుపల్లి ప్రజలు పత్రికల ద్వారా తమ వేదనను వెలిబుచ్చారు. పలు సంఘాలు, సీపీఐ, సీపీఎం, స్థానిక స్వచ్ఛంద సంస్థలు కలిసి ఈ కబ్జాలపై పోరాడాయి. "ప్రభుత్వ భూములు కాపాడాలి" అంటూ ఆందోళనలు చేపట్టారు. ఈ నిరసనలు, రాతపూర్వక ఫిర్యాదులపై చివరకు హైడ్రా దృష్టి పడింది. చిన్న చిన్న పిర్యాదులను ఎగనామం వేసినా, ప్రజలు ఆగలేదు. చివరకు 317 ఎకరాల దందా బయటపడింది. ఈ ఘటనతో ప్రజల్లో నమ్మకం పెరిగింది - ఆవేదనను గట్టిగా చెప్పుకుంటే, రాసుకుంటే, దాని ఫలితం తప్పక వస్తుందని. ఇప్పుడు ప్రజలు డిమాండ్ చేస్తున్నది ఒక్కటే - ఇది కేవలం ఒక ప్రాంతం మాత్రమే. ఇలాంటివి హైదరాబాద్ చుట్టూ వందల ప్రాంతాల్లో ఉన్నాయని చెబుతున్నారు. వాటిపైనా హైడ్రా కసరత్తు చేయాలని కోరుతున్నారు.

**హైడ్రా దాడులు - భూసామ్రాట్లకు షాక్**

హైడ్రా దాడులు ఆదివారం ఉదయం ప్రారంభమైన వెంటనే రియల్ ఎస్టేట్ మాఫియాలో కలకలం రేగింది. దాక్కున్న వారు, పట్టుబడిన వారు, పారిపోయిన వారు అనేలా పరిస్థితి మారింది. భారీ బుల్డోజర్లతో, వందలమంది పోలీసుల సాయంతో కూల్చివేతలు సాగాయి. ఒక్కో భవనం నేలమట్టమవుతుంటే అక్కడికక్కడే ఆగ్రహం, భయం కలిసిన వాతావరణం నెలకొంది. లే-ఔట్లు వేసిన రియల్ ఎస్టేట్ దళారులు, మధ్యవర్తులు ఆందోళనకు గురయ్యారు. కోట్ల పెట్టుబడులు ఒక్క రోజులో నాశనమయ్యాయి. స్థానికులు మాత్రం చప్పట్లతో ఆపరేషన్‌కు స్వాగతం పలికారు. "ఇదే మాకు కావలసింది" అని పలువురు కంటతడి పెట్టారు. భూమి సమ్రాట్లకు ఈ దాడులు నిజంగా పెద్ద షాక్ ఇచ్చాయి. ఇప్పటివరకు ఇలాంటిది ఎప్పుడూ జరగలేదని చెబుతున్నారు. మాఫియా గుండెల్లో భయం పుట్టించిన ఈ ఆపరేషన్‌తో భవిష్యత్తులో ఇలాంటి దందాలకు తగినంత చెక్ పడుతుందేమో అన్న ఆశ కలిగిస్తోంది.

**ప్రభుత్వ తీరుపై ఎన్నో సందేహాలు...**

ఇక ప్రశ్నలు మాత్రం ప్రభుత్వం వైపు మళు తున్నాయి. ఇంత పెద్ద స్థాయిలో భూకబ్జాలు జరగడానికి ఏళ్ల తరబడి ఎవరు కనీసం పట్టించుకోలేదు? ఈ అక్రమాలు కాగితాలపై కనిపించకపోయాయా? అని ప్రజలు అడుగుతున్నారు. పేదవాడి ఇంటిని కూల్చడానికి చట్టం పనిచేస్తే, బడాబాబుల భవనాల విషయంలో ఎందుకు పాక్షికత? అనే అనుమానం తలెత్తుతోంది. ఇది కేవలం గాజులరామారం సమస్య మాత్రమే కాదు. మియాపూర్, సురారం, దుండిగల్, బాచుపల్లి, కీసర వంటి ప్రాంతాల్లో కూడా వందల ఎకరాలు మాఫియా చేతుల్లోకి వెళ్లిపోయాయి. వాటిపై ఇప్పటివరకు చర్యలు ఎందుకు తీసుకోలేదో అని ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం ఈ భూములన్నీ తిరిగి స్వాధీనం చేసుకుని పేదలకు ఇళ్లు కట్టివ్వాలని డిమాండ్ చేస్తున్నారు. హైడ్రా ధైర్యం చూపినట్లే పాలకులు చూపించకపోతే ప్రజల కోపం తప్పదని హెచ్చరిస్తున్నారు.

**పేదల కోసమా? పెద్దల కోసమా?**

మొత్తానికి ఈ ఘటనతో ఒక పెద్ద ప్రశ్న మాత్రం నిలిచిపోయింది - హైడ్రా నిజంగా పేదల కోసమా? పెద్దల కోసమా? పేదవాడి చిన్న ఇల్లు కూల్చి, బడాబాబుల వందల ఎకరాలను వదిలేయడం న్యాయమా? అని ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈసారి 317 ఎకరాలు బయటపడినా, భవిష్యత్తులో మళ్లీ పేదల ఇళ్లపైనే దృష్టి పెట్టి పెద్దలను వదిలేస్తారా? అన్న అనుమానం అలుముకుంటోంది. ప్రజలకు కావలసింది ఒక్కటే %-% చట్టం అందరికీ ఒకేలా ఉండాలి. పేదలకు ఒకటి, పెద్దలకు వేరుగా నడిస్తే న్యాయం ఎప్పటికీ జరగదు. ఈ దాడులు కేవలం ఒక ఆరంభం కావాలి. దందా చేసిన వారిని జైలు పాలిచేయాలి. తిరిగి భూములు ప్రజలకే అందించాలి. అప్పుడే హైడ్రాపై నమ్మకం పెరుగుతుంది. లేకపోతే ఇది కూడా కేవలం ఒక రాజకీయ డ్రామాగా మిగిలిపోతుందనే అనుమానం ఉంది.

# ఇచ్చోడ పీహెచ్ లో.... స్వస్థనారి - స్వసక్త పరివార ప్రోగ్రాం





తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- సెప్టెంబర్ 22 :-

అదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా నిర్వహించబడుతున్న స్వస్థనారి - స్వసక్త పరివార ప్రోగ్రాం ఎస్ఎన్ఎస్పిఎ సేవలను జిల్లా వైద్యాధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ ఆధ్వర్యంలో భాగంగా ఇచ్చోడ మండలంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం రోజున ప్రోగ్రామ్ ఆఫీసర్ డీటీసిఓ డాక్టర్ సుమలత పీహెచ్ ఇచ్చోడను సందర్శించి, పర్యవేక్షించి, లబ్ధిదారులకు ఎస్ఎన్ఎస్పిఎ వైద్య శిబిరంపై సంక్షిప్త గమనికలు ఇచ్చారు. అలాగే సోమవారం రోజు పీహెచ్ ఇచ్చోడలో రిమ్స్ నుండి డాక్టర్ ఎం. శ్రావంతి స్పెషలిస్ట్ పీడియాట్రిక్ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ప్రత్యేక పీడియాట్రిక్ అభిప్రాయం కోసం అంగన్‌వాడీలు మరియు సబ్‌సెంటర్ల నుండి సామ్/మామ్ మరియు ఇతర అనారోగ్య పిల్లలను సమీకరించారు. ఎన్సీడ్, టీబీ వల్నరబుల్ స్క్రీనింగ్, ఏంహెచ్సి- ఏం ఎన్ సి చెకప్‌లు, సికిల్ సెల్ అనీమియా స్క్రీనింగ్ వంటి ఇతర ప్రత్యేక వైద్య శిబిరాలు కూడా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో డా. అవినాష్ రాథోడ్ బ్రహ్మానందరెడ్డి( సి హెచ్ ఓ ) పవార్ రవీందర్ (ఎస్ యు ఓ) హరిత (ఎమ్మెల్ప్) రాజుబాయి(పీహెన్) రాథోడ్ కైలాష్, సుభాష్ (హెల్త్ అసిస్టెంట్) వసంత్ సుభాష్ (బ్రీడింగ్ చక్కర్స్, మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్టోబర్ 6 లోపు మైనార్టీ కుటుంబాలకు ఆర్థిక భరోసా దరఖాస్తులు సమర్పించాలి

-జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి జె.రంగా రెడ్డి

పెద్దపల్లి,ప్రతినిధి సెప్టెంబర్ 22 (తెలంగాణ పత్రిక )

అక్టోబర్ 6 లోపు మైనార్టీ కుటుంబాలకు ఆర్థిక భరోసా దరఖాస్తులు సమర్పించాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి జె.రంగా రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పేద మైనారిటీ కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడం కొరకు ఇందిరమ్మ మైనారిటీ మహిళ యోజన, రేవంతన్న కా సహారా అనే పథకాలను ప్రభుత్వం ప్రారంభించింది. ఇందిరమ్మ మైనారిటీ మహిళా యువజన పథకం కింద పేద మైనారిటీ (ముస్లిం, సిక్, బుద్ధిష్ట, జైన్స్, పార్సి) లకు 50 వేల రూపాయలు, రేవంతన్న కా సహారా యోజన పథకం కింద ఫకీర్ , దూదెకులు, పేద ముస్లిం అభివృద్ధికై మోపెడ్ లు, బైకులు, ఈ-బైక్ లో కొరకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించనున్నారని తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని అర్హులైన మైనారిటీ అభ్యర్థులు https://tgobmms.cgg.gov.in ద్వారా అక్టోబర్ 6 లోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తుదారుడి ఆధార్ కార్డు, రేషన్ కార్డు చిరునామా రుజువుగా తప్పనిసరిగా జత పరచాలని అన్నారు. దరఖాస్తుదారుడి వయో పరిమితి 21 నుంచి 55 సంవత్సరాల మధ్య ఉండాలని, ఒక సంవత్సరంలో ఒకరికి మాత్రమే ఆర్థిక సహాయం ఇవ్వబడుతుందని, గత 5 సంవత్సరాల నుంచి టి.జి.ఎం.ఎఫ్.సి నుంచి ఆర్థిక సహాయం తీసుకున్నవారు అర్హులు కాదని అన్నారు. ఇందిరమ్మ మైనారిటీ మహిళా యువజన పథకం కింద దరఖాస్తు చేసుకునే మహిళ అభ్యర్థులు తప్పనిసరిగా 5వ తరగతి ఉత్తీర్ణత ఆ పై చదివి ఉన్నవారు అర్హులని, జిల్లాలోని అర్హులైన మైనారిటీ అభ్యర్థులు గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి పేర్కొన్నారు.

# సండే మార్కెట్లో ఉచిత వైద్య శిబిరం, రక్తదాన కార్యక్రమం

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 22 తెలంగాణ పత్రిక

రామచంద్రపురం బిఆర్ఎస్ పార్టీ సర్కిల్ అధ్యక్షులు పరమేష్ యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకొని సండే మార్కెట్లో ఉచిత వైద్య శిబిరం, రక్తదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య మాట్లాడుతూ మూడు డివిజన్ల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పరమేష్ యాదవ్ జన్మదిన



వేడుకలను ప్రజలకు ఉపయోగకరమైన సేవా కార్యక్రమాల ద్వారా జరపడం సంతోషకరమైంది. స్థానిక ప్రజలు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో జరగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం అని తెలిపారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు ఆలూరి గోవింద్, మహేందర్ రెడ్డి, శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, జైపాల్, పెద్దరాజు, రాములు, భాస్కర్, శ్రీకాంత్ రెడ్డి, వివిధ సంఘ నాయకులు, వ్యాపార సంఘ సభ్యులు, స్థానిక ప్రజలు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# కన్నీరు మున్నీరు అవుతున్నా కనికరించలేదు




-మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్
-గాజుల రామారంలో పేదల ఇల్లు కూలగొట్టారు.
-నిజాంలు, రాజుల కూడా ఇంత మూర?ంగా ప్రవర్తించలేదు.
-వీరేమీ పాకిస్తాన్, బంగ్లాదేశ్ వారు కాదు కదా..
-భరత మాత ముద్దు బిడ్డలే కదా.
-శత్రుదేశం మీద దాడి చేసినట్టు ఏంటి ఈ దాడి.
-కరెంటు స్తంభాలు కూలగొట్టి కరెంటు లేకుండా,
-తాగడానికి నీళ్లు కూడా లేకుండా చేశారు.

సెప్టెంబర్ 22 తెలంగాణ పత్రిక

రంగనాథ్.. నోరు లేని వారికి, దిక్కు లేని వారికి, పేదరికంలో మగ్గుతున్న వారికి కన్నీళ్ళు పెట్టిస్తే నీకు మంచి జరుగుతుందా ?మూడు వందల గుడిసెలు కూలగొట్టి 15 వేల కోట్ల రూపాయలు కాపాడానంటూ ట్విట్టర్లో పెట్టుకోవడానికి సిగ్గు ఉందా ? రేవంత్ ఇకనైన ఆపండి. బ్రోకర్ల ఉంటే అరెస్ట్ చేయండి, ఉరితీయండి. వారి దగ్గర నుండి డబ్బులు రికవరీ చేయండి. కానీ పేదల జీవితాలతో ఆడుకోవద్దు. వీరి మీద నీ ప్రతాపం చూపవద్దు. పేదల జోలికి వేస్తే మాడి మసి అవుత మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని గాజులరామారం లోని ఐదు బస్తీలలో ఉన్న పేదల ఇళ్ళను కూలగొట్టిన హైడ్రా. కూలిన ఇళ్లను పరిశీలించి బాధితులు పరామర్శించిన మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్. బస్తీలన్నీ కలియ తిరిగారు, బాధితులతో మాట్లాడారు. వెంటనే కరెంటు ఇవ్వాలని నీళ్లు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ : 300 ఎకరాల ప్రభుత్వ భూమిలో తాతలు తండ్రులు ఇప్పుడు పిల్లలు ఉంటున్నారు. గుట్టలు పుట్టలు ఉండి మనిషి ఉండే దిక్కులేనప్పుడు 5 వేలకు ఎకరం ఉన్నపటి నుండి వీరు ఇక్కడ ఉంటున్నారు. తెలంగాణ వ్యాప్తంగా కంకర మిషన్ లో పనిచేయడానికి వడ్డెరలు వచ్చారు. కాళ్ళు చేతులు పొగిలొట్టుకొని మరీ బ్రతుకుతున్నారు. 60 గజాలు గుడిసెలలో ఉండే వాడి మీదనా మీ ప్రతాపం. రేవంత్ రెడ్డి గారు కూడు గూడు గుడ్డ ఇవ్వాలని రాజ్యాంగం చెప్పింది. డబుల్ బెడ్ రూం దేవుడు ఎరుగు 40 ఏళ్లుగా ఇక్కడే బ్రతుకుతూ..
పని చేసి బ్రతికే పేదవారి ఇళ్ళు కూల్చారు. దేశం ఇంకో దేశం మీద దాడి చేసినట్టు దొంగ దెబ్బ తీసినట్టు.. పదుల సంఖ్యలో JCB లు పెట్టి ఆదివారం వచ్చి కళ్ళముందు ఇల్లు కూలగొట్టారు. ఉన్న వారికైనా లేనివారికైన పిల్లలు పిల్లలే కదా.. రాత్రి అంత ఆ పిల్లలతో వర్షంలో ఉన్నారు. కరెంటు స్తంభాలు కూలగొట్టి కరెంటు లేకుండా, తాగడానికి నీళ్లు లేకుండా చేశారు. చనిపోయినా దిక్కులేనీ వాళు ౣ ఇక్కడ ఉంటున్నారు.వారి దీనావస్థికి కనికరించండి. బ్రోకర్ల ను ఉరి తీయండి, అరెస్ట్ చేయండి కానీ 40 ఏళ్ల నుండి ఉంటున్న వారి ఇళ్ళను కూలగొట్టి ఆడబిడ్డలకు బతుకమ్మ సంబరాలు లేకుండా చేసి వారి కన్నీటిని చూశారు. 15 వేల కోట్ల కాపాడిన అంటున్నారు. 300 ఎకరాలు అంటున్నారు ఇక్కడ ఉంది 300 గుడిసెలు,.ఇల్లు. వాటిని కూలగొట్టి 15 వేల కోట్లు కాపాడాం అని సోషల్ మీడియాలో.. మీ ట్విట్టర్ లో ప్రచారం చేసుకోవడానికి ... సిగ్గు ఉందా అని అడుగుతున్నా.. బస్తీ వాళ్ళతో మాట్లాడండి.. నరసింహ బస్తీ, బాలయ్య బస్తీ, గాలిపోచమ్మ బస్తీలో ఉన్నవారిని మానవత్వం ఉంటే వచ్చి కౌన్సిలింగ్ చేయండి. పిల్లల పుస్తకాలు, ఇంట్లో సామాన్లను తొక్కించారు. కన్నీరు మున్నీరు అవుతున్నా కనికరించలేదు. నిజాంలు, రాజుల కూడా ఇంత మూర?ంగా ప్రవర్తించలేదు. హైడ్రా మీకు దమ్ముంటే ప్రభుత్వం స్థలంలో బిల్డర్లు, నాయకుల ఆక్రమణలు తొలగించండి. పేద వాళ్ళ ఇల్లు కూలగొట్టి పేదవారి జీవితాలతో చెలగాటమాడవద్దు. రంగనాథ్ ఇక్కడికి వచ్చి చూడు .. శంకర్ హిల్స్ లాంటివి, వంద కోట్ల ఎకరా ఉన్న భూములు కబ్జా పెడితే పట్టించుకోరు, నోరు లేని వారిని, దిక్కు లేని వారిని, పేదరికంలో మగ్గుతున్న వారికి కన్నీళ్ళు పెట్టిస్తే నీకు మంచి జరగదు. వీరు పరాయి వారు కాదు. పాకిస్తాన్ బంగ్లాదేశ్ వాళ్ళా ? భారత మాత బిడ్డలు కాదా?రేవంత్ ఇకనైన ఆపండి. బ్రోకర్ల ఉంటే అరెస్ట్ చేయండి. డబ్బులు రికవరీ చేయు. కానీ పెదల జీవితాలతో ఆడుకోవద్దు. వీరి మీద నీ ప్రతాపం చూపవద్దు. ఇదేనా నీ ఇందిరమ్మ రాజ్యం. 2500 ఇవ్వలేదు.. డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వలేదు కానీ ఉన్న గూడు చెదరగొడుతున్నారు. పేదల జోలికి వస్తే మాడి మసి అవుతారు. కాంగ్రెస్ నాయకుల్లారా ఎవరి మీద కోపంతోనో ఈ పని చేయవద్దు. ఈ ప్రభుత్వం వెంటనే కూలగొట్టిన వారికి ఇళ్లు కట్టించి ఇవ్వాలి. ప్రభుత్వ భూములు పేదలకు దక్కాలి బ్రోకర్లకు

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మహిళా కార్యక్రమం



నూతనకల్, సెప్టెంబర్ 22, (తెలంగాణ పత్రిక)

నూతనకల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 17.9.2025 నుండి అక్టోబరు 2 వ తేదీ వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంయుక్తంగా నిర్వహిస్తున్న Swasth Nari Sashakt Parivar Abhiyaan (ఆరోగ్య మహిళ శక్తివంతమైన కుటుంబం అభియాన్) కార్యక్రమం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం : నూతనకల్లు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. డాక్టర్ లిఖిత్ మాట్లాడుతూ ప్రజా భాగస్వామ్యంతో మహిళలకు వైద్య ఆరోగ్య సేవలు అందించడం, ఆరోగ్య సేవలు సులభంగా అందేలా చేయడం, ఆరోగ్యకరమైన జీవనశైలి నిర్వహణ ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఈ కార్యక్రమం లో దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యతో బాధపడుతున్న వారిని, ENT,నేత్ర,రక్తపోటు,మధుమేహం, దంత, నోటి, రొమ్ము,గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ పరీక్షలు, గర్భిణీ స్త్రీలకు, రక్త హీనత, టీబీ, ప్రత్యేక నిపుణులతో పరీక్షలు, మాతా శిశు సంరక్షణ, స్థానికంగా లభించే పౌష్టికాహార తెలియపరచడం మొదలగు విషయాల గురించి ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ సేవలు ఆరోగ్య శాఖ, మాతా శిశు సంక్షేమ శాఖ ద్వారా లబ్ధి దారులకు అందే విధంగా చూడడం జరుగుతుందని తెలిపారు. తదుపరి స్పెషలిస్ట్ డాక్టర్ మానసవిన ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సామాజిక అరోగ్య అధికారి L. చరణ్, సూపర్ వైజర్ చిన్ని, శైలజ, SNఉషారాణి, పుష్ప,HA సీతారామ్ రెడ్డి, ఆనంద్ గౌడ్, HA లు సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంతర్రాష్ట్రదొంగలున్నారు... జర భద్రం-సీఐ హరికృష్ణ

-అనుమానాస్పదంగా కొత్త వ్యక్తులు సంచరించినచో 100కు డయల్ చేయండి

కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (సెప్టెంబర్22)



హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల పరిధిలో ఉన్న గ్రామాలలో అంతరాష్ట్ర దొంగలు, అనుమానిత వ్యక్తులు సంచరిస్తున్నారని సమాచారం కలదు. ఇట్టి వ్యక్తులు తాళం వేసి ఉన్న ఇండ్లు, ఒంటరిగా నివసిస్తున్న వృద్ధులను లక్ష్యంగా చేసుకొని దొంగతనాలకు పాల్పడుతున్నారాని సీఐ హరికృష్ణ అన్నారు. అయన మాట్లాడుతూ కమలాపూర్ మండలంలో ఏ గ్రామాలలోనైనా అనుమానస్పదంగా ఎవరైనా క్రొత్త వ్యక్తులు కనబడినట్లయితే వెంటనే 100 నెంబర్ కి ఫోన్ చేసి సమాచారం ఇచ్చి పోలీస్ వారికి సహకరించగలరాని అధేవిదంగా దసరా పండగ సందర్భంగా ఇంటికి తాళం వేసి వేరే ఊర్లకు వెళ్లేవారు తగు జాగ్రత్తలు తీసుకోగలరాని కమలాపూర్ మండల ప్రజలను హెచ్చరిస్తూ, తమవిజ్ఞప్తి తెలియజేశారు.

## పిడుగు దాటికి గురైన దేవాలయ శిఖరం

మామడ మండల్ రిపోర్టర్ సెప్టెంబర్ 22( తెలంగాణ పత్రిక)



నిర్మల్ జిల్లా మామడ మండలంలోని కొరిటికల్ గ్రామంలో సోమవారం ఘోర విపత్తు జరిగింది విషయం ఏమనగా ఉరుములు మెరుపులతో వర్షం కురిసిన సమయంలో ఆ కొరిటికల్ గ్రామంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం పై ఉన్న శిఖరం పై పిడుగు పడి ఆ యొక్క దేవాలయం పెద్ద ఎత్తున నష్టం కలిగింది అని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు అదేవిధంగా ఆ పిడుగు పడే సమయంలో ఆ దేవాలయంలో ఎవరు లేకపోవడం వలన భక్తులకు ఎలాంటి ప్రమాదం కలగలేదని ఆ గ్రామస్తులు తెలపడం జరిగింది.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ

కథలాపూర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 22



కథలాపూర్ మండలం భూషణ్ రావుపేట గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయులు బెజ్జంకి కరుణాకర్ తల్లి భాగ్యమ్మ ఇటీవల అనారోగ్యం తో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట సీనియర్ నాయకులు మామిడిపల్లి రవి, కిరణ్ రావు, భూమారెడ్డి, బాలు, జలంధర్, రమేష్ గౌడ్, సంతోష్ రెడ్డి,మహేందర్ రెడ్డి, సాగర్ రావు, మహేందర్, నర్సయ్య, గంగాధర్, రామాంజనేయులు, ముజీబ్, ప్రశాంత్, రాజేష్, సత్తార్ తదితరులు ఉన్నారు.

## బతుకమ్మ వేడుకలకు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు




ముధోల్:22సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

బతుకమ్మ వేడుకలు ఆర్భాటంగా జరగాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ముధోల్ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఈఓ అన్వర్ అలీ అన్నారు.సోమవారం బతుకమ్మ ఉత్సవాలను పురస్కరించుకుని నిమజ్జనం చేసే చెరువు వద్ద ముళ్ళ పొదలను తొలగించి చెరువు వద్ద మార్గాన్ని సరి చేయడం జరిగింది.గ్రామంలోని అన్ని వీధుల్లో స్వచ్ఛతలో భాగంగా రోడ్లపై చెత్త లేకుండా చెత్తబండిల్లో తరలించడం ,మురికి కాలువలను శుభ్రం చేయడం,నీటి కుళాయిలను శుభ్రం చేయడం,విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయడం నిరంతరంగా కొనసాగుతుందని ఈఓ పేర్కొన్నారు.ముఖ్యంగా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని గ్రామంలోని ప్రతి వీధిలో అన్ని ఏర్పాట్లు చేశామని వెల్లడించారు.ప్రతి దుర్గాదేవి మండపాన్ని పరిశీలించి గ్రామ పంచాయతీ తరపున సహకారాలు అందిస్తున్నామన్నారు.ఏమైనా సమస్యలుంటే గ్రామ పంచాయతీ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు విఠల్ తో పాటు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జున నగర్ లో 19వ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనారంభం

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 22 తెలంగాణ పత్రిక



రామచంద్రాపురం మల్లికార్జున నగర్ కాలనీలో దుర్గాభవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 19వ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. తొలి రోజు అమ్మవారు బాలా త్రిపురసుందరి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేక పూజలు, అలంకరణలతో అమ్మవారిని భక్తులు ఘనంగా ఆరాధించారు. అమ్మవారి ఆశీస్సులు పొందేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై మొక్కులు చెల్లించుకున్నారు.ం

## దసరా నవరాత్రుల సందర్భంగా విద్యుత్ కాంతులతో విరాజిల్లుతున్న రాజన్న క్షేత్రం

వేములవాడ, సెప్టెంబర్,22,తెలంగాణ పత్రిక.



దసరా నవరాత్రులు, బతుకమ్మ పండుగ సందర్భంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. ఆలయ ప్రాంగణాలు మొత్తం విద్యుత్ దీపాలతో అలంకరించబడి విరాజిల్లు తున్నాయి .భక్తులు ,ముఖ్యంగా బతుకమ్మ ఆడే మహిళల కు ఎటువంటి ఇబ్బందులు కలగకుం డా అన్ని సౌకర్యాలు ఆలయ అధికారులు పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో ఎల్. రమాదేవి సిబ్బందికి తగిన సూచనలు చేశారు.శ్రీ దేవి నవరాత్రోత్సవాలు 22.09.2025 సోమవారం నుండి 02.10.2025 గురువారం వరకు (11) రోజులు జరుగనున్నాయి. ఈ సందర్భంగా ఆలయ ఆర్జిత సేవలైన నిత్య కళ్యాణములు, మహా లింగార్చన, శ్రీ సత్యనారాయణ వ్రతములు, ఆకులపూజలు, పల్లకి సేవలు నిలిపివేయనున్నట్లు అధికారులు తెలిపారు.అభిషేకములు, అన్నపూజలు మాత్రం సమయానుకూలంగా నిర్వహించబడునని మరియు 01.10.2025 (మహర్నవమి): తెప్పోత్సవం.02.10.2025 (విజయ దశమి): అంబారి సేవ, శమీ పూజలు ఉన్నందున, ఈ రెండు రోజుల్లో పెద్ద సేవ టికెట్లు కూడా నిలిపివేయబడతాయని, భక్తులు గమనించగలరని ఆలయ అధికారులు విజ్ఞప్తి చేశారు.

## వేములవాడ లో అసాధారణంగా 4 కిలోల బరువున్న శిశువు సాధారణ ప్రసవం ద్వారా జన్మించింది.

-తులసి హాస్పిటల్ గైనకాలజిస్ట్ ఏ.అనిత..

వేములవాడ, సెప్టెంబర్,22,తెలంగాణ పత్రిక.



వేములవాడ పట్టణంలో నీ తులసి హాస్పిటల్ లో నమలిగుండుపల్లి గ్రామనికి చెందిన 25 ఏళ్ల నిహారిక మొదటి కాన్పులోనే నాలుగు కేజీల బాబుకు జన్మించిన శిశువు జననాన్ని 'అరుదైన కేసు'గా అభివర్ణించారు.శిశువు జన్మించిన తులసి హాస్పిటల్ గైనకాలజిస్ట్ డాక్టర్ ఏ.అనిత మాట్లాడుతూ, "సోనోగ్రఫీ తర్వాత, రేడియాలజిస్టులు శిశువు బరువుగా ఉందని నిర్ధారించారు. మేము నాలుగు కిలోలు ఉండవచ్చని భావించి సి-సెక్షన్ కోసం సిద్ధం చేసాము. అయితే, తరువాత మేము సాధారణ ప్రసవానికి నిర్ణయించుకున్నాము" అని తెలిపారు.

# మండలం లో ఎరువుల కొరతతో రైతుల ఇబ్బందులు

-నాలుగు నెలలైనా కొందరికి 1 ఎరువు బస్తా కూడా దక్కలేదు

వాంకిడి ,సెప్టెంబర్ 22 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండల కేంద్రంలోని గ్రోమర్ కేంద్రంలో రైతులు గత వారం రోజులుగా ఎరువుల కోసం తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ఖరీఫ్ సీజన్ ముగిసే దశకు వచ్చినప్పటికీ, ఇప్పటికీ రైతులకు అవసరమైన ఎరువులు అందకపోవడం గమనార్హం. వ్యవసాయ అధికారులు ఎరువులను సకాలంలో అందించడంలో పూర్తిగా విఫలమయ్యారని రైతులు విమర్శిస్తున్నారు.



సోమవారం ఉదయం 8 గంటల నుంచే రైతులు తమ చెప్పులను వరుసగా ఉంచి, గ్రోమర్ దుకాణం ఎదుట ఎరువుల కోసం గంటల తరబడి ఎదురు చూశారు. పత్తి పంట చేతికి వచ్చే సమయం లోకి వచ్చిందని, ఇంకా ఎరువులు దొరకకపోవడం రైతుల్లో ఆందోళనకు దారి తీసింది.

మౌలిక అవసరమైన ఎరువులు అందక పోవడంతో మండలంలోని రైతులు వ్యవసాయ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాలు కూడా సరైన చర్యలు తీసుకోకపోవడమే ఈ సమస్యకు ప్రధాన కారణమని రైతులు అభిప్రాయపడుతున్నారు. ఎరువుల కొరత కొనసాగుతుండటంతో, రైతులకు ఎదురవుతున్న పరిస్థితి మరింత కఠినంగా మారుతుందని స్పష్టమవుతోంది.

## డబుల్ బెడ్ రూమ్ బిల్లుల కోసం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేత

కోటగిరి తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 22.

కోటగిరి మండల కేంద్రంలో సోమవారం బిఆర్ఎస్ బిజెపి సిపిఐ పార్టీల నాయకులు డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు. అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. అధికారులకు ఎన్నిసార్లు వినతిపత్రం ఇచ్చిన స్పందించడం లేదని నిరసిస్తూ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.... డబుల్ బెడ్ రూమ్ బిల్లులను చెల్లించకుండా లబ్ధిదారులను అప్పుల ఊబిలోకి నెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు సంవత్సరాలుగా బిల్లులు లేక లబ్ధిదారులు దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారని ఎద్దేవ చేశారు..ఒకరి బిల్లులను మరొకరికి ఇచ్చి డబుల్ బెడ్ రూమ్ బిల్లులలో అవినీతికి పాల్పడ్డారని ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఓట్ల కోసం నాయకులు తమ అనుచరులకు డబుల్ బెడ్ రూమ్ బిల్లులను అందించారని ఇంటి నిర్మాణం చేపట్టుకున్న లబ్ధిదారులకు మాత్రం బిల్లులు



ఇవ్వలేదని మండిపడ్డారు.ఈ వ్యవహారంపై డబుల్ బెడ్ రూమ్ ఇంటి నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్ మాజీ ప్రజాప్రతినిధుల పాత్రపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.కొందరు ప్రజాప్రతినిధులు తమ పార్టీ అధికారంలో లేదని బిల్లుల కోసం వెళ్ళిన వారికి చెప్పడంపై నేతలు మండిపడ్డారు.ఈ నెలాఖరుకు హౌసింగ్ శాఖ అధికారి నాగేశ్వరరావు పదవి విరమణ చేయనున్నారని వెంటనే లబ్ధిదారులకు బిల్లులు ఇప్పించాలని డిమాండ్ చేశారు.కొందరు ప్రజాప్రతినిధులు 23 మందికి మాత్రమే బిల్లులు రావాల్సి ఉందని చెప్పడంపై అభ్యంతరాలు వ్యక్తం చేశారు. వారం రోజుల్లో డబుల్ బెడ్ రూమ్ బిల్లులు



చెల్లించకపోతే ప్రత్యక్ష ఆందోళనకు పార్టీలకు అతీతంగా అందరం సిద్ధమవుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు తెల్ల రవికుమార్ మోరే కిషన్ సిపిఐ మండల కార్యదర్శి విఠల్గౌడ్ బిజెపి మండల అధ్యక్షుడు వెముల నవీన్ బిజెపి మాజీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పుల్లెల మోహన్రావు టీఆర్ఎస్ నాయకులు సమీర్ కప్ప సంతోష్ తెల్ల చిన్న అరవింద్ శంకర్ గౌడ్ గంగా ప్రసాద్ గౌడ్ మామిడి నవీన్ మహేష్ రెడ్డి రుద్రంగి సందీప్ మేత్రి గంగాధర్ ఆకుల విటల్ పోతయ్య బిజెపి నాయకులు మామిడి శ్రీనివాస్ మామిడి సాయి సిపిఐ నాయకులు నల్ల గంగాధర్ గుడాల రాములు గోపాల్ డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## భద్రకాళి అమ్మవారిని,పద్మాక్షి అమ్మవారిని,రుద్రేశ్వర స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే,ఎంపీ



తెలంగాణ పత్రిక హనుమకొండ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 22

శరన్నవరాత్రి ఉత్సవాలను జ్యోతి వెలిగించి ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ,ఎంపీ కడియం కావ్య. దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి కడియం కావ్య వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి కుటుంబ సమేతంగా భద్రకాళి



అమ్మవారిని,వేయి స్తంభాల రుద్రేశ్వర స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా ఆలయాల్లో జ్యోతి వెలిగించి అమ్మవారి నవరాత్రి ఉత్సవాలను అధికారికంగా ప్రారంభించారు.వేయి స్తంభాల దేవాలయంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దేవి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారి దర్శనానికి భక్తులు ఎటువంటి



ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశామని,నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారి కృప కటాక్షాలు ప్రజలందరికీ ఉండాలని కోరుకున్నారు .తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమ్మవారి ఉత్సవాలకు ఉచిత విద్యుత్తు సరఫరా చేస్తుందని, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గతంలో లేని విధంగా దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు.ఈ వేడుకల్లో ఆయా డివిజన్ ల ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు,భక్తులు,అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా డిసిసి అధ్యక్షుని జన్మదిన వేడుకలు

సెప్టెంబర్,22,తెలంగాణ పత్రిక.

వాంకిడి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, డిసిసి అధ్యక్షులు కొక్కిరాల విశ్వప్రసాద్ రావు జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుర్నులే నారాయణ కేక్ కట్ చేసి, ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, మన జిల్లా డిసిసి అధ్యక్షులు కొక్కిరాల విశ్వప్రసాద్ రావు గారు కోటి కాంతుల




చిరునవ్వులతో భగవంతుడు ఆయనకు నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలు ఇవ్వాలని,ఆయన జీవితంలో ఆనందం, విజయం, మంచి ఆరోగ్యం మరియు భవిష్యత్తులో మరిన్ని విజయాలు కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో వాంకిడి మండల మాజీ సింగిల్ విండో చైర్మన్ మండోకర్ దాదాజీ, వాంకిడి పట్టణ అధ్యక్షులు మండోకర్ అనిల్, ఓబీసీ సెల్ అధ్యక్షులు జబోరె గణేష్, మాజీ ఉప సర్పంచ్ సెల్వట్కర్ పెంటు, నియోజకవర్గం యూత్ మాజీ అధ్యక్షులు దుర్గం జీవన్, సీనియర్ నాయకులు ఖొబ్రగడె విలాస్, అలాగే మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గాయత్రీ లో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

పెద్దపల్లి,నియోజకవర్గం సెప్టెంబర్ 22 (తెలంగాణ పత్రిక)

పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని గాయత్రి విద్యానికేతన్ లో సోమవారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లె0కి శ్రీనివాస్ అన్నారు.ఆరోగ్య పరిరక్షణపై ప్రతి ఒక్కరు శ్రద్ధ తీసుకోవాలని,విధి నిర్వహణలో మానసిక ఒత్తిడికి గురయ్యే ప్రమాదం ఉందని ప్రతి ఒక్కరూ తరచూ పరీక్షలు చేయించుకోవాలన్నారు.ఈ వైద్య శిబిరంలో ఫార్చ్యూన్ మెడికేర్ ఆసుపత్రి వారిచే గుండె సంబంధిత పరీక్షలైన 2డి ఎకో, ఈసీజీతో పాటు బీపీ,షుగర్ కు సంబంధించిన పరీక్షలను గుండె వైద్య



నిపుణులు,జనరల్ మెడిసిన్ డాక్టర్ లు నిర్వహించారు.విరాజ్ ఆసుపత్రి, పెద్దపల్లి వారిచే ఉచిత దంత పరీక్షలు,విద్యార్థినీ విద్యార్థులకు మహిళా డాక్టర్ చే పరీక్షలు,రత్ మాక్స్ విజన్ వారిచే కంప్యూటర్ తో కంటి పరీక్షలు నిర్వహించారు.ఈ ఉచిత వైద్య శిబిరానికి సుమారుగా 350 మంది హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో కరెస్పాండంట్



రజినీ దేవి,పూదరి దత్తాగౌడ్,డా.రాజ్ కుమార్, డా.విష్ణు చంద్రిక,ఫార్చ్యూన్ మెడికేర్ ఆసుపత్రి ప్రతినిధి గజవెల్లి గణేష్, ప్రిన్సిపాల్ విజయ్ పాల్గొన్నారు.

# వేములవాడ రాజన్న ఆలయంలో ప్రభుత్వ విప్ ప్రత్యేక పూజలు



**వేములవాడ, సెప్టెంబర్,22, తెలంగాణ పత్రిక.**

వేములవాడలోని శ్రీ పార్వతి రాజరాజేశ్వరి దేవస్థానంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సోమవారం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన ప్రభుత్వ విప్ కు అర్చకులు, వేద పండితులు స్వాగతం పలికారు. అనంతరం కళ్యాణ మండపంలో వేద పండితులు, ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందజేశారు. ఆలయ ప్రోటోకాల్ ఏఈఓ జి. అశోక్ కుమార్, పర్యవేక్షకులు జి. శ్రీనివాస్ శర్మలు ప్రభుత్వ విప్ కు శేష వస్త్రం కప్పి, లడ్డూ ప్రసాదం అందజేశారు.నవరాత్రి ఉత్సవాల మొదటి రోజు అమ్మవారు శ్రీ శైలపుత్రి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ మాట్లాడుతు వేములవాడ రాజన్న సన్నిధిలో దేవి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా బతుకమ్మ పండుగ కూడా భక్తి శ్రద్ధలతో జరుగుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వేములవాడ రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నాం. 47 కోట్లతో రోడ్డు విస్తరణ, 76 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. శృంగేరి జగద్గురు స్వామివారి సలహా మేరకు అభివృద్ధి పనులు కొనసాగిస్తున్నాం. త్వరలో స్వామివారి విజయ యాత్రలో వేములవాడ రాజన్న సన్నిధికి రావాల్సిందిగా ఆహ్వానించాం. ప్రజలందరికీ దేవి నవరాత్రి, బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను." అని పేర్కొన్నారు.

# దళితుల స్మశానా వాటిక అన్యక్రాంతంనికి గురికాకుండా చూడాలి

**-662 సర్వేనెంబర్ లో స్మశాన వాటిక పై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలి.**
**-తప్పుడు రిజిస్ట్రేషన్ సాదా బైనామ రద్దు చేయాలి.**
**-తప్పుడు పద్ధతిలో రికార్డ్ చేయించుకున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.**
**-ప్రజావాణిలో జిల్లా రెవెన్యూ అధికారి ని విన్నవించుకున్న దళిత ఎస్సీ కాలనీ బాధితులు.**



**నర్సంపేట సెప్టెంబర్ 22 తెలంగాణ పత్రిక**

వరంగల్ జిల్లా కలెక్టరేట్లో ప్రజావాణి కార్యాక్రమములో భాగంఘా జిల్లా రెవెన్యూ అధికారికి వినతి పత్రం అందజేసిన తిమ్మంపేట ఎస్సీ కాలనీ బాధితులు దళితుల స్మశానా వాటిక అన్యాక్రాంతం కాకుండా అధికారులు కాపాడాలి జిల్లా కలెక్టర్ కి రెవెన్యూ కలెక్టర్ కి విన్నవించుకుంటున్నాం, దుగ్గొండి మండలం, తిమ్మంపేట గ్రామంలోని 662 సర్వే నంబరులో ఉన్న స్మశాన వాటికను కాపాడి, తప్పుగా జరిగిన సర్వే రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయవలెనని వినతి. మహోదయులకు,మేము వరంగల్ జిల్లా, దుగ్గొండ మండలం, తిమ్మంపేట గ్రామ ప్రజలు. మా గ్రామంలో తరతరాలుగా ఉపయోగిస్తున్న 662 సర్వే నంబరులోని స్మశాన వాటిక మా సమాజానికి అత్యంత ప్రాధాన్యత కలిగిన స్థలం. కానీ ఇటీవలి కాలంలో ప్రస్తుత పాలక నేతల ప్రభావంతో అధికార ఆహాముతో ఈ సర్వేను తప్పుగా చూపించి, సాదాబైనామాల ద్వారా ఇతరుల పేర్లలో రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది.ఇది మాకు చాలా బాధాకరం. ఎందుకంటే స్మశాన వాటిక అనేది కేవలం భూమి కాదు, మా పూర్వీకుల జ్ఞాపకాలు, మన సమాజానికి ఆత్మగౌరవం, భవిష్యత్ తరాల కోసం అవసరమైన పవిత్ర స్థలం. దానిని ఎవరి వ్యక్తిగత స్వార్థం కోసం రాయడం దారుణమైన అన్యాయం.మేము పేదవాళ్లం, రోజూ కూలి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాము. మా జీవనంలో ఒకే ఒక్క ఆస్తి అంటే మన పూర్వీకుల సమాధులే. ఆ స్మశానాన్ని కూడా లాక్కోవాలనుకోవడం మా మనసును ముక్కలుగా చేసింది. మా పిల్లలు రేపు "మన పూర్వీకులు ఉన్న చోటే ఇప్పుడు ఎవరైనా భూమి చేసుకున్నారు" అని చెప్పుకోవాల్సి వస్తే అది మా సమాజానికి మరణ శిక్ష వంటిది.అందువల్ల మేము కలెక్టర్ ని ఆత్మీయంగా వేడుకుంటున్నాము. దుగ్గొండ మండలం, తిమ్మంపేట గ్రామంలోని 662 సర్వే నంబరులోని స్మశాన వాటికపై పూర్తి స్థాయి విచారణ చేయాలి. తప్పుగా జరిగిన సర్వే, రిజిస్ట్రేషన్ సదభైనామాలను రద్దు చేయాలి. స్మశాన వాటికను అధికారిక రికార్డుల్లో రక్షిత స్థలంగా చూపించి, ఎవరూ దానిపై హక్కు చెప్పకుండా చర్యలు తీసుకోవాలి. 4.తప్పుడు పద్ధతిలో రికార్డ్ చేయించుకుంటున్న కొలిపాక భాస్కర్ తండ్రి కొమురయ్య, కొక్కుల బిక్షపతి తండ్రి యాకయ్య అను వెక్తులపై చట్టరీత్యా చెర్యలు తీసుకోవాలి.మేము న్యాయం కోసం మీ ద్వారానే ఆశలు పెట్టుకున్నాము. మా సమాజపు కన్నీరు తుడిచి, పూర్వీకుల గౌరవాన్ని కాపాడి, భవిష్యత్ తరాలకు స్మశానాన్ని సురక్షితంగా ఉంచాలని మనవి.ఎస్సీ కాలనీ వాసులముతిమ్మంపేట గ్రామం దుగ్గొండి మండలం, వరంగల్ జిల్లా

# సంజీవ్ కుమార్ కు 32 వేల 500 రూపాయలు ఆర్థిక సాయం అందజేత

**-సామాజిక సేవకుడు సితాలే రమేష్ ఆధ్వర్యంలో...**



**కోటగిరి తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 22**

కోటగిరి మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన రేని సంజీవ్ కుమార్ కస్తూరిబా గాంధీ పాఠశాల ముందు ప్రధాన రహదారిపై గుంతలో ద్విచక్ర వాహనంపై పడి తలకు బలమైన గాయం కావడంతో నిజామాబాద్ లోని వెల్ నెస్ ప్రవేట్ ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్నారు. రేని సంజు కుమార్ కు ఇద్దరు కుమారులు, తల్లి తండ్రి ఉన్నారు. పేద కుటుంబానికి చెందినవారు కావడంతో ఆసుపత్రి నందు ఖర్చులు భరించని స్థితిలో వారి కుటుంబం ఉండడంతో కొత్తపల్లి మాజీ సర్పంచ్ పుప్పల జయశ్రీ సైదయ్య, కోటగిరికి చెందిన లోకల్ ఛానల్ రిపోర్టర్ గైక్వాడ్ రాము సమాచారం ఇవ్వడంతో పోతంగల్ మండల కేంద్రానికి చెందిన సామాజిక సేవకుడు సీతాలే రమేష్ ఫోన్ స్టేటస్ లో రేణి సంజీవ్ కుమార్ వివరాలను పొందుపరచడంతో ఆయనకు ఫోన్ స్టేటస్ ద్వారా వచ్చిన రూపాయలను సంజీవ్ కుమార్ తల్లిదండ్రులకు నిజామాబాద్ ఆసుపత్రి నందు 32, వేల 500 రూపాయలను అందజేశారు. సీతాలే రమేష్ ఫోన్ స్టేటస్ చూసి డబ్బులు పంపిన వారందరికీ , ఆయన మిత్రులందరికీ కొత్తపల్లి గ్రామం తరపున వారి కుటుంబం సభ్యుల తరఫున ప్రత్యేక కృతజ్ఞత ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. సంజీవ్ కుమార్ కుటుంబానికి సహాయాన్ని అందించిన వారందరికీ సామాజిక సేవకుడు సితాలే రమేష్ మేలును ఏనాటికి మర్చిపోలేమన్నారు. వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సితాలే రమేష్ తో పాటు మేత్రీ కిరణ్ నిజామాబాద్ బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులు భరద్వాజ్ మెడికల్ రిప్రజెంటివ్ శ్రీకాంత్ లక్ష్మీకాంత్ గంగా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డిపల్లి గ్రామపంచాయతీ ని ముట్టడి చేసిన పింఛన్ దారులు..




**వీణవంక ప్రతినిధి, సెప్టెంబర్ 22 ( తెలంగాణ పత్రిక).**

వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామ పంచాయతీ ముందు పెన్షన్ల పెంపు కై పెన్షనర్లు మహ ధర్నాను నిర్వహించారు.పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సోమవారం గ్రామపంచాయతీ ముందు మహాధర్నా కార్యక్రమం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ కు వృద్ధులు వితంతువులు వికలాంగులు ఒంటరి బీడీ చేనేత గీత కార్మికులు పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం పెన్షన్లు పెంచుతానని ఎన్నికల ముందు వాగ్దానం చేసి 22 నెలలు గడుస్తున్న వృద్ధులు, వితంతులు,వికలాంగులు, గీతా, చేనేత,బీడీ కార్మికులు, డయాలసిస్, క్యాన్సర్, హెచ్ఐవి పేషెంట్లకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోకుండా దాటవేయడం సబబు కాదని వారు ఇచ్చిన మాటను తక్షణమే నిలబెట్టుకోవాలని లేనియెడల రాబోయే పంచాయతీ ఎంపిటిసి జెడ్పిటిసి ఎలక్షన్లలో తగిన బుద్ధి చెప్పి తీరుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రెటరీ రామగిరి హరీష్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలోశ్రీ సాయి వికలాంగుల సేవా కేంద్రం అధ్యక్షులు పైడిమల్ల శ్రీనివాస్ గౌడ్, హుజురాబాద్ నియోజకవర్గ విహెచ్పిఎస్ ఇంచార్జ్ వడ్డేపల్లి రమేష్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అంబాల మధున్నయ్య, గట్టు సాయి తేజ,ఎండి షాహిద్, గుంటి శంకరయ్య, కాంతాల రాజిరెడ్డి, మాద సుధాకర్ రెడ్డి, కట్ట సదానందం,గాండ్ల శేఖరయ్య,గట్టు సమ్మయ్య,ఏలువాక దశరథం, అంబాల నాగయ్య,అంబాల సదయ్య,వడ్డేపల్లి తేజస్విని తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయితీ అధికారుల నిర్లక్ష్య వైఖరి తోనే విష జ్వరాలు ప్రబలు తున్నాయి

**వాంకిడి, సెప్టెంబర్ 22 (తెలంగాణ పత్రిక):-**

వాంకిడి గ్రామపంచాయతీ పరిధిలో వర్ష కాలం మొదలు అయినప్పటి నుండి నాలుగు నెలలుగా ఒక్కసారి కూడా మచ్చిక మందు పిచికారీ (ఫాగింగ్) జరగ లేదు.దాంతో కాలనీల్లో దోమలు సంఖ్య విపరీతంగా పెరిగి జనాల పై దండయాత్ర చేస్తున్నాయి.దాంతో దోమల వల్ల ప్రజలు డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులకు గురయ్యే ప్రమాదం ఉందని కెవిపిస్ ప్రధాన కార్యదర్శి దుర్గం దినకర్ ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతి నెల ఫాగింగ్ చేయాల్సిన అవసరం ఉన్నప్పటికీ, నాలుగు నెలల్లో ఒక్కసారి కూడా చేయలేదు.పంచాయతీ ఈ విషయంలో



నిర్లక్ష్యం చూపుతోంది.గ్రామ ప్రజలు ఈ పరిస్థితిని గమనించి, పంచాయతీ అధికారులను పలుమార్లు కార్యదర్శి కి ,అధికారులకు చెప్పిన పంచాయితీ కార్యదర్శి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల ప్రజల్లో ఆందోళన



నెలకొందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్య సిబ్బంది, స్థానిక మాజీ ప్రజా ప్రతినిధులు ఈ విషయంలో జోక్యం చేసుకొని వెంటనే చర్యలు తీసుకోవాలి.దోమలు పెరగకుండా తగిన విధంగా ఫాగింగ్ చేయాలని దినకర్ డిమాండ్ చేశారు.

# వేములవాడ రాజన్న ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభం




**వేములవాడ, సెప్టెంబర్,22, తెలంగాణ పత్రిక.**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం భక్తి శ్రద్ధలతో ఆరంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయంలో పుణ్యావచనంతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అమ్మవారు శైలపుత్రి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి అభిషేకం, సతీసమేత పూజ, పరివార దేవతలకు అభిషేకాలు, గాయత్రి హవనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. అంతేకాకుండా, సుహాసిని పూజ, గ్రామసేవలు కూడా ప్రారంభమయ్యాయి. భక్తులు ఆలయానికి తరలివచ్చి అమ్మవారి దర్శనం చేసుకున్నారు. ఆలయ ప్రాంగణం భక్తిమయ వాతావరణంతో కళకళలాడింది.

# నవరత్రులు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

**-జంపన ప్రతాప్**



**సికింద్రాబాద్/కంటోన్మెంట్ సెప్టెంబర్22 తెలంగాణ పత్రిక :**

దసరా శరన్నవరాత్రులు ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ అన్నారు. శరన్నవరాత్రి మహోత్సవం పురస్కరించుకుని న్యూ బోయినపల్లి బాపూజీనగర్ లోని శ్రీ దేవి నల్లపోచమ్మ,కడక్ పుర లోని సిద్ధిదాత్రి ఆలయంలో ఈ రోజు జంపన ప్రతాప్ తమ కుటుంబ సభ్యులతో పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయాల అర్చకులు తీర్థప్రసాదం అందజేసి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ ఆలయాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలనీ జంపన సూచించారు..

# సుప్రీంకోర్టు జస్టిస్ ను అవమానించిన లాయర్లను అరెస్ట్ చేయాలి

**- డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి. శంకర్ డిమాండ్**



**సెప్టెంబర్22 తెలంగాణ పత్రిక :**

ఇటీవల భారతదేశం అత్యూన్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి పై అసభ్య పదజాలంతో, (శూనకాలు) కులం పేరుతో అనుచిత వ్యాఖ్యలను చేసిన న్యాయవాదులను అరెస్టు చేసి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, బిఎన్ఎస్ కేసులు తక్షణమే నమోదు చేసి కఠినంగా శిక్షించాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి. శంకర్ డిమాండ్ చేశారు. సోమవారం సిద్దిపేట అంబేద్కర్ సర్కిల్ వద్ద డిబిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెట్ల శంకర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు దుబాషి సంజివ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు భీమ్ శేఖర్ లతో కలిసి మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ లు ఏ స్థాయిలో ఉన్నా స్వాతంత్రం వచ్చి 78 ఏళ్లు గడుస్తున్న ఇంకా కులం వెంటాడుతూనే ఉందని, దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై ఇలాంటి అవమానకర వ్యాఖ్యలను సిద్దిపేట జిల్లా అడ్వకేట్ ఫ్రెండ్స్ వాట్సాప్ గ్రూప్లో కులం పేరుతో దూషించడం వారి అహంకారానికి నిదర్శనమన్నారు. న్యాయమూర్తుల పట్ల గౌరవంగా వుండాల్సిన న్యాయవాదులే అనుచిత వ్యాఖ్యలు చేయడం సభ్యసమాజం తలదించుకునే సంఘటన అని అన్నారు. ఇద్దరు న్యాయవాదులను వెంటనే అరెస్ట్ చెయకపొతే డిబిఎఫ్ పక్షాన దేశవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

## చిమ్మని చీకట్లో బతుకమ్మ ఎలా ఆడుకోమంటారు

-పంచాయతీ కార్యదర్శి గారు




గొల్లపల్లి సెప్టెంబర్ 22తెలంగాణ పత్రిక

గొల్లపల్లి మండలం కేంద్రంలో బస్టాండ్ లో కొద్ది రోజుల క్రితం స్ట్రీట్ లైట్ చెడిపోయినప్పటికీ పట్టించుకునే నాధుడు కరువయ్యారు గ్రామ ప్రజలు వ్యాపారస్తులు పాదాచారులు విమర్శిస్తున్నారు ఈ విషయంపై సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చిన పట్టించుకునే నాధుడే కరువయ్యారు బతుకమ్మ దుర్గా నవరాత్రులు దసరా పండుగ ఉన్నప్పటికీ వీధులలో రాత్రి సమయంలో లైట్లు లేకుండా చిమ్మును చీకటి గా తయారయింది అసలే వర్షాకాలం పాములు తేళ్లు ఎక్కువగా తిరుగుతుంటాయి ఇప్పటికైనా సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శి దృష్టి సారించి వీధిలైట్లు ఏర్పాటు చేయాలని అమ్మ దీక్షాపరులు బతుకమ్మ ఆడే మహిళలు వేడుకుంటున్నారు

## గెలిచిన నాటి నుంచి ప్రజల్లోనే ఉన్నాం ఒకే రోజు సుమారు1,70 కోట్ల విలువైన చెక్కులను పంపిణీ కార్యక్రమం




తెలంగాణ పత్రిక హనుమకొండ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 22

ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి రాష్ట్ర ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న కూడా సంక్షేమ పథకాలు ఎలాంటి జాప్యం లేదు ఈ సందర్భంగా135 మంది లబ్ధిదారులకు రూ 1,3515,600 విలువైన కళ్యాణి లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ మరియు128 మంది లబ్ధిదారులకు రూ 43,28,000 విలువైన సీఎం ఆర్ ఎఫ్ ఇందిరమ్మ ఇల్లు 262 మందికి మంజూర్ చేశారు. అర్హులైన లబ్ధిదారులకు మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, లబ్ధిదారులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు




దేవరుప్పుల, సెప్టెంబర్ 22 (తెలంగాణ పత్రిక):

దేవరుప్పుల మండల కేంద్రంలోని శ్రీ చండీ పరమేశ్వరి పీఠం ఆధ్వర్యంలో శ్రీ వాసవి సాయి సంతోషిమాత దేవాలయంలో చండీ పరమేశ్వరి పీఠ వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ అవసరాల ప్రసాద్ శర్మ సిద్ధాంతి ఆధ్వర్యంలో సోమవారం దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. మొదటి రోజు సోమవారం నాడు చండీ అమ్మవారిని దుర్గామాత అలంకరణలోను, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని బాలా త్రిపుర సుందరి అవతారంలోనూ అలంకరించారు. అదేవిధంగా నిత్య మహావిద్యాయాగాలతోనూ అవతారం మూలమంత్ర హోమాలతోనూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతేకాకుండా అమ్మవారి అన్న ప్రసాద సేవ పేరుతో సుమారు 300 మందికి అమ్మవారి అన్న ప్రసాద వితరణ జరిగింది.

## ఘనంగా దుర్గామాత విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు..

వీణవంక ప్రతినిధి, సెప్టెంబర్ 22( తెలంగాణ పత్రిక).



వీణవంక మండల పరిధి గ్రామాలలో సోమవారం దుర్గామాత ప్రతిష్టాపన ఉత్సవాలను ఘనంగా మొదలయ్యాయి. దుర్గామాత విగ్రహానికి స్వాగతం పలుకుతూ, డప్పు చప్పులతో , డీజే పాటలతో ఊరేగింపులు చేస్తూ, మహిళలు మంగళహారతులతో, దుర్గామాతకు అడ్డంగా నీటిని ఆరగిస్తూ, అమ్మవారికి కొబ్బరికాయలు కొడుతూ, వేద పండితుల ఆధ్వర్యంలో దుర్గామాత విగ్రహాలను ప్రతిష్టాపన చేశారు. గ్రామాలలో ఆధ్యాత్మిక భావాలను వెల్లి విరిసే,దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు చేశారు. ఒకవైపు బతుకమ్మ, మరోవైపు దుర్గ మాత ఉత్సవాలతో పల్లెల్లో పండుగ వాతావరణం నెలకొంది. భక్తులు దుర్గామాతను స్మరిస్తూ, భవాని మాల ధారణ చేయడం జరిగింది. తొమ్మిది రోజులు గ్రామ గ్రామాన అమ్మవార్ల ప్రతిరూపాలుగా దుర్గామాతను కొలుస్తూ, సకల కార్యాలు, విఘ్నాలు లేకుండా, విజయాలు సాధించాలని, కుటుంబ సమేతంగా, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, భక్తిశ్రద్ధలతో టెంకాయలు కొడుతూ,నిమ్మకాయ దండలు, పూలదండలు వేస్తూ, దుర్గామాతను వేడుకున్నారు.

# పామాయిల్ కర్మాగారంతో రైతుల జీవితాల్లో గుణాత్మకమైన మార్పు





-ఈ ఫ్యాక్టరీ రావడానికి కష్టపడింది బీఆర్ఎస్ పార్టీ..
-విత్తనం నాటింది బీ ఆర్ ఎస్... ఆ పండ్లను తినడానికి బయలుదేరింది కాంగ్రెస్.
-కాళేశ్వరం ప్రాజెక్టుతో తేమ శాతం పెరిగి పామాయిల్ సాగుకు అనుకూలం
-మళ్లీ కెసిఆర్ ప్రభుత్వం వస్తుంది
-ప్రతి జిల్లాకు పామాయిల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తారు
- మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు

నంగునూరు, సెప్టెంబరు 22(తెలంగాణ పత్రిక):

వేలాదిమంది రైతుల జీవితంలో ఆయిల్ పామ్ కర్మాగారం గుణాత్మకమైన మార్పు తీసుకువచ్చి, దశ దిశను మారుస్తుందని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు పేర్కొన్నారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట గ్రామంలో నూతనంగా నిర్మించిన పామాయిల్ కర్మాగారం ట్రయల్ రన్ విజయవంతమైన నేపథ్యంలో సోమవారం కర్మాగారాన్ని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు, ఎమ్మెల్యేలు కొత్త ప్రభాకర్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీలు యాదవ రెడ్డి, దేశపతి శ్రీనివాస్, బీ ఆర్ ఎస్ పార్టీ నేతలతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ పామ్ ఆయిల్ కర్మాగారం కల సాకారం కావడం గొప్ప విజయమని అన్నారు. ఈ ప్లాంట్ సాకారం కావడం ఆనందంగా ఉందని అన్నారు. అందరి దృష్టిలో ఇది కర్మాగారం అయితే ఈ ప్రాంత రైతుల దృష్టిలో ఇది ఒక భావోద్వేగమని చెప్పారు. తాను 2004లో కొత్తగా ఎమ్మెల్యే అయినప్పుడు నా పక్క పొలం రైతు బోరు వేస్తున్నాడు,దీన్నీ ఆపాలని కోరుతూ ఒక రైతు నంగునూరు నర్మెట నుండి ఒక ఫోన్ చేశాడని గుర్తు చేసుకున్నారు. ఆ సమయంలో ఈ ప్రాంతము కరువు ప్రాంతంగా ఉండేదని చెప్పారు. కరువు ప్రాంతాలుగా ప్రకటించిన చోట తాహశీల్దార్ అనుమతి తీసుకొని బోర్ వేయాల్సి ఉంటుందన్నారు. ఎవరైనా బోర్ వేస్తే కలెక్టర్ కు ఫిర్యాదు చేసి ఆపించిన రోజులు ఉండేవన్నారు. బీఆర్ఎస్ పాలనలో చేపట్టిన సాగునీటి ప్రాజెక్టుల వల్ల తెలంగాణలో సాగు నీటికి ఇబ్బందులు తొలగి పోయాయని చెప్పారు. కేసీఆర్ చేపట్టిన సాగునీటి ప్రాజెక్టులైన కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి, సీతారామ, దిండి ఎత్తిపోతల పథకాలు, మిషన్ కాకతీయ పథకం కింద చెరువుల పునరుద్ధరణ, చెక్ డ్యాంల నిర్మాణం వల్ల భూగర్భ జలాలు ఆరు మీటర్లు పెరిగి రాష్ట్రం సస్యశ్యామలంగా మారిందన్నారు. సత్తుపల్లి అశ్వారావుపేట, సముద్ర తీరానికి 100 కిలోమీటర్ల దూరంలో ఉంటాయని చెప్పారు. దీని వల్ల గాలిలో తేమ శాతం సరిపోయేంత ఉండడం వల్ల అక్కడ మాత్రమే పామాయిల్ పండేదన్నారు. ఖమ్మం జిల్లా పర్యటనకు పోయినప్పుడు అక్కడ పామాయిల్ రైతులను చూసి ఆశ్చర్య పోయానని చెప్పారు. పామాయిల్ తోటలకు కోతుల బాధ లేదు. చీడ పట్టే బాధ లేదు. ఒక్కసారి పెడితే 30 ఏళ్ల వరకు నెలనెలా జీతం పడినట్టు ఆదాయం వస్తోందని అక్కడి రైతులు తెలిపారని చెప్పారు. సిద్ధిపేటకు పామాయిల్ పంట తీసుకొద్దామని ప్రయత్నం చేసిన తొలినాళ్లలో ఇక్కడ ఆయిల్ ఫామ్ సాగు సాధ్యం కాదన్నారని చెప్పారు. , ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయిల్ రీసెర్చ్(ఐఐఓఆర్) వారు చెప్పితే తప్ప ఇక్కడ పామాయిల్ సాగు చేయలేమని అధికారులు చెప్పారన్నారు. గాలిలో తేమ శాతం తక్కువగా ఉందని, ఇక్కడ పామాయిల్ సాగు జరగదు అని తేల్చి చెప్పారని గుర్తు చేసుకున్నారు. కేసీఆర్ చేపట్టిన ప్రాజెక్టుల వల్ల తెలంగాణ ప్రాంతమంతా పామాయిల్ పంట సాగుకు అనుకూలంగా మారిందని అ న్నారు. 2019లో అనంతగిరి, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్ తోపాటు చెరువులు, చెక్ డ్యాంల్లో నీళ్లు నింపినట్లు తెలిపారు. ఐ ఐ ఓ ఆర్ 2021లో పరిశోధన చేసి గాలిలో తేమ శాతం పెరిగిందని ఇక్కడ పామాయిల్ సాగు చేసుకోవచ్చు అని ప్రకటించిందన్నారు. కేసీఆర్ కలల ప్రాజెక్టు కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల ఈ ప్రాంతంలో ఆయిల్ ఫాం సాగు అవుతొందన్నారు. రైతుల జీవితాల్లో వెలుగులు రావడానికి, బోరు బండ్లు మాయం కావడానికి కారణం కాళేశ్వరం ప్రాజెక్టు అని చెప్పారు. చిన్నకోడూరు మండలంలో కంప్యూటర్ సైన్స్ చదివిన వ్యక్తి నెలకు రూ.60 వేల వేతనం వచ్చే ఐటీ ఉద్యోగం వదిలి పామ్ ఆయిల్ సాగు చేస్తున్నారని చెప్పారు. ఆయన మంచి ఆదాయం ఉంది అని సంతోషం వ్యక్తం చేశాడన్నారు. వరి పండుతుంది కానీ ఎకరానికి 30,000 కంటే ఎక్కువ మిగలదని చెప్పారు. దీనికి తోడు ప్రస్తుతం రేవంత్ రెడ్డి పుణ్యమాని ఎరువులు దొరకక వరి సాగు కష్టంగా మారిందన్నారు. ఆయిల్ ఫామ్ సాగు లాభసాటిగా మారి రైతుకు ప్రతినెల జీతం పడ్డట్టు ఆదాయం వస్తుందని చెప్పారు. 2022 జూన్ 5 వ తేదీన నంగునూరు మండలం రామచంద్రాపూర్ లో మడప ఎల్లారెడ్డి అనే రైతు పొలంలో మొదటి పామాయిల్ మొక్క నాటానని తెలిపారు. ఒక్కొక్క రైతును గుర్తించి ఒక్కొక్క ఎకరం పెట్టించి ఈరోజు కర్మాగారం ప్రారంభించుకునే దశకు వచ్చామన్నారు. ఈ ప్రాంత రైతుల కల నెరవేరిందని భావోద్వేగానికి గురయ్యారు. చుట్టుపక్కల ఐదు జిల్లాల రైతులకు ఈ కర్మాగారం వర ప్రదాయని కాబోతున్నదన్నారు.

### విత్తనం నాటింది బీ ఆర్ ఎస్..ఫలాలు తింటున్నది కాంగ్రెస్...

సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట లో పామ్ ఆయిల్ తోటలతో విత్తనం నాటడంతో పాటు కర్మాగారానికి పునాది వేసింది బీఆర్ఎస్...అయితే ఫలాలు తినడానికి మాత్రం కాంగ్రెస్ వాళ్లు బయలుదేరారని చెప్పారు. ఈ కర్మాగారం రావడం వెనుక కష్టం ఎవరిది? తంటాలు పడింది ఎవరు? చెమట చుక్కలు చిందించింది ఎవరు అనేది ప్రజలకు తెలుసునని అన్నారు. బీ ఆర్ ఎస్ హయాంలో 2022 ఏప్రిల్ నెలలో ఆనాటి వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి చేతుల మీదుగా ఈ కర్మాగారానికి శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. పామాయిల్ కు పుట్టినిల్లు మలేషియా అనీ అక్కడి టెక్నాలజీ బాగుందని భావించి ఆ టెక్నాలజీతో ఇక్కడ కర్మాగారాన్ని నిర్మించినట్లు తెలిపారు. భారతదేశంలో ఏ పామ్ ఆయిల్ ఫ్యాక్టరీలో అయినా వంద టన్నుల గెలలు పంపితే 19 టన్నుల ఆయిల్ మాత్రమే వస్తుందన్నారు. నర్మెటలో నిర్మించిన ఫ్యాక్టరీలో 100 టన్నుల గెలల నుంచి 20 టన్నుల పామాయిల్ వస్తుందని తెలిపారు. ఈ లాభాలు రైతుకే వస్తాయన్నారు. గోద్రెజ్, నవ భారత్, పతంజలి కంపెనీ వాళ్ళు వచ్చి ఈ టెక్నాలజీని చూసి పోతున్నారని చెప్పారు. తాము పడ్డ కష్టానికి ఫలితం వచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు. ఫ్యాక్టరీ నిర్మాణంలో ఏమాత్రం కష్టపడని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం రిబ్బను కత్తిరించడానికి కత్తెర జేబులో పెట్టుకొని బయలుదేరాడని ఎద్దేవా చేశారు. ప్రతి జిల్లాకు ఒక పామాయిల్ ఫ్యాక్టరీ పెట్టాలని కే సీ ఆర్ ఆలోచించారని చెప్పారు. పది లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు కోసం ప్రణాళికలు కూడా సిద్ధం చేశారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో నిలిచి పోయిందన్నారు. మళ్ళీ కేసీఆర్ వస్తారని, జిల్లాకు ఒక పామాయిల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తారని పేర్కొన్నారు. వరి, మొక్కజొన్న పంటల్లో రూ.60 వేల నుంచి రూ.70 వేల కంటే లాభం లేదన్నారు. ఇక ముందు లాభసాటి పంట అయిన పామాయిల్ ను రైతులు సాగు చేయాలని కోరారు. పామాయిల్ తోటల్లో కోకో పంటల సాగు వైపు అడుగులు వేయాలని సూచించారు.

## పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలి, లేనిపక్షంలో ఉద్యమము ఉధృతం

-ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్

తెలంగాణ పత్రిక/ ఆసిఫాబాద్ కొమురం భీం జిల్లా



మిషన్ భగీరథ (గ్రిడ్) పథకంలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించి ఇతర సమస్యలను పరిష్కరించాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ డిమాండ్ చేశారు. సోమవారం రోజున కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ డేవిడ్ కి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా భోగే ఉపేందర్ మాట్లాడుతూ మిషన్ భగీరథ (గ్రిడ్) పథకంలో సుమారుగా గత దశాబ్ది కాలం నుంచి చాలీచాలని వేతనాలు తీసుకుంటూ కుటుంబ పోషణ కష్టమైనప్పటికీ పేద, బడుగు బలహీన వర్గాలకు త్రాగునీరు అందించడంలో మిషన్ భగీరథ కాంట్రాక్టు కార్మికులు అత్యంత కీలకపాత్ర పోషిస్తున్నారు. కానీ వీరికి కార్మిక చట్టాలు అమలు చేయకపోవడం వలన వీరంతా శ్రమదోపికి గురవుతున్నారు. కనీస వేతనం లేక ఈపీఎఫ్. ఈఎస్ఐ పూర్తి వివరాలు అలాగే బోనస్ తదితర సమస్యలను పరిష్కరించే లేకపోవడంతో వీరంతా శ్రమదోపిడికి గురవుతున్నారు ఆరు నెలలుగా వేతనాలు చెల్లించడం లేదు.మీరు వీరి సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో వీరంతా రోడ్డు మీద పడే అవకాశం ఉంది. కావున ఈ క్రింది డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుచున్నాము పెండింగ్ లో ఉన్న 6 నెలల వేతనాలను వెంటనే చెల్లించాలి ఈపీఎఫ్, ఈఎస్ఐ పూర్తి వివరాలను కార్మికులకు తెలియజేయాలి ప్రతి కార్మికునికి బోనస్ చట్టం ప్రకారం బోనస్ వెంటనే చెల్లించాలి కార్మికులందరికీ పెట్రోల్ అలవెన్స్ మొబైల్ చార్జీ కంపెనీ భరించాలికనీస వేతనం 26,000 ఇవ్వాలి. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి రైతుల డిమాండ్లు ఉన్నాయని అన్నారు ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ కార్మికులు బాలేష్,పురుషోత్తం, భగవత్,రవీందర్, గౌతమ్, వెంకటేష్ తోపాటు తదితరులు పాల్గొన్నారు

## మీడియా పాత్ర కీలకమైంది

జన్నారం మండల ప్రతినిధి సెప్టెంబర్22(తెలంగాణ పత్రిక)

సమాజంలో మీడియా పాత్ర కీలకమైందని బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ భూక్య జాన్సన్ నాయక్ అన్నారు. జన్నారం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన జనం ప్రెస్ క్లబ్ కు సోమవారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ,జర్నలిస్టులు కీలకపాత్ర పోషిస్తున్నారని తెలిపారు. మీడియా అంటే ప్రజల పక్షాన నిలబడేదని, జర్నలిస్టులు నిస్వార్థంగా సేవలు చేస్తూ సమాజ హితానికి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జన్నారం మండల మాజీ ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# 244 కోట్ల తో పాలేరు నుండి మోతె కు లిఫ్ట్

**-మంజూరు చేసిన అపర భగీరథులు ఉత్తమ్ పద్మావతి రెడ్డి లకు**

**-మండల ప్రజల తరుపున ధన్యవాదములు కీసర సంతోష్ రెడ్డి.**

మోతె సెప్టెంబర్ 22 తెలంగాణ పత్రిక సోమవారం





మండలంలోని బల్లుతండా తలపూన ఏర్పాటు చేసిన లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌ను మాజీ యం యల్ ఏ వేనేపల్లి చందర్ రావు , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి , మాజీ జడ్పీటీసీ పందిళ్లపల్లి పుల్లారావు , సింగిల్ విండో మాజీ చైర్మన్ మైనంపాటి గురువారెడ్డి , కిసాన్ కాంగ్రెస్ కో ఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి , సంబంధిత ఇరిగేషన్ అధికారులు స్థలాన్ని పర్యవేక్షించారు 36 L , 22 L కాలువలకు ఎత్తి పోతల పథకం ద్వారా 45 ,736 ఎకరాలకు సాగు నీరు అందించే ప్రాజెక్ట్ నిర్మాణం లో నాణ్యత పాటించాలని వేగం వంతంగా పనులు చేపట్టాలని కోరారు . ఈ కార్యక్రమంలో మండల నాయకులు వివిధ గ్రామల నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# త్రిబుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్ చేసే వారిపై చట్టపరమైన చర్యలు

**-జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్**

తెలంగాణ పత్రిక /కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా



జిల్లా పోలీస్ శాఖ త్రిబుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్ మరియు మైనర్ డ్రైవింగ్ పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని, మైనర్ వాహనం నడిపి పట్టుబడిన సందర్భాల్లో వాహన యజమాని పై కూడ కేసు నమోదు చేయబడతుందని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్ హెచ్చరించారు. వాహన యజమానులు మైనర్ వ్యక్తికి వాహనం ఇవ్వరాదనీ, మైనర్ వాహనం నడిపినప్పుడు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఈ ప్రమాదాలు వాహన యజమాని మరియు ఇతర వ్యక్తులకు కూడా నష్టం కలిగించగలవని, కాబట్టి మైనర్ల కు వాహనం ఇవ్వరాదని ఎస్పీ గారు సూచించారు. అలాగే, లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయడం, నంబర్ ప్లేట్ లేకుండా వాహనం నడపడం, నెంబర్ ప్లేట్ దాచడం లేదా తప్పుడు నంబర్లు ఏర్పాటు చేయడం, ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా శబ్ద కాలుష్యాన్ని సృష్టించే విధంగా ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను కలిగి ఉన్న వాహన దారులపై కఠిన చర్యలు తీసుకోబడతాయని, తెలిపారు. కొందరు వాహనదారులు నెంబర్ గుర్తించలేని ఫ్యాన్సీ డిజైన్ లేదా తప్పుడు నంబర్లు ఏర్పాటు చేస్తున్నారు. వీలైనంత త్వరగా, అన్ని వాహనాల నెంబర్ ప్లేట్లను నిబంధనలకు అనుగుణంగా సరిగ్గా ఏర్పాటు చేయాలి. లేకపోతే వాహనదారులపై చీటింగ్ కేసులు నమోదు చేయబడతాయి. వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు మరియు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ డ్రైవింగ్ చేయాలని తెలిపారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలు ఉపయోగించి చైన్ స్నాచింగ్ మరియు ఇతర అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే అవకాశం ఉన్నందున, నిరంతర తనిఖీలు జిల్లా పోలీస్ శాఖ చేపడుతుందని, జిల్లా పరిధిలోని ప్రజలు పోలీస్ అధికారులకు పూర్తి సహకారం అందించాలని ఎస్పీ కోరారు.

# ముందస్తు అరెస్టు ప్రజాస్వామ్య విరుద్ధం

**- తెలంగాణ గిరిజన సంక్షేమ సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు భిక్షపతి నాయక్**

నంగునూరు, సెప్టెంబరు 22(తెలంగాణ పత్రిక):





లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించే కుట్రలను వెంటనే అరికట్టాలని తెలంగాణ గిరిజన సంక్షేమ సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బిక్షపతి నాయక్ డిమాండ్ చేశారు. గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి ఇంటి ముందు సోమవారం జరిగే ధర్నాకు వెళ్ళకుండా రాజగోపాలపేట పోలీసులు భిక్షపతి నాయక్ ను ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా భిక్షపతి నాయక్ మాటాడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపేందుకు వెళుతున్న తనను ముందస్తు అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించాలని కుట్రలు కుతంత్రాలను పన్నుతూ అసత్య ప్రచారాలు చేస్తున్న ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుతో పాటు, సోయం బాపూరావులను పార్టీ కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఇంటి ముందు నిర్వహిస్తున్న ధర్నా కి వెళ్లకుండా ముందస్తు అరెస్ట్ చేయడం ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనం అన్నారు. ఇప్పటికైనా లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించే కుట్రలను వెంటనే నిలిపి వేయక పోతే గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని స్పష్టం చేశారు. లంబాడీలపై జరుగుతున్న కుట్రలు వెంటనే మానుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని పోలీస్ అధికారులను ఆదేశించిన ఎస్పి

తెలంగాణ పత్రిక /కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా..



కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్.పి. కాంతిలాల్ పాటిల్ ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదుదారుల సమస్యలను విని, వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. సోమవారం రోజు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత డిఎస్పీ/ఎఎస్పీ, సర్కిల్ ఇన్స్పెక్టర్ లతో ఫోన్ లో ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్.పి. కాంతిలాల్ పాటిల్ ఐ.పి.ఎస్. గారు తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు. పిర్యాదిదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్.పి. కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్

**బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని పోలీస్ అధికారులను ఆదేశించిన ఎస్పి**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఈ రోజు జిల్లా ఎస్.పి. కాంతిలాల్ పాటిల్ ఐ.పి.ఎస్. గారు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదుదారుల సమస్యలను విని, వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. సోమవారం రోజు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత డిఎస్పీ/ఎఎస్పీ, సర్కిల్ ఇన్స్పెక్టర్ లతో ఫోన్ లో ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్.పి. కాంతిలాల్ పాటిల్ ఐ.పి.ఎస్. గారు తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు.

# ఊర్లకు వెళ్లేవారు జాగ్రత్తలు పాటించాలి : ఎస్సై గొల్లపల్లి అనూష

జన్నారం మండల ప్రతినిధి సెప్టెంబర్22(తెలంగాణ పత్రిక)

జన్నారం మండలంలోని ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకుని ఊర్లకు వెళ్లాలని జన్నారం ఎస్సై గొల్లపల్లి అనూష సూచించారు. సోమవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ గ్రామాలలో చాలా మంది దసరా సెలవులకు తాళం వేసి సొంత గ్రామాలకు వెళు తున్నారన్నారు. ఈ సమయంలోనే దొంగతనాలు ఎక్కువగా జరిగే అవకాశాలు ఉంటాయన్నారు. ప్రజలు వారి ఇళ్లల్లో విలువైన బంగారం,వెండి ఉంచవద్దని వాటిని బ్యాంకు సేఫ్ లాకర్లలో ఉంచాలని ఆమె కోరారు. అలాగే సీసీ కెమెరాలు ఉంటే వాటిని ఆన్ చేసి ఉంచాలన్నారు. గ్రామాలలో అపరిచిత వ్యక్తులు సంచరిస్తే తమకు సమాచారం అందించాలని ఎస్సై సూచించారు. రాత్రి వేళల్లో దొంగతనాలు జరగకుండా పెట్రోలింగ్ నిర్వహిస్తామని ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని ఆమె కోరారు.





# బాధిత కుటుంబాలకు ఎర్రబెల్లి పరామర్శ



కొడకండ్ల సెప్టెంబర్ 22( తెలంగాణ పత్రిక)

మండలంలోని పలు గ్రామాల్లో బాధిత కుటుంభసభ్యులను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సోమవారం వారిండ్లకు వెళ్లి పరామర్శించారు. గిర్నితండాలో భూక్య మంగ్య, జీబీ తండాలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు గుగులోత్ భాష తండ్రి పంతు, కొడకండ్లలో శివరాత్రి సోమయ్య, ఏడునూతలలో చెన్నబోయిన రాములు ,తోమాల యాదగిరిస్వామిలు ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆయా గ్రామాల వారిగా బాధిత కుటుంబాల ఇండ్లకు వెళ్లి వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అనంతరం గుమ్మలబండ తండాలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ రాంజీ భార్య లక్ష్మిని ఆయన పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని వాకబు చేశారు.ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు బీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు సింధె రామోజీ, నాయకులు పేరం రాము, మసురం వెంకటనారాయణ, కుందూరు అమరేందర్ రెడ్డి,ఎండీ ఆసిఫ్,దేశగాని సతీష్ కుమార్ గౌడ్,ప్రేంకుమార్ , మంగ్యా , రాంమూర్తి నాయక్ పలు గ్రామాల నాయకులు, కార్యకర్తలు, మండల యూత్ ,సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు.

# చుంచుపల్లి తండాలో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు వైభవంగా ప్రారంభించిన



**- సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,లావుడియా ప్రసాద్ నాయక్**

కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 22 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సుంచుపల్లి మండల కేంద్రంలోని. చుంచుపల్లి తండాలో, ఎంగిలిపూల బతుకమ్మ వేడుకల్లో పాల్గొని, మహిళలకు 10 కేజీల బంతిపూలను అందజేశారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ ప్రతీక అని ఆయన కొనియాడారు. తీరొక్క పూలను పూజించే బతుకమ్మ సంబరాలను మహిళలు అత్యంత వైభవంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు,ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన

**- పార్టీ రాష్ట్ర నాయకులు, ఏడవల్లి కృష్ణ**

**-ఏడవల్లి ని ఘనంగా సన్మానించిన కమిటీ సభ్యులు**



కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 22 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ సీతారామపురం లో నవరాత్రులలో భాగంగా కొలువైన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఏడవల్లి కృష్ణ ఈ కార్యక్రమములో, మాట్లాడుతూ నవరాత్రులు అమ్మ వారిని నియమ నిష్ఠలతో పూజించాలని అమ్మవారు కోరుకున్న వారికి కొంగు బంగారంమై కోరుకున్న కోరికలు నెరవేరుతాయని,అమ్మవారి దయ కొత్తగూడెం నియోజకవర్గం మరియు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని కోరారు కార్యక్రమము అనంతరం కమిటీ సభ్యులు ఏడవల్లి కృష్ణ ని ఘనంగా సన్మానించారు

## దేవి దుర్గా మాతా ఆశీస్సులతో కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలు సంపూర్ణ ఆరోగ్యం, ఉండాలని

-పూజలు నిర్వహించిన, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు, తోట దేవి ప్రసన్న

కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబరు 22 (తెలంగాణ పత్రిక)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని. దేవి నవరాత్రుల సందర్భంగా. పూజల నిర్వహించి. ఆ దేవాది దేవుని ప్రార్థించి వేడుకొన్న. కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలు, సకల విజయాలను కలగాలని ప్రార్థిస్తూ మహిళల గౌరవాన్ని కాపాడటం అదే నిజమైన శక్తి పూజ. అని అన్నారు కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలకు,దేవి శరన్నవరాత్రి శుభాకాంక్షలు. తెలియజేసినారు.



## డ్రైనేజీలను పరిశీలించిన కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

తెలంగాణ పత్రిక హనుమకొండ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 22

కాజిపేట్ సోమిడీలోని బల్దియా పరిధి 62వ డివిజన్ FCI కాలనీలో క్షేత్రస్థాయిలో డ్రైనేజీలను కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట్ జక్కుల రవీందర్ యాదవ్ సీఎంహెచ్వో డా. రాజారెడ్డి ఈ రవికుమార్ డిఈ రాగి శ్రీకాంత్ కాలనీవాసులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## భద్రకాళి ఆలయంలో శరన్నవరాత్రి

-మొదటి పేజీ తరువాయి:: వరంగల్ భద్రకాళి అమ్మవారి దేవాలయంలో దేవీ శరన్నవరాత్రులు గనంగా ప్రారంభం అయ్యాయి.తొలిరోజు బాలా త్రిపురసుందరీ దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి శాస్త్రోక్తంగా పూజలు చేసి దర్శనానికి అనుమతించారు. నవరాత్రులను పురస్కరించుకొని వరంగల్‌లోని శ్రీ భద్రకాళీ అమ్మవారి ఆలయానికి భక్తులు పోటెత్తారు. సోమవారం ఉదయం నుంచే అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలి వచ్చారు. భక్తుల రాకతో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## బాసరలో ఘనంగా శరన్నవరాత్రి

-మొదటి పేజీ తరువాయి: ఈ సందర్భంగా బాసర ఆలయానికి భక్తజనం పోటెత్తారు. తెల్లవారుజాము నుంచే గోదావరిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారి దర్శనానికి బారులు తీరారు. చిన్నారులకు పెద్దఎత్తున అక్షరాభ్యాసాలు చేయిస్తున్నారు. ఉదయం 5 గంటల నుంచి చిన్నారులకు అక్షరాభ్యాసాలు ప్రారంభమయ్యాయి. వేకువజాము నుంచే అమ్మవారి వేదపారాయణం నిర్వహణ చేపట్టారు. బాసర శ్రీ జ్ఞాన సరస్వతీ అమ్మవారి ఆలయంలో శారదీయ శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతాయి. రాష్ట్రం నుంచే కాకుండా మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ తదితర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ముందుగా పవిత్ర గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారిని దర్శించుకుంటున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## ఇల్లంతకుంటలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా

ఇల్లంతకుంట, సెప్టెంబర్ 22, తెలంగాణ:



దేవి నవరాత్రి ఉత్సవాల తొలి రోజు సందర్భంగా అమ్మవారు ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మండపంలో బాలత్రిపుర సుందరి రూపంలో భక్తులకు దర్శనమిచ్చి, సమస్త ప్రజలకు ఆనందం కలిగించారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకొని ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. గ్రామ మహిళలు మంగళహారతులు సమర్పించగా, అభిషేక కార్యక్రమం విశేషంగా జరుపబడింది. మొదటి రోజు రూపంలో అమ్మవారి దర్శన ప్రత్యేకతను పురోహితులు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువజన సంఘాలు, భక్తజనులు అధిక సంఖ్యలో పాల్గొని తొలి రోజు వేడుకను ఘనంగా విజయవంతం చేశారు.

## గజసింగవరంలో గుడుంబా స్థావరం పై దాడి




గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 22

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట ఎస్సై అనిల్ కుమార్ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తూ మండలంలోని గజసింగవరం గ్రామంలో ముచ్చ లక్ష్మయ్య, ముచ్చ సరోజ అను ఇద్దరు గజసింగవరం గ్రామ శివారులో ఒక గుడిసెలో గుడుంబా కాస్తున్నారు అని నమ్మదగిన సమాచారంతో రావడంతో తను సిబ్బందితో దాడి చేయగా గుడిసెలో లక్ష్మయ్య ,సరోజన గుడుంబ కాస్తూ పట్టుబడ్డారు వారి వద్ద రెండు లీటర్ల నాటు సారాతో పాటు 20 లీటర్ల బెల్లం పానకం స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసామని తనతో పాటు సిబ్బంది బాలశ్రీనివాస్, అనిల్, సాయి రామకృష్ణ, వెంకటేష్, వేణు ఉన్నారని ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు.

## నగరంలో మరోమారు కుంభవృష్టి

-మొదటి పేజీ తరువాయి:

హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలతోపాటు- అక్కడక్కడా జోరు వాన కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. బేగంపేట, సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. వర్షాల నేపథ్యంలో ముందస్తు హెచ్చరికలతోపాటు- జీహెచ్ఎంసీ, హైడ్రా, ట్రాఫిక్ సిబ్బందిని ప్రభుత్వం అప్రమత్తం చేసింది. ఎల్బీనగర్, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్‌లో భారీగా వర్షం పడింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిల్మ్‌నగర్, మణికొండ, గచ్చిబౌలి, హై-టె-క్ సిటీ-, నానక్ రామ్ గూడలో జోరువాన కురిసింది. రాం నగర్, అమీర్‌పేట్, ఎర్రగడ్డ, బోరబండ, యూసఫ్‌గూడ, సనత్‌నగర్, మూసాపేట్‌లోనూ వర్షం దంచికొట్టింది. కూకట్‌పల్లి, కేబీహెచ్‌బీ, మియాపూర్‌లోనూ ఇదే పరిస్థితి. దీంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయి. వాహనదారులు తీవ్ర ఇక్కట్లు- పడ్డారు. పలు చోట్ల మ్యాన్ హోల్స్ పొంగిపొర్లాయి. అల్పపీడనం ప్రభావంతో హైదరాబాద్‌లో పలుచోట్ల భారీ వర్షం కురిసింది. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, అమీర్‌పేట, ఖైరతాబాద్, ఎల్బీనగర్, పెద్దఅంబర్‌పేట తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రహదారులపై నీరు నిలిచింది. ఖైరతాబాద్-రాజ్‌భవన్ రోడ్డులో మోకాలి లోతు నీరు నిలిచి పోవడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అమీర్‌పేట, పంజాగుట్ట, ఖైరతాబాద్ ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ అయింది. వరద నీరు నిలిచిన ప్రాంతాల్లో హైడ్రా, జీహెచ్ఎంసీ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. ఉత్తర ఈశాన్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తన ప్రభావంతో ఉదయం అదే ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడినట్లు- హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. రాగల 24 గంటల్లో ఈ అల్పపీడనం పశ్చిమ వాయువ్య దిశలో కదిలి వాయువ్య బంగాళాఖాతం ప్రాంతానికి చేరుకునే అవకాశం ఉందని వెల్లడించింది. అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో సోమవారం, మంగళవారం ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారి తెలిపారు. పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశామన్నారు. ఈ క్రమంలో సోమవారం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, భూపాలపల్లి, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భూపాలపల్లి, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణశాఖ తెలిపింది. మంగళశారం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడే సూచనలున్నాయని వివరించింది.

## అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై ప్రాథమిక నివేదిక

-మొదటి పేజీ తరువాయి: ఈ ప్రమాదంపై స్వతంత్ర దర్యాప్తు కోరుతూ దాఖలైన పిటిషన్లపై స్పందన తెలియజేయాలంటూ కేంద్రం, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్, ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో కు నోటీసులు ఇచ్చింది. జూన్ నెలలో అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం జరిగింది. విమానం టేకాఫ్ అయ్యాక సెకన్ల వ్యవధిలో ఇంధన కంట్రోల్ స్విచ్‌లు ఆగిపోయినట్లు- ఏఏఐబీ నివేదికను సమర్పించింది. ఆ స్విచ్ ఎందుకు ఆఫ్ చేశావని ఒక పైలట్.. మరో పైలట్‌ను ప్రశ్నించాడని రిపోర్ట్‌లో పేర్కొంది. తాను స్విచ్ ఆఫ్ చేయలేదని మరో పైలట్ సమాధానం ఇచ్చినట్లు తెలిపింది. కాక్‌పిట్‌లో ఇవే పైలట్ల ఆఖరి మాటలని ఏఏఐబీ వెల్లడించింది. ఈ రెండు స్విచ్‌లు ఒక సెకను తేడాతో ఒకదాని తర్వాత మరొకటి ఆగినట్లు- ఆ నివేదికలో వివరించింది. దర్యాప్తు కొనసాగుతోందని.. ప్రమాదానికి మూల కారణాలు, సిఫార్సులతో తుది నివేదికను విడుదల చేస్తామని తెలిపింది. ఆ తర్వాత అంతర్జాతీయ మీడియాలో వచ్చిన కథనాలు దిగ్భ్రాంతిని కలిగించాయి. ఎయిరిండియా విమానం పైలటే ఇంధన స్విచ్‌ను షట్‌డౌన్ చేశారంటూ ఊహాజనిత వార్తలు ప్రచురించాయి. దర్యాప్తు కొనసాగుతోన్న దశలో ఇటు-వంటి చర్యలు బాధ్యతారాహిత్యంతో కూడినవని అప్పట్లో ఏఏఐబీ ఖండించింది. ఈనేపథ్యంలో స్వతంత్ర దర్యాప్తు కోసం పిటిషనర్ల తరఫు న్యాయవాది వాదించారు. అసలు ఏం జరిగిందో గుర్తించేందుకు లఫ్లైట్ డేటా రికార్డర్‌ను పరిశీలించేందుకు నిపుణులను అనుమతించాలని కోరారు. దీనిపై సుప్రీం ధర్మాసనం స్పందించింది.న్యాయపరమైన, నిష్పాక్షిక దర్యాప్తు వరకు చూసుకుంటే అది ముఖ్యమే. కానీ ఆ వివరాలన్నీ బహిర్గతం చేస్తే.. పాడ్‌కాస్టుల్లో కొత్త సిద్ధాంతాలు అల్లేస్తారు. ఎవరైనా బాధ్యతారహితంగా పైలట్‌ది తప్పు అని చెప్తే.. అది ఆ కుటుంబంపై ఎంతో ప్రభావం చూపుతుంది. ఒకవేళ.. తుది నివేదికలో ఆ పైలట్ పేరు లేకపోతే.. అప్పుడు ఏం చేస్తాం అని ప్రశ్నించింది.

## ఓటుకు నోటు కేసులో ముగిసిన విచారణ

-మొదటి పేజీ తరువాయి: ఓటుకు నోటు కేసు కేసుపై సుప్రీంకోర్టు సోమవారం విచార జరిపి, తీర్పును రిజర్వు చేసింది. రాజకీయ వర్గాల్లో సంచలనం సృష్టించిన ఓటుకు నోటు కేసులో నాలుగో నిందితునిగా ఉన్న జెరూసలెం మత్తయ్యపై నమోదైన ఎఫ్ఐఆర్ ను కొట్టివేస్తూ కొన్ని రోజుల క్రితం హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిన విషయం విదితమే. దీనిని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో సవాల్ చేసింది. ఎఫ్ఐఆర్‌లో, ఛార్జిషీట్ లో నాలుగో నిందితునిగా ఉన్న జెరూసలెం మత్తయ్యపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఆదేశాలు ఇచ్చిందని రాష్ట్ర ప్రభుత్వ తరఫు న్యాయవాది మేనకా గురుస్వామి కోర్టుకు వెల్లడించారు. కేసు ప్రాథమిక దశలోనే నిందితునిపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేసిందని చెప్పారు. కేసులో కీలక నిందితునిగా ఉన్న జెరూసలెం మత్తయ్యపై ఎఫ్ఐఆర్ కొట్టి వేయటం మొత్తం దర్యాప్తుపై ప్రభావం చూపుతుందన్నారు. కోర్టు ఇచ్చిన ఆదేశాలను రద్దు చేసి దర్యాప్తు కొనసాగించేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. కాగా, జెరూసలెం మత్తయ్య తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ హైకోర్టు అన్ని అంశాలను పరిశీలించిన తరువాతే ఉత్తర్వులు ఇచ్చిందని వెల్లడించారు. ఇరుపక్షాల వాదనలు విన్న సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్.గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం దీనిపై తీర్పును రిజర్వ్ చేసింది. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కేసులో సిఎం ఉన్నా నిందితునిపై నమోదైన ఎఫ్ఐఆర్ కొట్టి వేయటాన్ని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేయటం అభినందనీయ మన్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వ తరపు న్యాయవాది మేనకా గురుస్వామి స్పందిస్తూ అది రాష్ట్ర ప్రభుత్వనికి ఉన్న నిబద్ధత అని పేర్కొన్నారు.

## పాత ఇనుప సామాన్ల దుకాణాలు ఊరు బయట నిర్వహించాలి

-జనాలు నివసించే ఇండ్ల మధ్యన పరిమిషన్ లేకుండా నడుపుతున్న పాత ఇనుప సామానుల దుకాణాలు

-సింగరేణి సంస్థలో. కొంతమంది అక్రమార్కులు. పాత ఇనుప కొట్లో సింగరేణి సొమ్ము అమ్మకం

-చూసి చూడనట్టుగా వదిలేస్తున్న సింగరేణి సెక్యూరిటీ యాజమాన్యం

-పరిమిషన్ లేకుండా నడుపుతున్న పాత ఇనుప కొట్లను సీజ్ చేయాలి

కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 22 (తెలంగాణ పత్రిక)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం పరిధిలోని. కొంతమంది అక్రమార్కులు పాత ఇనుప దుకాణాలు పెట్టి. దందా నిర్వహిస్తున్నారు. కొత్తగూడెం నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతమైన సింగరేణి సంస్థలో. కొంతమంది అక్రమార్కులు సింగరేణి కాపరు వైర్లు పాత ఇనుము సామాన్లు. దొంగిలించి. పాత ఇనుము దుకాణాలలో విక్రయిస్తున్నారు. కానీ సింగరేణి సెక్యూరిటీ యాజమాన్యం. చూసి చూడనట్టుగా వ్యవహరిస్తుంది. మామూలు మత్తులో పడి. అక్రమాలకు కొమ్ము కాస్తూ. డబ్బులు దండుకుంటున్నారు. వీరిపైన.,చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, సింగరేణి యాజమాన్యం వీరిపై నిగా ఉంచి. చట్టపరమైన చర్యలు తీసుకోవాలని. ఈ ప్రాంత ప్రజల కోరుకుంటున్నారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

-లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని డిమాండ్ ను ఎత్తివేయాలి

-లంబాడి సామాజిక వర్గాన్ని ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదు

-సేవాలాల్ బంజారా సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, భానోత్, శ్రీనివాస్ నాయక్

సెప్టెంబర్ 22 (తెలంగాణ పత్రిక)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. చుంచుపల్లి మండల కేంద్రంలోని. బానోత్ శ్రీనివాస్ నాయక్ ను అక్రమ అరెస్టు చేసిన కొత్తగూడెం టూ టౌన్ పోలీసులు. శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ,లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్ల వెంకటరావు, మాజీ ఎంపీ సోయం బాబూరావు సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం విధితమే. ఈ అంశంలో గిరిజన విద్యార్థి సంఘం సీఎం రేవంత్ రెడ్డి ఇంటి ముట్టడికి పిలుపునిచ్చారు. కాగా ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గిరిజన సంఘ నాయకుల కు మద్దతుగా పిలుపు మేరకు బానోత్ శ్రీనివాస్ నాయక్, కొత్తగూడెం 2 టౌన్ పోలీసు వారు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు, ముందస్తు అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు స్పందించక పోవడం, గిరిజన ఒట్లతో గెలిచి మంత్రులు అయి లంబాడీలకు ఒక మంత్రి పదవి ఇవ్వకుండా ఎక్కడ మంత్రి పదవి ఇవ్వవలసి వస్తుందో అని కులాల మద్య గొడవలు సృష్టిస్తున్నారని అన్నారు, రాజకీయ పార్టీలకు అతితంగా కలిసి ఉద్యమించటానికి అందరం సిద్దంకావాలన్నారు.

## దేవరుప్పులలో హెల్త్ సెంటర్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన విజయ డైరీ జిల్లా అధ్యక్షుడు ధర్మారెడ్డి

దేవరుప్పుల, సెప్టెంబర్ 22 (తెలంగాణ పత్రిక):



మండల కేంద్రంలో నిర్మించ తలపెట్టిన నూతన హెల్త్ సెంటర్‌కు సోమవారం విజయ డైరీ జిల్లా అధ్యక్షులు కాసారపు ధర్మారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయనతోపాటు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తోటకూరి పాండు కృష్ణ, మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు పులిగిల్ల తో పాటు మరికొంతమంది కాంగ్రెస్ నాయకులు ముగ్గు పోసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ప్రతి కుటుంబానికి ప్రాథమిక ఆరోగ్య సదుపాయాలు చేరేలా ఈ హెల్త్ సెంటర్ కీలకంగా పనిచేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల ఆరోగ్య భద్రత కోసం కృషి చేస్తూ వచ్చిందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సౌకర్యాలు బలపడితేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ హెల్త్ సెంటర్ ద్వారా మహిళలు, చిన్నారులు, వృద్ధులు సహా అన్ని వర్గాలకూ సమయానికి వైద్యసేవలు అందుతాయన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, మాజీ సర్పంచులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# జిల్లాలో వైభవంగా బతుకమ్మ ఉత్సవాలను నిర్వహించాలి

**– అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కె.హైమావతి**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 22 (తెలంగాణ పత్రిక):

జిల్లాలో బతుకమ్మ ఉత్సవాలను వైభవంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె హైమావతి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. జిల్లాలో బతుకమ్మ ఉత్సవాలను వైభవంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు బతుకమ్మ పండుగ వాతావరణం వెల్లి విరిసేలా వివిధ శాఖల అధికారుల సమన్వయంతో జిల్లావ్యాప్తంగా బతుకమ్మ పండుగ నిర్వహించాలని సూచించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ లైట్లతో ముస్తాబు చేయాలని, జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో


మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్, పాల్గొన్న అధికారులు

బతుకమ్మ హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని, మున్సిపాలిటీలు మరియు గ్రామాలలో బతుకమ్మ ఆడే ప్రాంతాలు మరియు బతుకమ్మను నిమజ్జనం చేసే చెరువులు ఇతర నీటి వనరుల వద్ద విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, మైకులను ఏర్పాటు చేయాలని, పరిసరాలను శుభ్రపరచాలని, నిమజ్జనం ప్రాంతంలో గజ ఈతగాలను అందుబాటులో ఉంచాలని అన్నారు. బతుకమ్మ పండుగ విశిష్టతను తెలిపేలా పెయింటింగ్, షార్ట్ ఫిలిమ్స్ కాంపిటేషన్ నిర్వహించి బహుమతులను అందజేయాలనీ, అన్ని ముఖ్య ప్రదేశాలలో సౌండ్ సిస్టం ద్వారా బతుకమ్మ పాటలను ప్లే చేయాలని, మహిళా రచయితలచే బతుకమ్మ ఉత్సవాల పై కథనాలు ప్రచురించాలని, అంగన్వాడి కేంద్రాల్లో పౌష్టికాహారం మేళాలను నిర్వహించాలని, గ్రామీణ క్రీడలను నిర్వహించాలని, మహిళలచే 5కే రన్, టు కే నిర్వహించాలని, కలెక్టరేట్ లో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించాలని, 30వ తారీకు సద్దుల బతుకమ్మ రోజు కలెక్టరేట్లో ప్రభుత్వ ఉద్యోగులచే పెద్ద ఎత్తున బతుకమ్మ పండుగ నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు గరీమ అగ్రవాల్, అబ్దుల్ హమీద్, డిఆర్వో నాగరాజమ్మ, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆల్బట్టి డ్యాం ఎత్తు పెంచకుండా రాష్ట్ర ప్రభుత్వం రాజీలేని పోరాటం చేయాలి

**–ఆల్బట్టి డ్యాం ఎత్తు పెంచకుండా కర్ణాటక ప్రభుత్వంపై రాజీలేని పోరాటం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ్ల ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు.**

నేరేడుచర్ల: సెప్టెంబర్ 22 తెలంగాణ పత్రిక

సోమవారం నాడు ఆయన సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లోని సిపిఐ కార్యాలయం ప్రజా భవన్ నుంచి విడుదల చేసిన పత్రిక ప్రకటనలో ఆల్బట్టి డ్యాం పెంచితే తెలంగాణకు ఆల్ మట్టే మిగులుతుందని, గతంలో దేవగడ ప్రధాన మంత్రిగా ఉన్న సందర్భంలో కర్ణాటక ప్రభుత్వం ఆల్బట్టి డ్యాం నిర్మాణం చేసిందని అప్పటినుంచి తెలంగాణకు తరచూ కరువు సంభవిస్తున్నది ఇప్పుడు దాని ఎత్తు మరింత పెంచితే తెలంగాణ రైతాంగానికి అలాగే



ఆంధ్రప్రదేశ్ రైతాంగానికి కూడా తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని, ఈ ప్రాంత ప్రజల భవిష్యత్తులో దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే విధంగా ఉభయ తెలుగు రాష్ట్రాలు సంయుక్తంగా కృషి చేయాలని ఇవాళ కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టీ ప్రధాన పాత్ర పోషిస్తుందని తమ కున్న రాజకీయ పలుకుబడి ఉపయోగించుకొని ఏపీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచకుండా కృషి చేయాలని ఆయన సూచించారు ఈ ప్రాంతం నుంచి సుమారు 6 సార్లు ఎమ్మెల్యేగా ఒకసారి ఎంపీగా రెండుసార్లు మంత్రిగా పనిచేసిన చేస్తున్న ఉత్తంకుమార్ రెడ్డి ఇరిగేషన్ మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఈ సందర్భంగా ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచకుండా తన అనుభవాన్ని ఉపయోగించి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అందుకు అఖిలపక్ష నాయకుల సహాయ సహకారాలు సూచనలు స్వీకరించగలరని ఇది కేవలం ఒక పార్టీకి సంబంధించిన అంశం కాదని యావత్తు సాగర్ ఆయకట్టు రైతాంగానికి సంబంధించిన అంశముగా భావించి తగు చర్యలు తీసుకొని రైతాంగానికి న్యాయం చేయాలని ఆయన కోరారు.

# బతకమ్మ చీరలు అడపడుచులందరికి ఇవ్వాలి

**– స్వయం సహాయక సంఘాలు లకు మాత్రమే చీరలు ఇవ్వడం ఆడ పడుచులను అవమాన పరచడమే.**

మోతె సెప్టెంబర్ 22 తెలంగాణ పత్రిక

గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో మహిళలందరికీ బతుకమ్మ చీరలు ఇచ్చిన విషయం మరిచిపోయిన సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు ధ్వజం మోతె సెప్టెంబర్ 22 తెలంగాణ పత్రిక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దసరా, బతుకమ్మ పండుగ ల సందర్భంగా ఇందిరమ్మ మహిళా శక్తి పథకం ద్వారా డ్వాక్రా గ్రూపులు( స్వయం సహాయక సంఘాలు)లకు మాత్రమే చీరలు పంపిణీ చేస్తామని చెప్పడం రాష్ట్రంలోని అన్ని వర్గాల మహిళలను అవమానించడమేనని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు సోమవారం ఒక ప్రకటనలో విమర్శించారు. రాష్ట్రంలో డ్వాక్రా గ్రూపులలో ఉన్న 65 లక్షల



మంది మహిళలకు మాత్రమే చీరల పంపిణీ చేస్తున్నామని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. డ్వాక్రా గ్రూపులలో ఉన్న మహిళలు మాత్రమే తెలంగాణ మహిళల అని మిగత వారు తెలంగాణ మహిళలు కాదా అని ప్రశ్నించారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు డ్వాక్రా మహిళలు మాత్రమే ఓట్లు వేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం గెలవలేదని రాష్ట్రంలో ఉన్న అందరూ మహిళలు ఓట్లు వేసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించారన్న విషయాన్ని కాంగ్రెస్ పెద్దలు గుర్తించాలన్నారు . డ్వాక్రా గ్రూపులలో లేని మహిళలు రాష్ట్రంలో లక్షలాదిగా ఉన్నారని వారికి దసరా బతుకమ్మ పండుగ సందర్భంగా చీరల పంపిణీ చేయకపోవడం మహిళలను అవమానించడమేనని విమర్శించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న ప్రతి మహిళలకు దసరా, బతుకమ్మ పండుగలకు చీరలు పంపిణీ చేసిందన్నారు. ఈ ప్రభుత్వం డ్వాక్రా మహిళలకు చీరలు పంపిణీ చేయడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రంలో వ్యవసాయ కార్మిక మహిళలు పూట గడవక ఒక పూట మాత్రమే తిని బతుకుతున్న కుటుంబాలు రాష్ట్రంలో లక్షల సంఖ్యలో ఉన్నాయన్నారు. అలాంటివారు డ్వాక్రా గ్రూపులలో చేరలేక ప్రతి నెల డబ్బులు కట్టుకోలేక దీనస్థితిలో ఉన్నవారు డ్వాక్రా గ్రూపులలో సభ్యులుగా లేరన్నారు. డ్వాక్రా గ్రూపుల లో ఉన్నవారికి చీరల పంపిణీ చేస్తామని చెప్పడంలో అర్థం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే తన నిర్ణయాన్ని మార్చుకోకపోతే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలను ఓటు అడిగే నైతిక అర్హత కాంగ్రెస్ పార్టీకి కొల్పోతుందని అన్నారు.

# “నిరుపేదలను రోడ్డున పడేసిన హైడ్రా

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 22:

గాజులరామారం డివిజన్ పరిధిలోని హైడ్రా అధికారులు అక్రమ నిర్మాణాల పేరుతో ఆదివారం నిరుపేద కుటుంబాలను రోడ్డున పడేసిన ఘటన తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ విషయాన్ని తెలుసుకున్న మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ సోమవారం బిజెపి నాయకులతో కలిసి కూల్చివేతలు జరిపిన ప్రాంతాన్ని సందర్శించారు. ప్రభావిత కుటుంబాలను ఓదార్చిన ఈటెల రాజేందర్, “కబ్జాదారులను వెంటనే అదుపులోకి తీసుకొని వారి ఆస్తులను జప్తు చేయాలని, నిరుపేదలను రోడ్డున పడేయడం ప్రభుత్వ ఆలోచనహీనతకు నిదర్శనం” అని




మండిపడ్డారు. రెవెన్యూ అధికారులే ఈ దుస్థితికి కారణమని ఆయన తీవ్రంగా విమర్శించారు. “మొదట్లోనే కబ్జాలు జరిగే సమయంలో చర్యలు తీసుకొని ఉంటే, నేడు వందల కుటుంబాలు ఇల్లు కోల్పోయే పరిస్థితి రాకుండా ఉండేదన్నారు. పూర్తిస్థాయి విచారణ జరిపించి దీనికి సహకరించిన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని, నిరుపేదలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి గిరి వర్ధన్ రెడ్డి, గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి, డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత, జిల్లా కార్యదర్శి భరత్ సింహారెడ్డి, కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు సతీష్, మాజీ కౌన్సిలర్ రాజారెడ్డి, శివాజీ రాజు, జిల్లా ఉపాధ్యక్షులు గరిగే శేఖర్, జిల్లా ప్రతినిధి రచ్చ చక్రధర్, దుండిగల్ మున్సిపల్ అధ్యక్షులు కృష్ణారెడ్డి తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# టీటీడీ ఫంక్షన్ హాల్ ను పునః ప్రారంభించిన మట్టా దయానంద్

కల్లూరు సెప్టెంబర్ 22 (తెలంగాణ పత్రిక)

కల్లూరు పట్టణం మెయిన్ రోడ్ లో గల టీటీడీ ఫంక్షన్ హాల్ మరమ్మత్తుల అనంతరం సోమవారం ఫంక్షన్ హాల్ ను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఉచిత వైద్య ప్రదాత, ఆశ ఫౌండేషన్ చైర్మన్, టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పునః ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిటిడి ఫంక్షన్ హాల్ లో సామాన్య, మధ్య తరగతి కుటుంబ సభ్యులు సాధారణ బడ్జెట్లో మంచి చక్కని ఫంక్షన్లు చేసుకోవడానికి వీలుగా ఉంటుంది అన్నారు. ఈ సందర్భంగా ఫంక్షన్ హాల్ బాధ్యతలు నిర్వహిస్తున్న పట్టణ వాసులు ఏనుగుల రాము యాదవ్, రుక్మిణి యాదవ్ లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సీనియర్ నాయకులు ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షులు పసుమర్తి చందర్రావు, సీనియర్ నాయకులు లక్కినేని కృష్ణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహారావు, కల్లూరు పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాల సందర్బంగా పెద్దమ్మ తల్లి దేవాలయంలో పూజల్లో పాల్గొన్న

**-రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**



కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 22 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా మొదటిరోజు పాల్వంచ మండలం కేశవాపురం – జగన్నాధపురం గ్రామంలో వున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం ( పెద్దమ్మ గుడి )లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం కలిశస్థాపన పూజ, హెూమపూజలు, గోపూజలు వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్, మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు,పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో,పాల్వంచ మాజీ జడ్పిటిసి, యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, కాపర్తి వెంకటాచారి,చింతా నాగరాజు,దారా చిరంజీవి, గంధం నరసింహారావు, సందు ప్రభాకర్, ఉండేటి శాంతి వర్ధన్, అలెక్స్, సాంబయ్య, డిష్ నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గట్టికొప్పుల వీరారెడ్డి బిజెపి పార్టీ లో చేరిక



మోతె సెప్టెంబర్ 22 తెలంగాణ పత్రిక

సోమవారం మండల పరిధిలోని మామిళ్ళ గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు మాజీ సర్పంచ్ గా పని చేసిన గట్టికొప్పుల వీరారెడ్డి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయలో రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు , జిల్లా అధ్యక్షు రాలు శ్రీమతి చెల్లా శ్రీలత రెడ్డి అధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ లోకి రామచంద్రరావు కండువా కప్పి ఆహ్వానించారు వారి వెంట కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఎకరాకు రూ. 25 వేలు నష్టపరిహారం చెల్లించాలని సుదర్శన్ రెడ్డి అన్నారు




తెలంగాణ పత్రిక హనుమకొండ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 22

గ్రామంలో రైతుల పంటల సాగుపై సర్వే నిర్వహించి పంట నష్టపోయిన ప్రతి ఎకరానికి ఇన్పుట్ సబ్సిడీ రూపంలో రూ. 25 వేల నష్టపరిహారం చెల్లించాలని మాజీ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. గతంలో పంట నష్టపోయిన సమయంలో మాజీ సీఎం కేసీఆర్ స్వయంగా పంటలను పరిశీలించి నష్టపరిహారం ప్రకటించారని అన్నారు.

## మౌనిక మృతిపట్ల సంతాపం ప్రకటించిన టియుడబ్ల్యూజే(ఐజేయు)

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- సెప్టెంబరు 22. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):

మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల జనంసాక్షి విలేకరి, టియుడబ్ల్యూజే (ఐజేయు) మండల నాయకులు పరుశురాం సతీమణి మౌనిక ఆకస్మిక మృతి పట్ల టియుడబ్ల్యూజే (ఐజేయు) మహబూబాబాద్ జిల్లా అద్యక్షుడు సిహెచ్. శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిపల్లి శ్రీహరి ప్రగాడ సంతాపాన్ని తెలిపారు. ఆనందంగా బతుకమ్మ ఆడుకుంటూ మౌనిక మృతి చెందడం హృదయాన్ని కలిచివేసిందని, పరుశురాం కుటుంబానికి జరిగిన నష్టం పూడ్చలేనిదని అన్నారు.



## సింగరేణి కార్మికులకు లాభాల వాటా ప్రకటన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



సత్తుపల్లి,సెప్టెంబర్ 22 (తెలంగాణ పత్రిక)

హైదరాబాద్ సెక్రటేరియట్ మీడియా హాల్లో సోమవారం జరిగిన సింగరేణి 20 24 బి25 ఆర్థిక సంవత్సరంలో సాధించిన లాభాల్లో కార్మికులకు లాభాల వాటా ప్రకటన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొన్నారు. ఈ ప్రకటన కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి వివేక వెంకటస్వామి, ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉమ్మడి ఖమ్మం జిల్లా శాసనసభ్యులు రాష్ట్ర జిల్లా కార్పొరేషన్ చైర్మన్ తో కలిసి పాల్గొన్నారు.

## కుక్కల బెడద నివారించాలని పంచాయతీ కార్యదర్శికి గ్రామస్తుల వినతి




ఆలేరు తెలంగాణ పత్రిక ప్రజల ప్రతినిధి :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల లోని సాయిగూడెం గ్రామంలో కుక్కల బెడద నివారించాలని కోరుతూ సోమవారం గ్రామపంచాయతీ కార్యదర్శి పానుగంటి ప్రత్యూషకి గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. గ్రామంలోని ప్రధాన వీధుల్లో కుక్కలు గుంపులు గుంపులుగా సంచరిస్తూ దాడికి ప్రయత్నిస్తున్నాయని తెలిపారు. ఇప్పటికే పలువురిపై దాడి చేసి గాయపరిచాయని, వెంటనే కుక్కల బెడద అరికట్టాలని కోరారు. స్పందించిన గ్రామపంచాయతీ కార్యదర్శి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బీజని ఐలయ్య, మైల లక్ష్మయ్య, భీమగాని నరసింహులు, నల్లమాస కృష్ణ, కొండ చంద్రారెడ్డి, గంగదారి సుధీర్ కుమార్,నల్లమాస రమేష్,గ్యార సురేష్,చింతకాయల నాగేష్, బీజని సురేష్, దంతూరి హరికృష్ణ తదితరులు ఉన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన

-పీసీసీ రాష్ట్ర కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్



కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 22:

పలు ఆరోగ్య సమస్యల విషయమై చికిత్స చేయించుకుని ఆర్థిక సహాయార్థం సీఎం సహాయ నిధిని కొరకు మంత్రి పొన్నం ప్రభాకర్ ని ఆశ్రయించగా వారికి సీఎం రేవంత్ రెడ్డి నుండి మంజూరుకాగా, రాష్ట్ర రవాణా %ల% బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు పీసీసీ రాష్ట్ర కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ నేరుగా లబ్ధిదారులకు సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులను అందజేయడం జరిగింది ఇటీ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు పొన్నం సత్యనారాయణ వెంకటరమణ,బోనాల శ్రీనివాస్, ఇమ్రాన్ పాల్గొన్నారు ఈ సందర్భంగా లబ్ధిదారులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి కి, మంత్రి పొన్నం ప్రభాకర్ కి కృతజ్ఞతలు తెలియజేసినారు,

## గ్రీవెన్స్ డే లో పాల్గొన్న జిల్లా ఎస్పీ

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 22



గ్రీవెన్స్ డే లో భాగంగా,ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులతో ఎస్పీ అశోక్ కుమార్ నేరుగా మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో సమస్యలను పరిష్కరించాలని ఆదేశించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గ్రీవెన్స్ డే లో ఇచ్చిన సమస్యలను వీలైనంత తొందరగా పరిష్కరించి లబ్ధిదారులకు న్యాయం జరిగే విధంగా చేస్తామని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన లబ్ధిదారులతో ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

-జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి

తెలంగాణ పత్రిక సెప్టెంబర్22 జిల్లా సంగారెడ్డి

ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి - జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి సంగారెడ్డి జిల్లా సమీకృత కార్యాలయాల సమావేశ మందిరంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం జరిగింది. ఈ ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 33 దరఖాస్తులు అందాయని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి వివరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి, డి.ఆర్.ఓ పద్మజా రాణి కలిసి అర్జీదారుల నుండి నేరుగా దరఖాస్తులను స్వీకరించారు. అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులకు



పంపిణీ చేశారు . ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ...అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలన్నారు.



దరఖాస్తులను పరిష్కరించడంలో ఆలస్యం జరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని అన్ని శాఖల అధికారులను ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు

## బతుకమ్మ పండుగకు ప్రభుత్వం తక్షణమేనిధులు కేటాయించాలి

-బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న

ములుగు మంగపేట, సెప్టెంబర్ 22(తెలంగాణ పత్రిక)

బతుకమ్మ పండుగ సమీపిస్తున్నప్పటికీ, ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని బిఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న తీవ్రంగా విమర్శించారు. ఈ సందర్భంగాజంపన్న మాట్లాడుతూ "గ్రామపంచాయతీ కార్యదర్శులు అప్పులు తెచ్చి పంచాయతీలను నడిపిస్తున్న తరుణంలో, పండుగ ఏర్పాట్ల కోసం మరోసారి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. గత పది సంవత్సరాలుగా ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతోంది. తెలంగాణ సాంస్కృతిక గౌరవానికి ప్రతీక



అయిన బతుకమ్మ పండుగకు నిధులు కేటాయించకపోవడం దారుణం.జిల్లాలోని చాలా గ్రామాలలో వీధి దీపాలు వెలగక, అంధకారంలో బతుకమ్మ పండుగను జరుపుకోవాల్సి వచ్చిన పరిస్థితి నెలకొన్నట్లు ఆయన తెలిపారు. అందువల్ల, తక్షణమే పండుగ ఏర్పాట్లకు అవసరమైన నిధులు విడుదల చేసి, గ్రామాల ప్రజలకు బతుకమ్మ పండుగకు విద్యుత్ వెలుగులు అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## "సుచిత్రలో ఎస్.ఆర్. డెకర్స్ నూతన షోరూం ప్రారంభం"

-బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్..

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 22:

జీడిమెట్ల డివిజన్ సుచిత్ర చౌరస్తాలో ఆంజనేయులు నేత ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన "ఎస్.ఆర్. డెకర్స్ - ఫాబ్రిక్స్/ ఫర్నిషింగ్" షోరూం ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఇంటిని సరికొత్తగా తీర్చిదిద్దడంలో



ఇంటీరియర్ పాత్ర ఎంతో కీలకమని, నేటి తరం వినియోగదారులకు అనుగుణంగా ఉత్పత్తులను తయారుచేస్తూ అందరి ఆదరాభిమానాలతో అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు, నరేందర్ రెడ్డి, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఎల్లా గౌడ్, సమ్మయ్య నేత, కాలే నాగేష్, కాలే గణేష్, బాల మల్లేష్, రంగారెడ్డి డివిజన్ అధ్యక్షులు ఎర్ర శంకరయ్య, సత్యనారాయణ, పూజారి లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్, కాలేజీ యూనిఫామ్స్ పంపిణీ

పెనుబల్లి, సెప్టెంబర్ 22 (తెలంగాణ పత్రిక)

ఆశ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పెనుబల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల స్టూడెంట్స్ సుమారు 200 మందికి సోమవారం రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉచిత వైద్య ప్రదాత, టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ నోట్ బుక్స్ కాలేజీ యూనిఫామ్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా ఉంటూ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు అందిస్తూనే మా కుటుంబం ఈ సత్తుపల్లి నియోజకవర్గం లో ప్రజాసేవ కార్యక్రమాలు ఆశ స్వచ్ఛంద సంస్థ తరపున మా ప్రాణం ఉన్నంతవరకు కొనసాగిస్తూనే ఉంటామన్నారు. ఈ మధ్యకాలంలో



సత్తుపల్లి మండలంలో ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థినిలకు సుమారు 250 మందికి సైకిళ్ళు అందించడం 1500 మంది ప్రభుత్వ కార్య స్టూడెంట్స్కు నోట్ బుక్స్ యూనిఫామ్స్ అందించడం సత్తుపల్లి నియోజకవర్గంలో ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల విద్యార్థినీ విద్యార్థులకు ప్రైవేటు ప్రభుత్వ కళాశాల స్టూడెంట్స్ సుమారు 30 వేల మందికి మోటివేషన్ క్లాసులు ఇప్పించడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా పెనుబల్లి సీఐ కళాశాల విద్యార్థులకు మంచి చక్కని సందేశం అందజేశారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి సీఐ ముత్తులింగం కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, వైస్ చైర్మన్ కోటేశ్వరరావు పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు కళాశాల ప్రిన్సిపాల్, స్టాఫ్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు పసుమర్తి విశ్వనాథ్ పెద్దపల్లి మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధనకు దశలవారీగా పోరాటాలను ఉధృతం చేద్దాం

-సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గునగంటి రాజయ్య

పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :

డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు కొరకు దేశ ల వారీగా పోరాటాన్ని ఉధృతం చేస్తామని సిపిఎం పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గుణగంటి రాజయ్య అన్నారు. నాలుగవ రోజు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర లబ్ధిదారులతో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం పార్టీ పట్టణ కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య అధ్యక్షతన లబ్ధిదారులతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుణగంటి రాజన్న మాట్లాడుతూ, గత మూడు నెలలుగా డబుల్ బెడ్ రూమ్ లో ఇండ్లను అర్హులైన లబ్ధిదారులకు పంచాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ తోరూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో అనేక దఫాల ఉద్యమాలు చేస్తున్నప్పటికీ కూడా ప్రభుత్వం నుండి గాని, అధికారుల నుండి గాని ఎలాంటి స్పందన లేకపోవడం దురదృష్టకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 45 రోజులు సమయం ఇచ్చిన అధికారులు ఎక్కడ జాడ కనపడడం లేదని, ఎప్పటి వరకు రాజకీయ నాయకులే అబద్ధాలు ఆడతారు అనుకుంటే, అధికారులు కూడా అబద్ధాలు చెప్పేవారు అయ్యారని వారు సందర్భంగా గుర్తుకు చేశారు. తొర్రూర్ మున్సిపాలిటీ కేంద్రంలో కోట్ల రూపాయలు వెచ్చించి ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇండ్లను కడితే గత ప్రభుత్వం పేదలకు ఇండ్లు పంచలేదు. ఇప్పుడు ఎన్నికైన ప్రభుత్వం సుమారు రెండు సంవత్సరాలు అవుతున్నప్పటికీ కూడా ఈ డబల్ బెడ్ రూమ్ లను పంచడం లేదని వారు అసహనం వ్యక్తం చేశారు. కోట్ల రూపాయలు వెచ్చించి కఠిన ఇండ్లు నిరుపయోగంగా ఉన్నాయని, వాటిని వెంటనే అర్హులైనటువంటి లబ్ధిదారులకు వెంటనే పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల పార్టీ, లబ్ధిదారులందరినీ కలుపుకొని దశలవారీగా పోరాటాన్ని ఉధృతం చేయాలని వారు అన్నారు. ఈనెల 23న పట్టణ కేంద్రంలో లబ్ధిదారులందరితో కలిసి ర్యాలీ నిర్వహించాలని, 27వ తేదీన ఆర్డీవో ఆఫీస్ ముందు నిర్వహించే



మహాధర్నా కు డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులందరి కలుపుకొని మహాధర్నా నిర్వహిస్తామని వారి సందర్భంగా ప్రభుత్వాన్ని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, పార్టీ మండల కార్యదర్శి ఎండి యాకుబ్, మండల కమిటీ సభ్యులు జముల శ్రీను, డొనక దర్గయ్య ,ఎండి నజీర్, తిమ్మిడి రవి, గడల మల్లయ్య, సాయిలు, ధర్మయ్య, ఎండి షమీనా, శోభ, వరలక్ష్మి ,శ్రీలత , రెడ్డెబోయిన అరుణ, రేణుక , నాగమణి ,అమీనా, సౌజన్య, యాకమ్మ ,కమలమ్మ, స్వరూప భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అవును నేనే ఆఫీసు నాదే...

-తాసిల్దార్ కార్యాలయంలో షాడో పెత్తనం..

-చిన్న ఉద్యోగి చీకటి బాగోతం.

తల్లాడ,తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 22

నేను ఉండగా భయమా 12 ఏళ్లగా ఒకే చోట ఉద్యోగం. 10 పరకా ఇచ్చుకో పని ప్రారంభించుకో. తాసిల్దార్ కార్యాలయంలో ఓ గ్రామానికి చెందిన చిన్న ఉద్యోగి గత 12 సంవత్సరాల నుండి సొంత మండలంలో విధులు నిర్వహిస్తున్నారు గత కేసిఆర్ ప్రభుత్వం తరువాత వీఆర్ఏ లను జూనియర్ అసిస్టెంట్లుగా ప్రమోట్ చేసినప్పటికీ ఉద్యోగ స్థలం మాత్రం సొంత మండలంలోని నిర్వహించవచ్చు అనేదానికి సంకేతంగా తల్లాడ తాసిల్దార్ కార్యాలయం నిదర్శనం ఒకానొక కాలంలో రైతుల పాస్ పుస్తకాలు ఇప్పిస్తామని డబ్బులు తీసుకున్నారు అనే ఆరోపణలు వచ్చాయి అయినా అతనిపై ఎటువంటి చర్య




తీసుకోలేదు అప్పటి వీఆర్వో మీద ఏసీబీ రైడ్ జరగడం వల్ల కొంతకాలం సద్దుమణిగి ఉండటం జరిగింది కార్యాలయంలో అన్నీ తానే అని నమ్మిస్తూ ఉన్నతాధికారులకు కావాల్సిన పనులు చేస్తూ తనకి అనుకూలంగా మార్చుకొని బండి నడుపుతున్న చిరుద్యోగి గత రెండు సంవత్సరాల క్రితం గ్రామస్థాయి రెవెన్యూ అధికారి కానీ ఆయన ఎక్కువగా మండల స్థాయి అధికారులతోనే కలిసి ఉండటం జరుగుతుంది ఒక సర్టిఫికెట్ కావాలన్నా అది ఆఫీస్ నుంచి బయటకు రావాలన్న అతని ప్రమేయం లేనిదే రాదని మండల ప్రజలు అనడం విశేషం ఏదైనా ఆక్రమణ జరుగుతుంది అనే సమాచారం రాగా ఆయన లేనిదే ఉన్నతాధికారులు బయటకి రారు ఆయనకు సహకరిస్తే అక్రమం సక్రమమైనట్లే..చిన్న ఉద్యోగి స్వార్థం కోసం ఎంతకైనా తెగిస్తాడు తన వ్యవహారం బయటికి వస్తున్నట్లు అనిపిస్తే దానిని సాటి ఉద్యోగులకు జతచేసి ఇరికిస్తాడు అధికారి తరపున తాను వసూలు చేస్తున్నానని పని చరవేగంగా చేస్తారని హామీ ఇవ్వడం అతనికి అలవాటు ఆయన పెద్ద స్థాయి ఉద్యోగి అనుకుంటే పొరపాటే కార్యాలయంలో పనిచేసే చిన్న ఉద్యోగి.

# సిపిఐ జాతీయ మహాసభలో పాల్గొన్న కరీంనగర్ జిల్లా ప్రతినిధులు

కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 22:

భారత కమ్యూనిస్టు పార్టీ.సిపిఐ జాతీయ 25వ మహాసభలు 21 నుండి 25 వరకు పంజాబ్ రాష్ట్రం చండీఘర్ లోని కిసాన్ భవన్ లో ( సురవరం సుధాకర్ రెడ్డి నగర్) లో జరుగుతున్నాయని ఆ మహాసభలకు తెలంగాణ రాష్ట్రం కరీంనగర్ జిల్లా నుండి సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, అందె స్వామి తో పాటుగా రాష్ట్ర కేంద్రం నుండి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి లు హాజరైనట్టు పంజాల శ్రీనివాస్ తెలిపారు. మహాసభల ప్రారంభం రోజు భారీ బహిరంగ సభ జరిగిందని,సోమవారం మహాసభ ప్రారంభ సూచికగా



ఏర్పాటు చేసిన జాతీయ జెండాను సర్దార్ భగత్ సింగ్ మేనల్లుడు జగన్ మోహన్ సింగ్ ఆవిష్కరించారు.పార్టీ పతాకంను సీపీఐ పంజాబ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి భూపిందర్ సాంబేర్ ఎగురవేశారు.అనంతరం ప్రతినిధుల మహాసభ ప్రారంభమయిందని మరో మూడు రోజులపాటు ప్రతినిధుల సభ జరుగుతుందని అందులో దేశవ్యాప్తంగా గత మూడు సంవత్సరాలుగా పార్టీ నిర్వహించిన కార్యక్రమాలపై కార్యదర్శి నివేదిక ప్రవేశ పెడతారని,పార్టీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కార్మిక,కర్షక,ప్రజా సమస్యలపై నిర్వహించిన ఉద్యమాలపై,వాటి ఫలితాలపై చర్చలు జరుగుతాయని శ్రీనివాస్ తెలిపారు. పార్టీ లో అత్యున్నతమైన జాతీయ మహాసభలో ప్రతినిధిగా మొట్టమొదటి సారి పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తునాన్నని,మహాసభల స్ఫూర్తితో జిల్లాలో పార్టీని,ప్రజాసంఘాలను బలోపేతం చేయడం కోసం పనిచేస్తానని శ్రీనివాస్ తెలిపారు.

# ప్రజావాణికి అధికారుల డుమ్మా

-అధికారుల నిర్లక్ష్యం.. తీరని సమస్యలు

-ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు తప్పకుండా హాజరు కావాలి

-తహశీల్దార్ గ్రేస్ బాయి

నార్సింగి సెప్టెంబర్ 22 తెలంగాణ పత్రిక

ప్రతి సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమం నార్సింగి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఈ వారం కూడా జరిగింది.ప్రజావాణి కార్యక్రమానికి హాజరు కావలసిన 14 శాఖల అధికారులు,తహశీల్దార్ ఎంపీడీవో,ఎస్సై,మండల విద్యాధికారి, మండల వ్యవసాయ అధికారి,మండల వైద్య ఆరోగ్య అధికారి,పశు వైద్యాధికారి,ఐకెపి,మిషన్ భగీరథ ఏఈ, పంచాయతీరాజ్ ఏఈ,విద్యుత్ శాఖ ఏఈ,ఇరిగేషన్ ఏఈ,ఐసిడిఎస్ సూపర్వైజర్ తప్పకుండా హాజరు కావాల్సి ఉండగా ఈరోజు జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి తహశీల్దార్ గ్రేస్ బాయి,ఎంపీడీవో ఆనంద్,ఇంచార్జి ఏ.పీ.ఎం శ్రీనివాస్,ఇరిగేషన్ ఏ.ఈ సాయి కిరణ్,ఏఎస్ఐ మిస్బాఉద్దీన్ లు మాత్రమే హాజరయ్యారు.మిగతా



శాఖల అధికారులు ప్రజావాణి కి గైర్హాజరయ్యారు.రాష్ట్ర ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తొలుత ప్రతి జిల్లా కలెక్టరేట్ లో నిర్వహిస్తూ అనంతరం ప్రజలకు మరింత సౌకర్యం కలిగేలా జిల్లా కలెక్టర్ల ను ఆదేశించి ప్రతి మండల తహసీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం జరిగేలా ఆదేశించింది.జిల్లా కలెక్టర్ ఆదేశాలను పెడచెవిన పెడుతూ కొందరు అధికారులు తమ విధులు పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారు.అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజావాణి లో దరఖాస్తు చేసుకోవాల్సిన వారు మళ్ళీ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పోవలసి ఉంటుందాని గత తహశీల్దార్ షేక్ కరీం అన్ని శాఖల అధికారులు ప్రజా వాణి కార్యక్రమానికి తప్పకుండా హాజరు కావాలని ఎన్నో సార్లు చెప్పిన అధికారులలో మార్పు రాలేదు.ఈ సోమవారం జరిగిన ప్రజా వాణి కార్యక్రమానికి అధికారుల గైర్హాజరు పై తహశీల్దార్ గ్రేస్ బాయి ను వివరణ కోరగా ప్రతి సోమవారం జరిగే ప్రజా వాణి కార్యక్రమానికి అన్ని శాఖల మండల అధికారులు తప్పకుండా హాజరు కావాల్సి ఉన్నా కొన్ని శాఖల అధికారులు మాత్రమే హాజరు అతున్నారని అన్నారు.మిగతా అధికారులు తాము క్షేత్ర స్థాయి పర్యటన ఇతరత్రా పనులలో లో ఉన్నామని అంటున్నారని ప్రతి సోమవారం ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1 వరకు జరిగే ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు తప్పకుండా హాజరు కావాలని అన్నారు. క్షేత్ర స్థాయి పర్యటనలు ఇతరత్రా పనులు మిగతా రోజులలో చూసుకోవాలని ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం పై అధికారుల నిర్లక్ష్యం సహించబోమని ఇకపై తప్పకుండా హాజరు కావాలని ఆజ్ఞాపించారు.

# వీణవంక లో ఘనంగా సాగిన పోషణ మాస ఉత్సవాలు

-అంగన్వాడీల నిర్వహణ పారదర్శకంగా సాగాలి..

-ముఖ్యఅతిథిగా హాజరైన హుజురాబాద్ సిడిపిఓ సుగుణ..

వీణవంక ప్రతినిధి, సెప్టెంబర్ 22 ( తెలంగాణ పత్రిక).

ఐసిడిఎస్ హుజురాబాద్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో వీణవంక సెక్టార్ పరిధిలోని అంగన్వాడి టీచర్లకు పోషణ మాసం సందర్భంగా పోషణ ఉత్సవాలపై సోమవారం అవగాహన కార్యక్రమాన్ని వీణవంక లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హుజురాబాద్ ప్రాజెక్ట్ సిడిపిఓ సుగుణ హాజరయ్యారు. పోషణ మాసం ఉత్సవాలలో భాగంగా అంగన్వాడీ టీచర్ల ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. పోషణ మాసంలో పోషణ ఉత్సవాలను, ఈసీసీఈ పై





అవగాహన కార్యక్రమాలను అంగన్వాడి సెంటర్లలో ఘనంగా జరపాలన్నారు. అంగన్వాడి సెంటర్ల నిర్వహణ పారదర్శకంగా ఉండాలన్నారు. అందులో భాగంగా అంగన్వాడి టీచర్లు, ప్రీస్కూల్పిల్లలకుసృ జనాత్మకత కలిగించే బొమ్మల తయారుచేసి ప్రదర్శన చేశారు. పోషకాలు కలిగిన ఆహార పదార్థాలను తయారుచేసి అంగన్వాడీ టీచర్లుఅబ్బురపరిచారు. అనంతరం బతుకమ్మ సంబరాల్లో భాగంగా బతుకమ్మలను పేర్చి, సంతోష సంబరాలతో బతుకమ్మను ఆడారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ప్రాజెక్ట్ సిడిపిఓ సుగుణ తో పాటుగా, వీణవంక సెక్టర్ సూపర్వైజర్ రమాదేవి, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ నాగరాజు, అంగన్వాడి టీచర్లు, ప్రీ స్కూల్ పిల్లలు, తల్లులు, ఆయమ్మలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు సాధించిన ప్రశాంతి స్కూల్ పూర్వ విద్యార్థి

దేవరుప్పుల, సెప్టెంబర్ 22 (తెలంగాణ పత్రిక):

మండల కేంద్రంలోని శ్రీ సాయి ప్రశాంతి విద్యానికేతన్ పాఠశాల%శ్రీశ% చదివిన పూర్వ విద్యార్థి జోలం నగేష్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు సాధించాడు. వెల్మజాల గ్రామానికి చెందిన జోలం పాండు,స్వరూప గార్ల కుమారుడు నగేష్ స్టేట్ ర్యాంక్ 2028 సాధించడంతో భద్రాద్రి జిల్లా కొత్తగూడెం ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు సంపాదించాడు. దీంతో నగేష్ ను పాఠశాల కరెస్పాండెంట్ తోటకూరి పాండుకృష్ణ, పాఠశాల ప్రిన్సిపాల్ తోటకూరి స్వప్న, ఉపాధ్యాయ బృందం అభినందించారు.



## ఉచిత భీమాను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

-యర్రవరం పిఏసిఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు -




కోదాడ : సెప్టెంబర్ 22 ( తెలంగాణ పత్రిక )

రైతులు ఉచిత భీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిఏసిఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు అన్నారు. సోమవారం కోదాడ మండల పరిధిలోని ఎర్రవరం పిఏసిఎస్ లో పిఏసిఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో పిఏసిఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతుల కోసం 24 గంటలు కష్టపడి పనిచేస్తున్నట్లు తెలిపారు. ఇఫ్ కో కంపెనీ ఉమ్మడి నల్గొండ జిల్లా మేనేజర్ వెంకటేష్ మాట్లాడుతూ సంకట హరణ భీమా పథకం కింద ఇఫ్ కో కంపెనీ నానో ఎరువులు కొనుగోలు చేయడం ద్వారా రైతులకు ఉచిత ప్రమాద బీమా వర్తిస్తుందని తెలిపారు. భీమ యొక్క నియమ నిబంధనలను రైతులకు వివరించారు. ఏప్రిల్ నెలలో నల్లజాల కోదండరావు మృతి చెందగా వారు నానో ఎరువులను సహకార సంఘం ద్వారా తీసుకున్నారు. వారి కుటుంబానికి సంకట హరణ పథకం కింద రెండు లక్షల రూపాయల చెక్కును పిఏసిఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు చేతుల మీదుగా మృతుడి భార్య లలితకు అందజేయడం జరిగిందని తెలిపారు. అనంతరం రైతులకు నానో యూరియా గురించి అవగాహన కల్పించారు. పిఏసిఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు అన్యం రవీంద్రరెడ్డి, మదడి శ్రీను, గుగులోతు రవి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## 51 వ డివిజన్ కార్పొరేటర్ శీలంశెట్టి రమా వీరభద్రం బతుకమ్మ సంబరాలు



(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 22 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం నగరంలోని 51వ డివిజన్లో బతుకమ్మ వేడుకలు ఘనంగా, ఉత్సాహభరితంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శీలం శెట్టి రమ వీరభద్రం పాల్గొని, మహిళలతో కలిసి బతుకమ్మ చుట్టూ ఆటపాటలలో పాల్గొన్నారు. తెలుగు ఇంటి ఆడపడుచులు సంప్రదాయ వేషధారణలో రంగురంగుల బతుకమ్మలను సిద్ధం చేసి, పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రమ వీరభద్రం మాట్లాడుతూ, "బతుకమ్మ పండుగ మన తెలంగాణ సాంస్కృతిక గుర్తింపు. ఆడపడుచుల ఆనందం, ఐక్యత, సాంప్రదాయం ప్రతిబింబించే బతుకమ్మను ఘనంగా జరుపుకోవడం మనందరి గర్వకారణం. భవిష్యత్తు తరాలకు కూడా ఈ సంప్రదాయాన్ని పరిచయం చేసి, వారసత్వంగా అందించాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు. పూలతో అలంకరించిన బతుకమ్మల చుట్టూ ఆటలు, పాటలు, నృత్యాలతో సందడి నిండింది. చిన్నపిల్లల నుండి పెద్దవారివరకు అందరూ ఆనందోత్సాహాలతో పాల్గొనడంతో వేడుక ప్రాంగణం పూలదండలతో, మంగళధ్వనులతో కళకళలాడింది.

## క్రీడా ప్రాంగణం అభివృద్ధి కొరకు కృషి చేస్తాం

-ఇండోర్ అండ్ అవుట్ డోర్ క్రీడా ప్రాంగణం, వెజ్ మార్కెట్ కొరకు స్థలం పరిశీలించిన

-డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్,



కల్లూరు, సెప్టెంబర్ 22 (తెలంగాణ పత్రిక)

కల్లూరు పట్టణం లో ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రాంగణంలో గల ఇండోర్ అండ్ అవుట్ డోర్ క్రీడా ప్రాంగణం ను సోమవారం రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు అభివృద్ధి ప్రదాత, టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ మాట్లాడుతూ క్రీడా ప్రాంగణం అభివృద్ధి కొరకు కృషి చేస్తామని అన్నారు. ఖమ్మం జిల్లా నుండి మొత్తం 16 మంది మహిళ విద్యార్థినిలు కబడ్డీ ట్రయినింగ్ కు సెలెక్ట్ కాగా అందులో ముగ్గురు విద్యార్థినిలు మన సత్తుపల్లి నియోజకవర్గం వారు ఉండటం తో అందరిని కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కల్లూరు పట్టణం లో చేపలు, చికెన్, మటన్ వ్యాపారస్తుల అభివృద్ధి, సౌకర్యార్థం కల్లూరు పట్టణ అభివృద్ధి కొరకు కల్లూరు తహసీల్దార్ తో, కాంగ్రెస్ నాయకులతో కలిసి కల్లూరు పాత బస్టాండ్ ప్రాంగణం ను పరిశీలించారు. ఈ కార్యక్రమం లో కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు, సీనియర్ నాయకులు లక్కినేని కృష్ణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహ రావు,క ల్లూరు పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.

# రైతుల కోసం నిర్మించిన ఫ్యాక్టరీలో రాజకీయాలు చేయడం తగదు

– టీ పీ సీ సీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి



నంగునూరు సెప్టెంబరు 22(తెలంగాణ పత్రిక):

రైతుల కోసం నిర్మించిన పామాయిల్ కర్మాగారం ప్రాంగణంలో సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు రాజకీయం చేయడం తగదని టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి అన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు తప్పెట శంకర్, కాంగ్రెస్ నాయకుడు కాటం కిషన్ తో కలిసి సోమవారం నంగునూరులో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ నర్మెటలో నిర్మించిన పామాయిల్ కర్మాగారం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చొరవ తీసుకోవడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.310కోట్లు మంజూరు చేయడం వల్లనే పూర్తయిందని చెప్పారు. త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్న ఈ కర్మాగారం వల్ల కాంగ్రెస్ పార్టీకి పేరొస్తుందనే అక్కసుతో సోమవారం మరో ఇద్దరు ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎమ్మెల్సీలు, బీ ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలతో కర్మాగారాన్ని సందర్శించి రాజకీయం చేశారని విమర్శించారు. పదేళ్ల పాటు అధికారంలో ఉండి ఈ కర్మాగారం పార్టీ చేసేందుకు చొరవ చూప లేదని విమర్శించారు. కర్మాగారం కోసం భూముల సేకరణ కోసం చూపిం శ్రద్ధ పూర్తి చేయడంలో ఎందుకు చూపలేదని ప్రశ్నించారు. ఎమ్మెల్యే హెూదాలో కర్మాగారాన్ని సందర్శించి హుందాగా మాట్లాడకుండా రాజకీయం చేయడం సరికాదన్నారు. పదేళ్లలో బీ ఆర్ ఎస్ ప్రభుత్వం పూర్తి చేయలేని కర్మాగారం నిర్మాణాన్ని అధికారంలోనికి వచ్చిన తరువాత రెండు సంవత్సరాలలోపే నిధులను మంజూరు చేసి నిర్మాణం పూర్తి చేయడం రైతుల పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. దీనికి అభినందించాల్సింది పోయి హరీశ్ రావు రాజకీయ విమర్శలు చేయడం తగదన్నారు. పదేళ్లలో బీ ఆర్ ఎస్ ప్రభుత్వంలో అంతకుముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల పేర్లు మార్చి తెలంగాణ ప్రజల భావోద్వేగాలను అడ్డం పెట్టుకుని బీఆర్ఎస్ నాయకులు ప్రజాధనాన్ని దోచుకున్నారని విమర్శించారు. అప్పటి వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం ప్రారంభించిన జలయజ్ఞం ఫలితమే రాష్ట్రంలో అధిక విస్తీర్ణంలో వరి సాగు కావడానికి కారణమన్నారు.

# గ్రామాల్లో దుర్గాదేవి ప్రతిష్టాపన

–ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు



ముధోల్,సెప్టెంబర్20(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన ముధోల్ తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో దేవి నవరాత్రి ఉత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. దుర్గ దేవి మండపాల నిర్వాహకులు ప్రత్యేకంగా అలంకరించిన మండపాలలో దుర్గాదేవిని వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రతిష్టింపజేశారు. ఈ సందర్భంగా మొదటి రోజు అమ్మవారు శైలపుత్రి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.దీంతో భక్తులు అమ్మవారికి మొక్కలను చెల్లించుకున్నారు. దేవి శరన్న నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తులు అమ్మవారి మలధారణ స్వీకరించారు.అదేవిధంగా మండల కేంద్రంలోని గంగపుత్ర, ముదిరాజ్ యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టించనున్న దుర్గాదేవి అమ్మవారిని గ్రామంలోని ప్రధాన వీధులగుండా ఊరేగింపుగా తీసుకెళ్లారు. మహిళలు మంగళహారతులతో భాజా భజంత్రీల మధ్య కన్నుల పండుగ కొనసాగింది.

## అత్యంత భక్తి శ్రద్ధలతో దేవి నవరాత్రులు ప్రారంభం

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 22 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



ఖమ్మం : ద్వారకానగర్ , యన్.యస్.పి.రోడ్ విజయ దుర్గ ఉత్సవ కమిటి 13వ వార్షికోత్సవము స్వస్తిశ్రీ చాంద్రమానేన శ్రీ విశ్వావసునామ సంవత్సర ఆశ్వీయుజ శుద్ధ పాడ్యమి శరన్నవరాత్రి మహెూత్సవాలులో భాగంగా మొదటిరోజు సోమవారం నాడు శ్రీ బాలాత్రిపుర సుందరీ దేవిగా అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు . ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఉత్సవాలు వైభవంగా జరగనున్నాయి అని కమిటీ సభ్యులు పేర్కొన్నారు . ఆ విశ్వ మాత దుర్గాదేవి కరుణా కటాక్షాలు మనందరిపై ఉండాలని ఆకాంక్షించారు . ఈ కార్యక్రమంలో ఎల్ రాములు , ఎం భద్రయ్య , ఏ శ్రీనివాస్ రావు , బి రాంబాబు , యు రమేష్ , టి లింగరాజు , ఎల్ ఉదయ్ , జి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు .

# టీజేఎంయూ(ఎన్ యూ జే ఐ) యూనియన్ ఆధ్వర్యంలో భద్రాద్రి జిల్లా జనరల్ బాడీ సమావేశం

-యూనియన్ లో బాధ్యతతో పని చేసే వారికి పట్టం కడతాం.

-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కురిమెళ్ళ శంకర్.

భద్రాద్రి కొత్తగూడెం క్రైం సెప్టెంబర్ 22

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో సెప్టెంబర్ 25 గురువారం మధ్యాహ్నం 1 గంట నుండి 4 గంటల వరకు జిల్లా జనరల్ బాడీ సమావేశం జరుగును. రాష్ట్ర అధ్యక్షులు ఐ ప్రభాకర్ ఆదేశాల మేరకు ఈ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కురిమెళ్ళ శంకర్ తెలిపారు. ఈ సమావేశం కొత్తగూడెం లోయర్ బ్రిడ్జి పక్కన ఎంటి ఆర్ బొమ్మ కి వెనుక ఉన్న బీసీ హాల్ లో జరుగుతుందని తెలిపారు, ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవస్థాపక, రాష్ట్ర అధ్యక్షులు ఐ ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి ఎస్ సురేష్ యాదవ్ లు,రాష్ట్ర కమిటీ తరుపున పలువురు నాయకులు, జిల్లాల ఇంచార్జీలు హాజరవుతారని కావున జిల్లాలో ఉన్న యూనియన్ కమిటీ సభ్యులు, మండల, నియోజకవర్గం అధ్యక్షులు, సెక్రటరీ లు, కొత్తగా కమిటీలో ఎన్నుకోబడే సభ్యులు, యూనియన్ సభ్యులు భారీగా హాజరై ఈ సమావేశాన్ని జయప్రదం చేస్తారని అధ్యక్షులు శంకర్ కోరారు. మన జిల్లాలో సుమారు 100 మంది సభ్యులుండగా ఇప్పటి వరకు 30 మందికి పైగా పదవులు ఇచ్చిన ఘనత మన యూనియన్ దే నని, యూనియన్ లో పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ ఇది మన యూనియన్ అని చెప్పుకొనే విధంగా చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ సమానమే అని సదుద్దేశ్యంతో ప్రతి సభ్యునికి యూనియన్ ఐడి కార్డ్ అందజేస్తున్నారని, ప్రతి ఒక్కరినీ నాయకుడిలా చేయ్యాలనే గొప్ప సంకల్పం మన రాష్ట్ర అధ్యక్షులు వారికే చెందుతుందని సగర్వంగా జిల్లా అధ్యక్షులు కురిమెళ్ళ శంకర్ తెలిపారు. జిల్లాలో ఇంకా 10 ముఖ్యమైన పోస్టుల కూడా ఇవ్వాలని, ఈ సమావేశములోనే రాష్ట్ర అధ్యక్షులు ఆధ్వర్యములో జిల్లా కమిటీ వేసి జిల్లా బాధ్యతలు అప్పగించడం జరుగుతుందన్నారు. మన యూనియన్ లో బాధ్యతతో పని చేసే వారికే పట్టం కట్టాలనే ఉద్దేశ్యంతో మన జిల్లాలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర కమిటీ నాయకులు కృత నిచ్చయంతో ఉన్నామని తెలిపారు. కావున మన యూనియన్ సభ్యులు ప్రతి ఒక్కరు మీ ఆధార్, పత్రిక, చానల్ సంస్థ ఐడి కార్డ్ జీరాక్స్ తీసుకొని, మీ వంతు బాధ్యతగా పాత, కొత్త సభ్యులను అధిక సంఖ్యలో చేర్పించి, అందరిని హాజరయ్యే విధంగా జిల్లా అంత జర్నలిస్టులు కదిలి రావాలని ఆశాభావం వ్యక్తం చేస్తూ పిలుపునిచ్చారు.

# జిఎస్టి స్లాబుల తగ్గింపు చారిత్రక నిర్ణయం

-చవకగా లభించనున్న నిత్యవసర సరుకులు

-బిజెపి జిల్లా ప్రధానకార్యదర్శి సదానందం

పెద్దపల్లి,నియోజకవర్గం సెప్టెంబర్ 22 (తెలంగాణ పత్రిక)



వస్తు సేవా పన్ను విధానంలో చారిత్రాత్మక మార్పులను చేపడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో సామాన్య పేద మధ్యతరగతి ప్రజలకు లాభం చేకూరనుందని భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం తెలిపారు.జిఎస్టి స్లాబుల తగ్గింపును స్వాగతిస్తూ సోమవారం పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని జెండాచౌరస్తా వద్ద ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా సదానందం మాట్లాడుతూ,సోమవారం నుండి నూతన పన్ను విధానాలు అమల్లోకి వచ్చాయని,ఆత్మ నిర్భర్ భారతుగా దేశం ఎదగడంలో ఈ నిర్ణయం తోడ్పడుతుందని అభిప్రాయపడ్డారు.జిఎస్టి తగ్గింపుతో ప్రజలు తమకు ఇష్టమైన వస్తువులను తక్కువ ధరకే పొందవచ్చునని తెలిపారు. అన్నివర్గాల ప్రజలకు ఈ తగ్గింపు విధానం ద్వారా ప్రయోజనం చేకూరుతుందని సదానందం స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు మౌఠం నర్సింగం, అక్కెపల్లి క్రాంతికుమార్,శివంగారి సతీష్,మోర మనోహర్, పెండ్యాల కరుణాకర్,ముస్త్యాల సంతోష్, కాసనగొట్టు విజయ్,మంథెన కృష్ణ,చాతరాజు రమేష్,కుక్క వంశీ, బండ కరుణాకర్, కొమిరిశెట్టి రమేష్,తిరుపతి, సాగర్, వినయ్,అఖిల్,ప్రమోద్, సత్యం,మల్లారెడ్డి, అనుదీప్,రెడ్డి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాల రాజ్యాంగ హక్కుల కోసం పోరాడుదాం

-షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట జేఏసీ నాయకుల డిమాండ్

కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 22 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాలకు రాజ్యాంగ హక్కులు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయకపోవడం రాజ్యాంగ వ్యతిరేక చర్యగా నాయకులు ఖండించారు.కొత్తగూడెం సింగరేణి ఎస్సీ,ఎస్టీ ఉద్యోగులకార్యాలయం లో షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట జేఏసీ రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశానికి షెడ్యూల్ కులాల హక్కుల పోరాట జేఏసీ రాష్ట్ర కన్వీనర్ గోడ రమేష్ అధ్యక్షతన వహించారు.ఏజెన్సీ ప్రాంతం పేరుతో ఎస్సీ కులాలకు రాజ్యాంగ హక్కులు అమలుచేయకపోవడం రాజ్యాంగ వ్యతిరేక చర్యకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాల్పడు తున్నాయనితీవ్రంగాఖండించారు. విద్యా ఉద్యోగ.ఉపాధి,రాజకీయ పరమైన రిజర్వేషన్ నివాస ఇంటిపై సాగు చేస్తున్న భూములకు హక్కులు కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఎస్సీ కుల సంఘలతో పాటు అణగారిన కులాలను ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏజెన్సీ ప్రాంత ఎస్సీలకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చిన మాటను నిలబెట్టుకోకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పీసీసీ కమిటీ సభ్యులు జేబీ శౌరి,ఎస్సీ కార్పొరేషన్ నెంబర్ గద్దల రమేషులు ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాల రాజ్యాంగ హక్కుల కోసం జరిగే పోరాటానికి మద్దతుగా నిలబడతామని తెలియజేశారు. కార్యక్రమానికి కేటీపీఎస్ జన్కో ఉద్యోగ సంఘం రాష్ట్ర నాయకులు దండోరా శ్రీనివాస్,సింగరేణి ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం జాయింట్ సెక్రటఆర్ అంతోటి నాగేశ్వరరావు, బీసీ సంఘాల జిల్లా నాయకులు అంకినీడు ప్రసాద్,సీనియర్ జర్నలిస్టు కొండ జంపన్న, చర్మకారుల సంఘం రాష్ట్ర నాయకులు కూసపాటి శ్రీనివాస్,మాదిగ జేఏఎస్ రాష్ట్ర నాయకులు మోదుగ జోగారావు, షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట జేఏసీ రాష్ట్ర నాయకులు ఎనగంటి కృపాకర్,ఇనుముల వెంకటేశ్వర్లు,సోంపల్లి తిరుపతి,నడ్డి రవికుమార్, అభ్యుదయ కళాకారులు సిద్దల రవి,మెంతన కొండలరావు,తాండ్ర వెంకటేశ్వర్లు,మంతెన ప్రభాకరు, చదలవాడ సూరి,చలిగంటి కొమరయ్య,జన్మధర్మరాజు , ప్రవీణ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు హక్కుల కోసం పోరాడాలి...

-ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణకు ఉద్యమిద్దాం..

-గ్రామ గ్రామాన విద్యార్థి ఉద్యమాలను నిర్మిద్దాం..

-ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్.

-ఏఐఎస్ఎఫ్ లో చేరిన పలువురు విద్యార్థులు.

భద్రాద్రి కొత్తగూడెం:క్రైమ్ సెప్టెంబర్ 22 ( తెలంగాణ పత్రిక)



విద్యార్థులు తమ హక్కుల కోసం రోడ్డెక్కి పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్ అన్నారు. సోమవారం చుంచుపల్లి మండలం బూడిదిగడ్డకు చెందిన పలువురు విద్యార్థులు అఖిల భారత విద్యార్ధి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ లో చేరారు. సంఘంలో చేరుతున్న వారికి ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య ఏఐఎస్ఎఫ్ కండవాలను వేసి సంఘంలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానం పేరుతో ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే కుట్రలు కేంద్ర ప్రభుత్వం చేస్తుందని, బిజెపి అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి విద్యారంగంలో అసమానతలు తీసుకురావడానికి కులాల పేరుతో మతాల పేరుతో దేవుళ్ళ పేరుతో పాఠ్యాంశాలను రూపొందించేందుకు ప్రణాళిక రచిస్తుందని విమర్శించారు. నూతనంగా రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ విద్యారంగాన్ని పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తుందని ప్రభుత్వ పాఠశాలలో కళాశాలకు అవసరమైనటువంటి మౌలిక వసతులను కల్పించకుండా, టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయకుండా తీవ్ర జాప్యం చేస్తుందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకై ఉద్యమాలకు విద్యార్థులు సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించాలి అనే లక్ష్యంతో ఏర్పడిన ఏఐఎస్ఎఫ్ స్వాతంత్ర ఉద్యమం అనంతరం విద్యారంగ సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా అనేక పోరాటాలు చేసి నేడు కొద్దో గొప్పో ప్రభుత్వ విద్యా రంగం ఈ స్థాయిలో ఉండటానికి కారణం ఏఐఎస్ఎఫ్ పోరాటాలేనని ఈ తరుణంలో ప్రస్తుతం విద్యా రంగం తీవ్ర సంక్షోభంలో ఉన్న నేపథ్యంలో విద్యార్థి ఉద్యమాలను మరింత బలోపితం చేసుకోవాల్సిన అవసరం ఉందని, గ్రామ గ్రామాన విద్యార్థి ఉద్యమాలను నిర్మించి ఈ దేశంలో పుట్టిన ప్రతి బిడ్డకు ఉచితంగా విద్య వైద్యం అందించేందుకు, డిగ్రీలు పూర్తి చేసిన ప్రతి ఒక్కరికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు వచ్చేంతవరకు పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వినయ్ జిల్లా సమితి సభ్యులు రాజ్ కమల్ నాయకులు వరుణ్ కళ్యాణ్ మహేష్ వంశీ సాయి తదితరులు పాల్గొన్నారు.

# భూ సేకరణ, నష్టపరిహారం చెల్లింపు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

మంచిర్యాల జిల్లా, తెలంగాణ పత్రిక, సెప్టెంబర్ 22:

జాతీయ రహదారుల నిర్మాణంలో భాగంగా భూ సేకరణ, నష్ట పరిహారం చెల్లింపు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర రహదారులు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, జాతీయ రహదారులు, అటవీ, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అటవీ శాఖ అధికారులు, అదనపు కలెక్టర్లతో హైదరాబాద్ - మంచిర్యాల 4 వరుసల గ్రీన్ ఫీల్డ్ హైవే కారిడార్ పనుల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ జాతీయ రహదారుల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలో చేపడుతున్న జాతీయ రహదారులు, గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారుల నిర్మాణంలో భాగంగా భూ సేకరణ, నష్టపరిహారం చెల్లింపు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. జాతీయ రహదారుల సంస్థ, రాష్ట్ర అధికారులు సమన్వయంతో పని చేస్తూ జాతీయ రహదారులకు అవసరమైన భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన జాతీయ రహదారుల




నిర్మాణానికి ప్రాధాన్యతనిస్తూ భూసేకరణ పూర్తి చేయాలని తెలిపారు. జాతీయ రహదారి 163జి పరిధిలో పెండింగ్ లో ఉన్న 130 హెక్టార్ల భూ బదలాయింపు ప్రక్రియ ప్రాధాన్యత క్రమంలో వేగవంతం చేయాలని, రహదారి పరిధిలో ఉన్న జిల్లాల కలెక్టర్లు ప్రత్యేకంగా ఈ ప్రక్రియను పర్యవేక్షించాలని తెలిపారు. భూ సేకరణ ప్రక్రియలు కలెక్టర్లు నేరుగా రైతులతో చర్చించాలని, వారికి జాతీయ రహదారుల సంస్థ ద్వారా మెరుగైన పరిహారం అందించేందుకు కృషి చేయాలని తెలిపారు. రహదారుల నిర్మాణాలలో అవసరమైన అటవీ శాఖ అనుమతులు, కోర్టు కేసులను త్వరగా పరిష్కరించి సంబంధిత యజమానులకు నష్టపరిహారం అందించాలని తెలిపారు. జాతీయ రహదారుల నిర్మాణంలో భూసేకరణ ప్రక్రియ పూర్తి అయిన తర్వాత రహదారులు రవాణా- జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ ద్వారా రాష్ట్రపతి పేరిట ముటేషన్ జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అటవీ శాఖలోని వన్యప్రాణి సంరక్షణ పరిధిలోని రాని భూములకు సంబంధించి అనుమతులను త్వరగా మంజూరు చేసేలా అటవీశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని, ఇట్టి భూములకు బదులుగా అటవీ ప్రాంత అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జాతీయ రహదారి 163జి పరిధిలో 3వ విడత ఆర్బిట్రేషన్ కొరకు దాఖలు చేసిన 114 కేసులను పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. జాతీయ రహదారి 63 కు సంబంధించి జిల్లాకు చెందిన 17 గ్రామాలలో కోర్టు స్టే కలిగిన గ్రామాలను మినహాయించి మిగిలిన గ్రామాలలో అవార్డు జారీ చేయడం జరిగిందని, అక్టోబర్ 30వ తేదీలోగా ప్రక్రియ పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, జాతీయ రహదారుల సంస్థ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మదినిండా పువ్వుల పండుగ

-ముథోల్ లో బతుకమ్మ సంబరాలు

-ఆకట్టుకున్న చిన్నారుల నృత్యాలు, దాండియాలు



ముథోల్:22సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన ముథోల్ తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో మహిళలు సోమవారం బతుకమ్మ సంబ రాలను ఘనంగా జరుపుకున్నారు. మహిళలంతా ఒకచోటికి చేరి ఉదయాన్నే తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను ఉంచి బతుకమ్మ.. బతుకమ్మ.. ఉ య్యాలో ..బంగారు గౌరమ్మ.. ఉయ్యా లో అని ఉయ్యాల పాటలతో మహిళలు బతుకమ్మను ఆడారు. దీంతో మదినిండా పువ్వుల పండుగను జరుపుకుని బతుకమ్మకు మొక్కులను చెల్లించుకున్నారు. ఈ సంద ర్భంగా బతుకమ్మ ఎత్తుకొని ఆయా ప్రధాన వీధుల గుండా దాండియాలు, కో లాటలు ఆడుతూ, పాటలను పాడు తూ ఊరేగింపుగా స్థానిక చెరువుల వద్ద వెళ్లి బతుకమ్మలను నిమజ్జనం చే శారు. అనంతరం మహిళలు ఒకరినొకరు వాయినాలాలను ఇచ్చి పుచ్చుకొ ని సహపంక్తి భోజనాలు చేశారు.

# అమ్మ దయవుంటే అంతా శుభమే జరుగుతుంది

-శ్రీ దేవి నవరాత్రి మహోత్సవాల సందర్భంగా పలు ఉత్సవ మండపాల్లో పూజల్లో పాల్గొన్న కొత్వాల శ్రీనివాసరావు

కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 22 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. అమ్మ దయవుంటే లోకమంతా సుభిక్షంగా ఉంటుందనీ, అంతా శుభమే జరుగుతుందని,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్, మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు,అన్నారు. శ్రీ దేవి నవరాత్రి శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా పాల్వంచ పట్టణ పరిధిలోని బొల్లోరి గూడెం, రాజీవ్ గాంధీ కూరగాయల మార్కెట్ ఏరియా, భజన మందిరం, పాత పాల్వంచ మైసమ్మ తల్లి దేవాలయంలో, సంజయ్ నగర్ మహా లక్ష్మమ్మ దేవాలయంలో, జ్యోతినగర్ అమ్మవారి దేవాలయంలో, బొల్లోరిగూడెం శ్రీ లలిత కామేశ్వరస్వామి దేవాలయంలో ఏర్పాటు



చేసిన అమ్మవారి మండపాల్లో జరిగిన పూజల్లో,కొత్వాల, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మలు కన్న అమ్మ పెద్దమ్మ ఆశీస్సులే మనందరికీ శ్రీరామ రాక్ష అన్నారు. అమ్మను భక్తితో కొలిస్తే, ఆమె కరుణ ఎల్లప్పుడూ మనందరి మీద ఉంటుందని,కొత్వాల, అన్నారు. ఈ కార్యక్రమాల్లో పాల్వంచ మాజీ జడ్పిటిసి, యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, బద్ది కిషోర్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కందుకూరి రాము,



చింతా నాగరాజు, కాపర్తి వెంకటాచారి, కొత్వాల సత్యనారాయణ, కంచర్ల బాలకృష్ణ, చల్లా లక్ష్మినారాయణ, ముత్యాల రమణమూర్తి,కె.వి రావు, చావా సురేష్, మనసం శరత్, కోసూరి కిరణ్ కుమార్, మల్లేష్, వంగా రమేష్, అన్వేష్, శనగా రాంచందర్ రావు,దారా చిరంజీవి, ఉండేటి శాంతి వర్ధన్,శ్వేత ప్రకాష్, నాంపల్లి వేణు, బాడిశ శంకర్ రావు, అలెక్స్, డిష్ నాగేశ్వరరావు హర్ష వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## నర్మాలలో స్వస్థ్ నారి సాశక్త్ పరివార్ అభియాన్



గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 22

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాలలో స్వస్థ నారి సాశక్త పరివార్ అభియాన్ లో భాగంగా దంత సంరక్షణతో పాటు కంటికి సంబంధించిన వైద్య శిబిరం నిర్వహించారు. మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి గర్భిణీ స్త్రీలకు రక్త పరీక్షలు, రక్తహీనత గురించి, మాతా శిశు సంరక్షణ, బిపి, షుగర్ మరియు క్యాన్సర్ సంబంధించిన వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ డెంటిస్ట్ డాక్టర్ సారా, ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ నవనీత్ సిహెచ్ రమేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి దయాకర్ రావు

దేవరుప్పుల, సెప్టెంబర్ 22 (తెలంగాణ పత్రిక):

మండలంలోని పలు గ్రామాలలో ఇటీవల పలు కారణాలతో మృతి చెందిన కుటుంబాలను రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించారు. దేవరుప్పుల మండలం లోని ఈ సందర్భంగా సోమవారం ఆయన ముందుగా కడవెండి గ్రామానికి చెందిన మర్రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అదేవిధంగా లకావత్ తండాకు చెందిన లావుడ్య సోమ్లా, రాములు ఇటీవల పలు కారణాలతో మృతి చెందగా వారి కుటుంబాలను పరామర్శించి మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



అదేవిధంగా దేవరుప్పులకు చెందిన కారుపోతుల బిక్షమ య్య, ధర్మాపురంకు చెందిన రావుల కొండయ్యలు ఇటీవల మరణించగా వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని నింపారు. ఈ



కార్యక్రమంలో జిల్లా నాయకులు పల్లా సుందర్ రామ్ రెడ్డి, మండల అధ్యక్షుడు తీగల దయాకర్, నాయకులు గండిపల్లి యాకయ్య, ఆనంతోజు కృష్ణమూర్తి, మండల, గ్రామాల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మండల యూత్, సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు.

## కందికట్కూర్ గ్రామానికి వీధి దీపాలు పంపిణీ



ఇల్లంతకుంట, సెప్టెంబర్ 22, తెలంగాణ పత్రిక

కందికట్కూర్ గ్రామానికి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వెలిశాల జ్యోతి శ్రీనివాస్ సుమారు 100 వీధి దీపాలు, 4 హెవీ లైట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సురక్షితంగా పండుగను జరుపుకోవడమే తన ఉద్దేశమని తెలిపారు. గ్రామం మొదలు నుంచి మానేరు నది వరకు లైటింగ్ ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. అలాగే మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అడుగుజాడల్లో నడుస్తూ ప్రజలకు సేవ చేయడం తన బాధ్యతగా భావిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అమర్ గౌడ్, సీనియర్ నాయకులు రోషల్ గౌడ్, కాంగ్రెస్ నేతలు వెలిశాల శ్రీనివాస్, దొమ్మాట్టి భాగ్య, దేవవ్వ లక్ష్మి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త పాత అని తేడా లేకుండా పార్టీ కార్యకర్తలు కలిసికట్టుగా పని చేయాలి





-రాష్ట్ర ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజ్ పిలుపు.

పోతంగల్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 22.

పోతంగల్ కేంద్రంలోని కోటగిరి పోతంగల్ మండలాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల సంక్షేమాన్ని ధ్యేయంగా పెట్టుకొని పనిచేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ సారథ్యంలో రాష్ట్రంలో పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని వివరించారు. వాటిని ప్రతి ఇంటికి చేరేలా చేయడం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాధ్యతగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలు, నాయకులు ఒకే తాటిపై నడిచినప్పుడే పార్టీ బలోపేతం అవుతుందని ఆయన స్పష్టం చేశారు. కొత్తవారు - పాతవారు అనే భేదం లేకుండా అందరూ కలిసికట్టుగా ముందుకు సాగితేనే ప్రజల విశ్వాసాన్ని మరింత బలపరుచుకోవచ్చని అన్నారు. ప్రతి గ్రామం, ప్రతి వాడలో కాంగ్రెస్ శక్తిని చాటిచెప్పే విధంగా ప్రజలకు చేరువ కావాలని సూచించారు. పార్టీ పథకాలను మాత్రమే కాకుండా ప్రభుత్వ నిర్ణయాలను కూడా సక్రమంగా వివరించి, ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని సూచించారు. కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పనిచేసినప్పుడు కాంగ్రెస్ తిరిగి ప్రజల హృదయాల్లో స్థానం సంపాదిస్తుంది. అదే మన లక్ష్యం కావాలి," అని కాసుల బాలరాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో మార్కెట్ కమిటీ ఛైర్మెన్ గాయక్వాడ్ హన్మంతు , పోతంగల్ మండల అధ్యక్షులు మాజీ జెడ్పిటిసి పుప్పాల శంకర్ , కోటగిరి మండల అధ్యక్షులు షహీద్ , డీసీసీ ప్రధాన కార్యదర్శి కొట్టం మనోహర్ , గంధపు పవన్ , కామారెడ్డి జిల్లా మైనారిటీ జిల్లా అధ్యక్షులు ఖలేక్ , జిల్లా యువజన అధ్యక్షులు మధు సుధన్ రెడ్డి , సాయిలు , మన్సూర్ , రాజు , దత్తు , ధన్ రాజ్ , తయ్యూబ్ , ఖాదర్ ,వీరేశం , తదితరులు నాయకుల పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

కథలాపూర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 22

తేది:-23.09.2025 అనగా రేపు మంగళవారం రోజున పోతారం గ్రామంలో తక్కువ ఎత్తులో ఉన్న మరియు డామేజ్ అయినా విద్యుత్ స్తంభాలను మర్చి కొత్త స్తంభాలను ఏర్పాటు చేసున్నందున పోతారాం గ్రామముతో పాటు పోతారం ఫీడర్ వ్యవసాయ బావులకు కు ఉదయం 09:00 నుండి సాయంత్రం 04:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడును. కావున వినియోగదారులు సహకరించగలరు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్


## నాణ్యమైన విత్తనం, రైతన్నకు నేస్తం కార్యక్రమంలో

**-వెల్దుర్తి మండల వ్యవసాయ అధికారి ఝాన్సీ, వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ లక్ష్మీప్రసన్న**



**వెల్దుర్తిమండలప్రతిని సెప్టెంబర్,22(తెలంగాణ పత్రిక):**

నాణ్యమైన విత్తనం, రైతన్నకు నేస్తం కార్యక్రమంలో భాగంగా సోమవారం వెల్దుర్తి మండల వ్యవసాయ అధికారి ఝాన్సీ, వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ లక్ష్మీప్రసన్న వరి పంట పొలాలను పరిశీలించారు. నాణ్యమైన విత్తనాలు సేకరించే క్రమంలో రైతులు వరి పంటలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. రైతులకు ప్రభుత్వం నుండి విత్తనాలు సరఫరా చేసి తిరిగి వాటిని ఉత్పత్తి పెంచడం కోసం ఈ కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు.

## మర్రి మిట్ట జీపి లో అంగన్వాడి పోషణ మాసోత్సవాల కార్యక్రమం

**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- సెప్టెంబర్ 22. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-**



మహబూబాబాద్ జిల్లా, మర్రిమిట్ట జిపి లో శ్రీమంతాలు, అన్నప్రాసన, అక్షరాభ్యాసాలు ఈ మూడు కార్యక్రమాలు అంగన్వాడి సెంటర్ ఆధ్వర్యంలో జరుపుకున్నారు. ముఖ్య అతిథులుగా కళావతి సూపర్వైజర్ హాజరైనారు. సంబంధిత కార్యదర్శి మధు, అంగన్వాడీ టీచర్ లు పార్వతి, మంగ, జక్కుల మంగమ్మ, ఏఎన్ఎం ప్రమీల, గ్రామస్తులు, తల్లులు, గర్భిణీలు, బాలింతలు, తదితరులు హాజరైనారు.

## వర్షాలతో నష్టపోయిన వారిని రక్షించుటకు కలెక్టర్ పండుకు ఏడు లక్షల 611 రూపాయలు అందజేసిన పిఆర్టియు



**కామారెడ్డి, సెప్టెంబర్ 22,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

ఊహకందని వర్షాలతో ఉక్కిరిబిక్కినయిన కామారెడ్డి జిల్లాలోని తోటి మానవులకు సాటివారిగా సాయం చేద్దామని పెద్ద మనసు టిఆర్టియు టీఎస్ కామారెడ్డి జిల్లా శాఖ పిలుపుమేరకు జిల్లా కలెక్టర్ గారి ఫ్లడ్ రిలీఫ్ ఫండ్ కొరకు రూ. 7,06,011/- (ఏడు లక్షల ఆరు వేళా పదకొండు రూపాయలు ) జిల్లా కలెక్టర్ సహాయ నిధి కి DD రూపములో ఈ రోజు కలెక్టర్ కార్యాలయములో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు సమక్షంలో కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ గారికి అందించడం జరిగింది. సహాయ నిధికి స్పందించిన PRTU ట్స్ జిల్లా బాధ్యులను కలెక్టర్ అభినందించి ఆపద సమయంలో ఆదుకునేందుకు ముందుకు వచ్చిన మీరు ఇతర సంఘాలకు ఆదర్శంగా నిలిచారని ఇలాంటి సామాజిక కార్యక్రమాలను మరిన్ని నిర్వహించి జిల్లా అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఈ సంధర్భంగా జిల్లా అధ్యక్షులు అల్లాపూర్ కుశాల్ మాట్లాడుతూ పి ఆర్ టి సంఘం ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కొరకే కాకుండా, సామజిక కార్యక్రమాలలో ముందుంటుందని, గతములో కామారెడ్డి జిల్లా ఏర్పడిన నుండి అనేక సామాజిక కార్యక్రమాలను ముఖ్యంగా 39 పాఠశాలలను దత్తత తీసుకొని మౌలిక వసతులు కల్పించడం జరిగిందని అదేవిధంగా రెడ్ క్రాస్ సౌజన్యముతో 6 సార్లు రక్తదాన శిబిరాలను నిర్వహించి ఇప్పటి వరకు 900 పై చిలుకు బ్లడ్ యూనిట్స్ ఇవ్వడం, కరోనా కాలములో పేదలకు అందించిన 22 రోజులు నిరంతరాయంగా కామారెడ్డి మరియు బాన్సువాడ పట్టణాలలో ప్రతిరోజు 200 మందికి అన్నదానం, అదేవిధంగా అన్ని మండల శాఖలు పేదలకుపంచడం, అంగరంగ వైభవంగా స్వర్ణోత్సవాల నిర్వహణ, 2 రోజుల రెసిడెన్షల్ జిల్లా స్థాయి ఉపాధ్యాయ క్రీడల నిర్వహణ మొ నవి ఈ కార్యక్రమాలన్నింటికీ తోడ్పాటు అందిస్తున్న శ్రీపాల్ రెడ్డి కి, రాష్ట్ర సంఘ అధ్యక్షులు పులగం దామోదర్ రెడ్డి గారికి, ప్రధాన కార్యదర్శి బిక్షం గౌడ్కి, పెద్దలు బి మోహన్ రెడ్డి కి, పి వెంకట్ రెడ్డి కి, వంగ మహేందర్ రెడ్డి కి, గుండు లక్ష్మణ్ కి ధన్యవాదాలు జిల్లాలో అన్ని విధాలుగా సహకరిస్తున్న మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు ఆయా మండలాలలోని రాష్ట్ర జిల్లా మండల బాధ్యులకు , ప్రాథమిక సభ్యులకు ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు ఈ కార్యక్రమములో DEO రాజు , PRTU జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర సహాధ్యక్షులు జే. మధుసూదన్ రెడ్డి, సంగారెడ్డి, గోవర్దన్, వివిధ మండల శాఖల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు హన్మండ్లు, రమణ, రామచంద్ర రెడ్డి, ప్రసాద్, సంతోష్ రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు పాల్గొన్నారు.

# మర్లపాడులో దేవీ నవరాత్రోత్సవాలు

**కల్లూరు, సెప్టెంబర్ 22 (తెలంగాణ పత్రిక)**





దేవీ నవరాత్రి ఉత్సవంలో భాగంగా తొలిరోజు శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి అలంకరణ తో పూజలు ప్రారంభం కావడంతో అమ్మవారిని దర్శించు కునేందుకు భక్తులు వడివడిగా అడుగులేస్తున్నారు.సనాతన ధర్మ సంప్రదాయంలో శక్తి ఆరాధనకు ప్రత్యేక స్థానం ఉంది. ఆ శక్తి రూపాల్లో అత్యంత పవిత్రం.. శ్రీ బాలా త్రిపురసుందరి దేవి. అమ్మవారు శ్రీ విద్యా ఉపాసనలో బాలరూపిణి తల్లి స్వరూపంగా, విశ్వాన్ని కాపాడే కరుణామయి శక్తిగా ఆరాధించబడుతున్నారు. అవతార విశిష్టత బాలా త్రిపురసుందరి దేవి చిన్న వయసులోనూ సర్వజ్ఞత, సర్వశక్తులను కలిగి ఉన్న దివ్యరూపిణి. అమ్మవారి రూపం బాలిక వలె సుందరంగా ఉండటమే కాక, ఆ రూపంలో అంతులేని దైవ గాంభీర్యం నిక్షిప్తమై ఉంటుంది. “త్రిపురసుందరి” అనే పదమే మూడు లోకాలను తన సౌందర్యం, శక్తి, కరుణతో ఆకర్షించే తల్లిని సూచిస్తుంది.భక్తుల జీవితంలో సౌఖ్యం, ఐశ్వర్యం, జ్ఞానం ప్రసాదించడమే ఈ అమ్మవారి అవతారం యొక్క లక్ష్యం. ప్రత్యేకంగా బాలరూపంలో దర్శనమివ్వడం ద్వారా నిర్దోషత్వం, పావిత్ర్యం, సులభ సాంద్రతను మానవాళికి బోధిస్తుందని పురాణాలు చెబుతున్నాయి.బాలా త్రిపురసుందరి దేవిని ఆరాధించడం ద్వారా.. విద్యా, బుద్ధి, వాక్చాతుర్యం లభిస్తాయని.. జీవితంలో అడ్డంకులు తొలగిపోతాయని.. కుటుంబంలో సౌఖ్యం, శాంతి నెలకొంటుందని.. ఆధ్యాత్మిక సాధనలో ఉన్నవారికి సత్వర సాఫల్యం వస్తుందని భక్తుల విశ్వాసం. ఆధ్యాత్మిక సందేశం బాలా త్రిపురసుందరి రూపం మనకు ఒక శాశ్వత సందేశం ఇస్తుంది.శక్తి వయసుతో కాక, ఆత్మస్వరూపంతో నిర్ణయించబడుతుంది. చిన్నారి రూపంలోనూ మహా శక్తి దాగి ఉంటుందని తల్లి చూపిస్తుంది. ఇది మానవునికి వినయం, పావిత్ర్యం, శక్తి ఈ మూడు ఒకేసారి ఎలా కలిసివుండగలవో బోధిస్తుందని భక్తుల హృదయాలను ఆకర్షిస్తూ, కరుణాస్వరూపిణిగా కాపాడే బాలా త్రిపురసుందరి దేవి ఆరాధన, నేటికీ విశేషంగా కొనసాగుతోందని తెలిపారు. ఆమె అవతారం భక్తులకు ఆధ్యాత్మిక శక్తిని అందించడమే కాక, నిత్యజీవితంలో సౌభాగ్యానికి మార్గదర్శకంగా నిలుస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు చిమిరాల సురేష్, తొలికొండ శ్రీనివాసరావు, వంగల రామారావు, కాల్వ రమేష్, పసుపులేటి రవి, పసుపులేటి వెంకటేశ్వర్లు, బొంకూరి నరసింహారావు,తొలికొండ మారేశ్వరరావు, వంగల మురళి, బెజవాడ రవి, మర్రి మారేశ్వరరావు, చిమిరాల విజయ రాంబాబు, గ్రామస్తులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# నాడు సగర్వ స్వరాష్ట్రం..నేడు సర్వ ఘోర రాష్ట్రం

**-ప్రజల గుండెల్లో నిలిచేది గులాబీ జెండానే**
**-కేసీఆర్ నాయకత్వంలో అన్ని వర్గాలకు న్యాయం**
**- మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు**

**నంగునూరు, సెప్టెంబరు 22(తెలంగాణ పత్రిక):**



బీ ఆర్ ఎస్ హయాంలో కే సీ ఆర్ నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాలలో అభివృద్ధి సాధించి స్వరాష్ట్రం సగర్వంగా నిలిచిందని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. కాంగ్రెస్ పాలనలో సర్వం గోరంగా తయారయిందని విమర్శించారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం నాగరాజు పల్లి గ్రామానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు సోమవారం బీ ఆర్ ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు బీ ఆర్ ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి సంక్షేమంలో అగ్రగామిగా నిలిపామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తితో ఉన్నారని చెప్పారు. మళ్ళీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. ఎప్పటికయినా ప్రజల గుండెల్లో నిలిచేది గులాబీ జెండానే అని తెలిపారు. కే సీ ఆర్ నాయకత్వంలో అన్ని వర్గాలకు న్యాయం జరిగిందని పేర్కొన్నారు. అభివృద్ధి సంక్షేమాల్లో తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపిన ఘనత కే సీ ఆర్ దేనన్నారు. కే సీ ఆర్ నాయకత్వంలో సాధించుకున్న స్వరాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో సగర్వంగా చెప్పుకున్న తెలంగాణ... నేడు కాంగ్రెస్ హయం లో సర్వ ఘోరంగా తయారయిందన్నారు. బీ ఆర్ ఎస్ పార్టీలోకి చేరిన వారిలో ప్రభాకర్, ఆహీగర్, ఇమామ్, హమీద్, జక్కిరెడ్డి జీవన్ రెడ్డి తదితరులకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

## స్వస్థ్ నారి స్వశక్తి పరివార్ అభియాన్.. ... జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికార ఆదేశాల మేరకు

**వాజేడు తెలంగాణ పత్రిక సెప్టెంబరు 22.**





ఈరోజు పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో జాతీయస్థాయి కార్యక్రమం అయిన స్వస్థ్ నారి స్వశక్తి పరివార్ అభియాన్ జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు 17 సెప్టెంబర్ నుండి 2 అక్టోబర్ ప్రత్యేక వైద్య నిపుణులతో ఉచిత మెగా వైద్య ఆరోగ్య శిబిరం డాక్టర్ M రవితేజ ,చిన్న పిల్లల వైద్య నిపుణులు మరియు డాక్టర్ రాహిల్, ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది ఈ ప్రత్యేక వైద్య శిబిరం నందు 167 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్సలు చేయడం జరిగినది ఈ వైద్య శిబిరంలో డాక్టర్ గారు మాట్లాడుతూ పిల్లలకు శ్వాస కోశ సంబంధించిన వ్యాధులు వస్తాయి కనుక పరిశుభ్రమైన వాతావరణంలో స్వచ్ఛమైన గాలి వెలుతురు ఉన్న ప్రదేశంలో ఉండాలి ఉదయం పూట సూర్యరాశ్మీ లో ఉండేలాగా చూసుకోవాలని తెలియజేశారు పోషకాహార లోపంతోఉన్న పిల్లలను గుర్తించి వయసుకు తగ్గ బరువు ఉండాలని బలవంతమైన ఆహారం తీసుకోవాలని తెలియజేశారు క్షయ వ్యాధిగ్రస్తులకు కూడా పరీక్షించి చికిత్స చేయడం జరిగినది మానసిక రుగ్మతలు కలిగిన వారికి కూడా పరీక్షించి వైద్య సేవలు చేయడం జరిగినది ఈ విధంగా ఎనిమిది జాతీయ కార్యక్రమాలను ప్రత్యేక వైద్య నిపుణులతో పరీక్షించి వైద్య సేవలు జరుగుతాయని ప్రజలకు తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ వేణుగోపాలకృష్ణ, పి హెచ్ న్ సంగీత గారు, నర్సింగ్ ఆఫీసర్, రమ, రమాదేవి ఏఎన్ఎం శ్రీదేవి, శకుంతల, శారద, సుమలత ,రాజ్యలక్ష్మి హెచ్ ఎ తిరుపతి, శ్రీను, జయంత్ లాల్, డీఈఓ నవీన్ ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సింగరేణి వ్యాప్తంగా 30. వేల కాంట్రాక్ట్ కార్మికులను విస్మరించిన సింగరేణి యాజమాన్యం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

**-కేవలం 5500 లాభాల**
**-వాటా ఇచ్చి చేతులు దులుపుకోవడం కాంట్రాక్ట్ కార్మికులను దగా చేయడమే**
**-ఒక్క మాట కూడా ప్రస్తావించని గుర్తింపు సంఘం**
**-బొగ్గు గని కార్మిక యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కందగట్ల సురేందర్**

**-కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 22 (తెలంగాణ పత్రిక )**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు ప్రజా భవన్ లో నిర్వహించిన సింగరేణి గని కార్మికులకు లాభాల వాటా విషయములో 41 వేలమంది పర్మనెంట్ కార్మికులు పనిచేస్తుండగా సింగరేణిలో పనిచేస్తున్న సుమారు 30 వేల మంది కాంట్రాక్టు కార్మికుల విషయంలో ప్రభుత్వము సింగరేణి యాజమాన్యం గుర్తింపు సంఘము పల్లెత్తు మాట కూడా మాట్లాడకుండా వారి సమస్యను అసలు ప్రస్తావనే లేకుండా విస్మరించడం పట్ల, ఎంగిలి మెతుకుల్లాగా కేవలం 5500 వాటాను ప్రకటించడము పట్ల తీవ్ర అభ్యంతరాన్ని నిరసనను తెలియజేస్తున్నాం ఈ చర్య కాంట్రాక్ట్ కార్మికులను నిలువునా దగా చేయడమే అని తెలియజేస్తున్నాం. 6394 కోట్ల వాస్తవిక లాభాల నుండి వాటా ఇవ్వకుండా కేవలం 2360 కోట్ల లాభాల నుండి వాటాను ఇచ్చి 819 కోట్లను కార్మికులకు వాటాగా చెల్లించాలని నిర్ణయం తీసుకోవడం లో ఆంతర్యం ఏమిటో ప్రభుత్వం మిగతా నాలుగు వేల కోట్ల రూపాయలకు పైగా కార్మికుల సొమ్ము ఏ దారివైపు మళ్ళిందో చెప్పాలని డిమాండ్ చేస్తున్నాము.నెల రోజుల్లో వేతనాలు పెంచుతామని అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం 18 నెలలు గడిచినప్పటికీ నేటికీ వేతనాలు పెంచక పోవడం, వీరి శ్రమతోటి వచ్చిన లాభాల నుండి కూడా ఆశించిన స్థాయిలో రాకపోవడం పట్ల కాంట్రాక్టు కార్మికులు తీవ్ర అసంతృప్తిని తెలియజేస్తున్నారు. ఇటీవల ప్రజా భవన్ ముందు జరిగిన. జేఏసీ ,ధర్నా కార్యక్రమంలో సైతం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క, వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చినప్పటికీ ఆ దిశగా ఇలాంటి చర్యలు కూడా తీసుకోవడం లేదు. కాంట్రాక్టు కార్మికుల శ్రమను దోచుకొని, వీరికి అతి తక్కువ వేతనాలు ఇచ్చి తద్వారా వచ్చిన లాభాల నుండి వీరికి ఆశించిన స్థాయిలో వాటా లేకపోవడం వీరిని తీవ్ర వివక్షతకు గురి చేయడం ఈ ప్రభుత్వానికే చెల్లింది. పర్మినెంట్ కార్మికులతో సమానంగా పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు వారి కుటుంబాలు పండుగ జరుపుకోవాలని కనీసం అడ్వాన్స్ ఇచ్చే దుస్థితి కూడా సింగరేణిలో లేదు. లాభాల్లో వాటా 5500 రూపాయలు బోనస్ ఇవ్వడం సింగరేణి యాజమాన్యం ఈ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరికి నిదర్శనం. కాంట్రాక్ట్ కార్మికులంతా ప్రభుత్వాల, యాజమాన్యాల దయాదాక్షిణ్యాల మీద హక్కులు వస్తాయని భ్రమలు పడకుండా పోరాటమే ఏకైక మార్గంగా, పోరాటాల ద్వారానే హక్కులు వస్తాయని గత చరిత్రను నెమర వేసుకొని భవిష్యత్తు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని విజ్ఞప్తి చేస్తున్నాం ,ఈరోజు సింగరేణి లోని కార్మికుల సమస్యలైన వాస్తవ లాభల్లో 35%వాటా ఇవ్వాలని స్వంత ఇంటి పథకం అమలు చేయాలనీ, మెడికల్ బోర్డు ఏర్పాటుచేయాలనీ అందరిని అన్ ఫిట్ చేసి వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని, మారుపేర్ల సమస్య విషయంలో అడ్వకేట్ జనరల్ న్యాయ సలహా త్వరగా ఇచ్చేట్లు ఆదేశాలి వ్వాలని, ఇన్కమ్ టాక్స్ విషయంలో perques పై రికవరీ చేసిన వాటిని కార్మికులకు రిఫండ్ చేయాలనీ. నూతన బొగ్గుగనులు వచ్చేవిదంగా రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి యాజమాన్యానికి ఆదేశాలిచ్చి, కోయగూడెం -3,సత్తుపల్లి -3,తాడిచర్ల -2 బ్లాకులను సింగరేణికే వచ్చేవిదంగా తగు నిర్ణయం తీసుకోవాలని.పై అంశాలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విప్లవాభినందనలత, కె విశ్వనాథ్, రాష్ట్ర అధ్యక్షులు

# రాబోయే 100 ఏళ్ల కు అనుగుణంగా నాలా వ్యవస్థ..హైడ్రా కమిషనర్ రంగనాథ్

-సోషల్‌మీడియాలో దుష్ప్రచారాన్ని నమ్మొద్దు..
-చిన్నపిల్లలతో ఏదో మాట్లాడించి హైడ్రాను బద్నాం చేస్తున్నారని హైడ్రా కమిషనర్ ఫైర్...
-వెర్టెక్స్ తో హైడ్రా రాజీ పడిందని మాట్లాడే చిల్లర మాటలు ఆపుకోవాలి...
-గాజులరామారంలో నకిలీ పట్టాలతో భూములు కబ్జా చేశారు..
-నకిలీ డాక్యుమెంట్లతో కబ్జా చేసి భూములను అమ్మారు..
-ఆ భూముల విలువ రూ.15వేల కోట్లు ఉంటుంది..
-కబ్జా చేసిన వారిలో రౌడీషీటర్లు ఉన్నారు-రంగనాథ్
-కబ్జా చేసిన వాటిలో 30శాతం మాత్రమే కూల్చివేశాం ..
-కూల్చినవి కూడా నిర్మాణంలో ఉన్నవే-రంగనాథ్.
-ఇప్పటి వరకు రూ. 50 వేల కోట్ల విలువైన భూములను రక్షించాం: హైడ్రా కమిషనర్
-ఇప్పటి వరకు 923 ఎకరాలను ఆక్రమణల నుంచి రక్షించామన్న కమిషనర్..
-హైదరాబాద్ నగరంలో దాదాపు 60 చెరువులు కనుమరుగయ్యాయన్న కమిషనర్
-డీఆర్‌ఎఫ్ బృందాలను పెంచుతామన్న రంగనాథ్
-సోషల్‌మీడియాలో దుష్ప్రచారాన్ని నమ్మొద్దు-రంగనాథ్...




సికింద్రాబాద్/కంటోన్మెంట్ సెప్టెంబర్22 తెలంగాణ పత్రిక :

హైదరాబాద్ నగరంలో దాదాపు 60 చెరువులుకనుమరుగయ్యాయని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు.ఆరు చెరువులకు పూర్తిస్థాయిలో పునరుజ్జీవం కల్పించామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడించారు.గాజులరామారంలో హైడ్రా కూల్చివేతలపై రంగనాథ్ హైడ్రా కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ గాజుల రామారంలో కబ్జాలో ఉన్న నిర్మాణాలను మాత్రమే కూల్చేశాం.కాళీగా ఉన్న ఇండ్లను మాత్రమే కూల్చాము. 621 ఇండ్లల్లో ప్రజలు ఉండడంతో ఆ ఇళ్లను కూల్చలేదు. కొందరు స్థానిక రౌడీ షీటర్లు కబ్జా చేసి చిన్న చిన్న గదులు నిర్మించి అందులో పేదవారిని ఉంచే ప్రయత్నం చేస్తున్నారు. వారికి ఎదురు డబ్బులు ఇస్తూ ఆ ఇళ్లల్లో ఉంచుతున్నారు. కొందరు డబ్బులు పెట్టి కొన్న వాళ్ళు కూడా ఉన్నారు. వాళ్ళు ముందుకొచ్చి ఎవరి నుంచి కొన్నారో చెబితే వారికి న్యాయం చేయడానికి హైడ్రా సిద్ధంగా ఉంది. సోషల్ మీడియాలో ఎవరికి నచ్చినట్లు వాళ్ళు వేస్తున్నారు. ప్రజలు సోషల్ మీడియా విషయంలో అప్రమతంగా ఉండాలి. సోషల్ మీడియాపై మాట్లాడాలని అనుకోవడం లేదు. వర్టేక్స్, వాసవి విషయంలో హైడ్రా కుమ్మక్కైందని చాలామంది అంటున్నారు. ఎక్కడైనా ఎంక్వయిరీ చేసుకోచ్చు వార్టెక్స్ పై మొదట కేసు పెట్టింది హైడ్రానే. ముసాపేట్ లో నాలా ఎంక్రోచ్ చేస్తే వాసవి పై కూడా కేసు పెట్టాం. వర్టేక్స్ విషయంలో కాల్ డేటా తీస్తే నిజాలు బయటకు వస్తాయి.కబ్జాలు తొలగించే సమయంలో కొందరు చిన్న పిల్లలతో వీడియోలు పెట్టి ట్రోల్ చేస్తున్నారు.ఫాతిమా కాలేజ్, సల్కం చెరువు ప్రిలిమినరి నోటిఫికేషన్ మాత్రమే వచ్చింది. ఫైనల్ ప్రిలిమినరి నోటిఫికేషన్ పూర్తి అయ్యాక ఎం చేయాలో చేస్తాం.గాజులరామారంలో ఎవ్వరికి టైం ఇవ్వలేదు.హైడ్రా ఎవరి ఇంటికి కరెంటు కట్ చేయలేదు.నివాస గృహలను ఎక్కడ కూడా కూల్చివేతలు చేపట్టలేదు. గాజుల రామారంలో గతంలో రెవెన్యూ వాళ్ళు అనేక సార్లు నోటీసులు ఇచ్చారు. ప్రతీది హైడ్రాకు అపాదిస్తున్నారు.మాకున్నది చిన్న ఆర్గనైజషన్, నాలాలకు సెపరేటుగా ఏజెన్సీ లు ఉన్నాయి. గాజుల రామారం కబ్జాల్లో రౌడీ షీటర్లతో పాటు పొలిటిషన్స్ కూడా ఉన్నారు. కబ్జా చేసిన పొలిటిషన్స్ పేర్లు గవర్నమెంట్ కి ఇచ్చాము.వెర్టెక్స్ తో హైడ్రా రాజీ పడిందని మాట్లాడే చిల్లర మాటలు ఆపుకోవాలి. నాళాలు కబ్జా చేస్తే వాసవి పై కేసు పెట్టించాం. కేసు పెట్టడం వల్ల బిల్డర్స్ కి రావాల్సిన ఫండ్స్ కూడా ఆగిపోయాయిజ. కబ్జాలు తొలగించే సమయంలో కొందరు యూట్యూబర్స్ చిన్న పిల్లలను పెట్టి ఏదో మాట్లాడించి, హైడ్రా పై నెగటివ్ గావేస్తున్నారు.కొందరు సోషల్ మీడియాలో హైడ్రాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని హైడ్రా కమిషనర్ రంగనాథ్ చెప్పారు.చిన్నపిల్లలతో ఏదో మాట్లాడించి హైడ్రాను బద్నాం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. భూ కబ్జాలను కూడా హైడ్రా కాపాడుతుందన్నారు.ఇప్పటి వరకు 95 ఆపరేషన్స్ చేసిన హైడ్రా 923 ఎకరాల స్థలం కాపాడిందని చెప్పారు.హైడ్రా ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు రూ. 50 వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూములను పరిరక్షించామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలియజేశారు.ఇంకా నాలాల్లో డీసిల్టింగ్ కూడా చాలా ముఖ్యమైంది. అందుకోసం డీసిల్టింగ్ కు హైడ్రా పెద్దపీట వేయాలని నిర్ణయించాం. నాలాల్లో మొన్న ముగ్గురు కొట్టుకుపోయారు. అందులో ఒక్కరి బాడీ వలిగొండలో దొరికింది.మిగతా వారి కోసం హైడ్రాతీవ్రంగా శ్రమించింది. ఫ్లోటింగ్ ఎక్కువ గా ఉండడం తో ఇంకా దొరకలేదు. గేట్లు కూడా తెరవడం తోఎక్కడో ఓ చోట దొరికే అవకాశం ఉంది అని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. కబ్జాలను అలాగే వదిలేద్దమా? ఈ మధ్య కాలంలో క్లౌడ్ బరెస్ట్ జరుగుతుంది.మొన్న కుత్బుల్లాపూర్ లో 18 సెంటిమీటర్ల వర్షపాతం నమోదైంది. తక్కువ సమయంలో ఎక్కువ వర్షం హైదరాబాద్ లోకురుస్తుంది.నాలాల పునరుద్ధరణ చేయాల్సిన అవసరం ఉంది. రాబోయే 100 ఏళ్ల కు అనుగుణంగా నాలా వ్యవస్థ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది.ప్రస్తుతం 51 డీఆర్ఎఫ్ బృందాలు ఉన్నాయని, త్వరలోనే వాటి సంఖ్యను 72కు పెంచుతామని, నగరంలో 150 మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్‌లు ఉన్నాయని తెలిపారు. నాలాల వద్ద ఆక్రమణలు గుర్తించి తొలగిస్తున్నట్లు హైడ్రా కమిషనర్ తెలిపారు. వాటిలో పూడికతీత పనులను ముమ్మరం చేశామని అన్నారు.అధిక కాలుష్యం కారణంగా నగరాల్లోనే ఎక్కువగా వర్షాలు కురుస్తున్నాయని రంగనాథ్ తెలిపారు. భవిష్యత్తు అంతా యువతదే కాబట్టి,జెన్ జెడ్ తరం పార్కులు,చెరువుల గురించి ఆలోచించాలని హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ సూచించారు..

# 50%తగ్గిన దిగుబడి కి సీఎం రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలి

-సకాలంలో యూరియా అందించక పంటలు ఎర్ర బారాయి.
-పండిన పంటకు గిట్టుబాటు రేటు లేక నష్టపోతున్న రైతులు.
-యూరియా ప్రభావంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.
-మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి డిమాండ్





నర్సంపేట సెప్టెంబర్ తెలంగాణ పత్రిక

నర్సంపేట వ్యవసాయ మార్కెట్ యార్డులోని మొక్కజొన్న పంటను పరిశీలించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ....ఈ సందర్భంగా మాట్లాడుతూ....యూరియా కొరత మొదలుకుని తెలంగాణ రైతాంగం వరంగల్ జిల్లా రైతాంగం నర్సంపేట ప్రాంత రైతాంగం వరి, మొక్కజొన్న, పత్తి పంట , 50% పైబడి దిగుబడి నష్టపోవడం జరిగింది ,వచ్చినటువంటి మొక్కజొన్న పంట ముందుగా చేతికి వచ్చింది ఇప్పటి వరకు 1951 రూపాయి ధరకి రైతుల అమ్ముకునే దుస్థితి వచ్చింది తెలంగాణ ప్రాంతంలో ఉండడం దురదృష్టకరం ,దీనికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆలోచన లేకపోవడం రైతులకు సంబంధించిన పంటల కొనుగోళ్లలో కుంభకోణాలు చేయాలా, సంపాదించాల అని ఆలోచన తప్ప రైతులను ఎన్నడు ఆదుకునే ప్రయత్నం చేయలేదు ,దిగుబడి తగ్గడానికి యూరియా కొరతకు కారణం కొరతకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కారణం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు మంత్రులు కూడా కారణమే, ముందస్తు ప్రణాళిక లేకపోవడం వలన సకాలంలో యూరియ అందించకపోవడం వలన ఇవాళ పెట్టుబడి రైతులకు పూర్తయింది ,పంటలు హార్వెస్టింగ్ దశకు వచ్చాయి మూడు పంటలకు సంబంధించి 50% పైబడి పంట దిగుబడి తగ్గిపోతుంది వెంటనే ప్రతి ఎకరాకు రైతుకు 25వేల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని టిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుంది ,రేపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉమ్మడి వరంగల్ జిల్లా మేడారానికి వస్తున్నారు మేము డిమాండ్ చేస్తున్నాం రేపు కచ్చితంగా ఈ మొక్కజొన్న ధరలు పూర్తిగా పడిపోయినాయి బోనస్ ఇస్తామని చెప్పి గద్దెనెక్కినారు మద్దతు ధరకు కూడా దిక్కులేదు, 2400 రూపాయలు మద్దతు ధర ఉండంగా 1951 మించి ధర వచ్చే పరిస్థితి లేదు కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ బాధ్యత వహించాలి ,రేపు మార్కెట్ కొనుగోలు కేంద్రాలు మద్దతు ధర కొనుగోలు మీద మేడారం కు వచ్చే రేవంత్ రెడ్డి వెంటనే ప్రకటన చేయాలి,నష్టపోయిన ప్రతి పంటకి ప్రతి రైతుకు 25వేల రూపాయలను వ్యవసాయ శాఖను ఆదేశించి సర్వే నిర్వహించి రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని చెప్పి గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా వ్యవసాయం మీద ఆధారపడి ఉంది దీనికి పూర్తిగా ప్రభుత్వమే బాధ్యత వహించి ఎకరానికి 25 వేల రూపాయలు ఇవ్వాలని చెప్పి బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుంది,ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇవాళ 250 చోట్ల యూరియా కోసం క్యూలైన్లలో నిలబడ్డారు.. కాంగ్రెస్ పరిపక్వత లేని విధానాల వల్ల యూరియా కోసం వృద్దులు, మహిళలు చంటి బిడ్డలతో ఎదురు చూస్తున్నారు .. ఇవాళ ఒక్కరోజే లక్షన్నర పైచిలుకు మంది రైతులు యూరియా కోసం బారులు తీరారు.సకాలంలో యూరియా అందించాక పంటలు ఎర్రబారాయి.. పంటల దిగుబడి తగ్గే ప్రమాదం ఉంది.లక్షా 20 వేల మెట్రిక్ టన్నుల యూరియా వస్తుందని ప్రభుత్వం చెప్తోంది.. వారం పది రోజుల తర్వాత యూరియా ఇస్తే ఏం ఉపయోగం ?.. అదను తప్పితే యూరియా ఏం చేసుకోవాలి,బ్లాక్ మార్కెట్లకు తరలుతున్నా యూరియా మీద ఒక్క సమీక్ష పెట్టలేదు,వివిధ రకాల పంటలు 50 శాతం మేర పంట దిగుబడి ఉమ్మడి వరంగల్ జిల్లాలో తగ్గింది.. మార్కెట్ లో మొక్కజొన్న కొనే దిక్కు లేదు,50 శాతం తగ్గిన దిగుబడికి సీఎం రేవంత్ రెడ్డి భాధ్యత వహించాలి,దిగుబడి తగ్గిన పంటలపై ప్రభుత్వం సర్వే చేయాలి.. ఇందులో సన్న చిన్నకారు రైతుల ఎక్కువ ఉన్నారు.పంట ఏదైనా దిగుబడి తగ్గిన వాటికి రూ. 25 వేలు సబ్సిడీ రూపంలో నష్టపరిహారం ఇవ్వాలి,ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్,రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు,మాజీ ఎంపీపీ,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్,క్లస్టర్ బాధ్యులు, పట్టణ ప్రధాన కార్యదర్శి, బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్లు, పట్టణ పార్టీ బాధ్యులు,వార్డు అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, పట్టణ పార్టీ ముఖ్య నాయకులు, మండల పార్టీ బాధ్యులు ,నాయకులు,రైతులు పాల్గొన్నారు....

# పత్తిపాక గ్రామంలో ఊరేగింపుతో దుర్గమ్మ ఆగమనం

తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 22 ధర్మారం

ధర్మారం మండలం పత్తిపాక గ్రామం శ్రీ విజయ దుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సోమవారం దుర్గామాతను ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన మండపంలో ప్రతిష్ఠించడానికి ఊరేగింపుగా తీసుకువచ్చారు. సేవా సమితి సభ్యులు, మహిళలు మంగళహారతులతో అమ్మవారికి నీరాజనం పలికారు. డోలు చప్పుళ్ళు డీజే చప్పుళ్ల మధ్యకోలాటలతో, నాట్యలతో అంగరంగ వైభవంగా మండపానికి తీసుకువచ్చి ప్రతిష్టించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు, గ్రామ ప్రజలు పెద్దలు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు యూత్ సభ్యులు మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలుగా శ్రీ విజయ దుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజిస్తున్నామని భక్తులు కోరిన కోరికలు నెరవేరుస్తూ పత్తిపాక గ్రామంలో పంటలు పశువులు ప్రజలు సురక్షంగా ఉండాలని కోరుకుంటున్నారు అని తెలిపారు.



# శ్రీ లలితా దేవి ఆలయంలో అమ్మవారి మాలధారణ

-మొదటి రోజు బాలాత్రిపుర సుందరి దేవి అవతారంలో భక్తులకు దర్శనం
-శ్రీ లలితా దేవి ఆలయంలో 9 రోజులు చండీ హెూమం



తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా సెప్టెంబర్ 22:

పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీ ధర్మ శాస్త అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రతిష్టించిన శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి ఆలయంలో 11 రోజులపాటు జరగనున్న దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాలు పురస్కరించుకొని అమ్మవారి మాలధారణ 30 మంది స్వాములు, శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి సన్నిధానంలో దీక్షను స్వీకరించారు. 11 రోజులపాటు కఠినమైన దీక్ష చేస్తూ, ఉదయం, సాయంత్రం తల స్నానం ఆచరించి అమ్మవారికి ప్రత్యేక పూజలు తోపాటు, సేవలో పాల్గొంటారు. ఆలయంలో తొమ్మిది రోజులపాటు నిర్వహించిన చండీ హెూమం కార్యక్రమంలో దంపతులు పాల్గొనడం జరుగుతుంది మొదటిరోజు గణపతి పూజ ,పుణ్యాహవచనం, కలషస్తపన, రక్షకంకణ ధారణ, అఖండ దీపస్తపనం, అనంతరం బాలత్రిపుర సుందరి దేవి అమ్మవారుగా ఆలయంలో భక్తులకు దర్శనం ఇచ్చింది. మాలధారణ మాతస్వాములు, స్వాములకు ఆలయ కమిటీ సభ్యులు మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ, సాయంత్రం పూజ అనంతరం అల్పాహార కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మాలధారణ స్వాములు పాల్గొన్నారు.

# ఎన్పీడీసీఎల్ లో పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలి

-సీఎండికి వినతిపత్రం



ఆత్మకూర్ సెప్టెంబర్ 22, (తెలంగాణ పత్రిక):

తెలంగాణ ఎంపీడీసీఎల్ సిఎండి వరుణ్ రెడ్డి ని సోమవారం మర్యాదపూర్వకంగా కలిపి అన్మాను కార్మికుల సమస్యల మీద వినతి పత్రం ఇవ్వడం జరిగిందని వరుణ్ అన్నారు. అన్మాన్ కార్మికులను ఆర్టిజన్ గా గుర్తించాలని గుర్తించే విధంగా రెగ్యులర్ ఉద్యోగులతో పాటు అన్ని సమాన హక్కులు కల్పించాలని, ముఖ్యంగా (వేరియబుల్ డైలీ అలవెన్స్) 2018 నుండి ఇవ్వాల్సి ఉండగా వచ్చేనెల అక్టోబర్ నుంచి రాబోయే నూతన అగ్రిమెంట్లో విడిఏ అమౌంట్ ఏరియర్స్ తో పాటు కలిపి ఇవ్వాలని కోరడం జరిగిందన్నారు .సీఎండీ స్పందిస్తూ సమస్యల పరిష్కారం దిశగా కృషి చేస్తానని చెప్పడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్, సిఐటియు హన్మకొండ జిల్లా అధ్యక్షులు బూర వరుణ్ గౌడ్, వెంకటేష్ శివకుమార్ పాల్గొన్నారు.

# స్వర్ణ కవచ దుర్గామాత గా కొలువైన అమ్మవారు

లక్షెట్టిపేట,సెప్టెంబర్ 22, తెలంగాణ పత్రిక:



పట్టణంలోని గోదావరి రోడ్ సాయి గణేష్ భక్త మండలి ఆధ్వర్యంలో మొదటి రోజు అమ్మవారు స్వర్ణ కవచ దుర్గమాత అవతారంలో దర్శనమిచ్చింది.మొదటి రోజు భక్తులు అమ్మవారి విగ్రహాన్ని ఆనందోత్సాహాల మధ్య మేళా తాలాలతో ఘనంగా ప్రతిష్టించి పూజించారు. ముఖ్యంగా మహిళా భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. ఈ నవరాత్రులు పలు అవతారాలకు అనుగుణంగా అమ్మవారికి పూజలు నిర్వహిస్తామని, అదేవిధంగా భక్తుల విన్నపం మేరకు వివిధ కార్యక్రమాలు కూడా చేపడుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా విజన్



## తిట్ల శాంతమ్మ ఆత్మకు శాంతి చేకూరాలి

-ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచిన ఆత్మ కమిటీ చైర్మన్,బత్తుల వీరయ్య

కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 22 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల కేంద్రంలోని, సింగభూపాలెం గ్రామంలో తిట్ల భాస్కర్ తల్లి తీట్ల శాంతమ్మ దిన దశ కార్యక్రమాలు పాల్గొన్న ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య తిట్ల భాస్కర్ టిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడిగా పనిచేస్తున్నారు గత వారంలో ఆయన తల్లి మృతి చెందగా ఆమె మృతికి ప్రగాఢ సానుభూతిని టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాఘవేంద్రరావు తో కలిసి ఆమె మృతికి సంతాపం ప్రకటించిన విషయం తెలిసినదే తిట్ల శాంతమ్మ మృతి చెందడం ఎంతో బాధాకరమైన విషయమని ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని సోమవారం జరిగిన దినదశ కార్యక్రమంలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచిన బత్తుల వీరయ్య ,ఆయనతో పాటుగా కత్తి బాలకృష్ణ, తిట్ల వరయ్య, యేసు రత్నం, చిట్టిబాబు, గోరంట్ల అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## స్కాలర్స్ గ్రామర్ స్కూల్'లో అటుకుల బతుకమ్మ సంబరాలు

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా సెప్టెంబర్ 22:



పెబ్బేరు పట్టణ కేంద్రంలోని లిటిల్ స్కాలర్స్ గ్రామర్ స్కూల్'లో అటుకుల బతుకమ్మలో భాగంగా ఘనంగా బతుకమ్మ సంబరాలను నిర్వహించడం జరిగినది. పాఠశాలలోని విద్యార్థులు రకరకాల పువ్వులతో బతుకమ్మలను తయారు చేసుకొని పాఠశాల ఆవరణలో చక్కగా ప్రదర్శించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు పాల్గొని విద్యార్థినీ, విద్యార్థులు అందరూ కూడా చక్కగా విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని బతుకమ్మను ప్రార్థించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు బి.ప్రభావతి మేడం, అకాడమిక్ ప్రిన్సిపల్ జి.రామస్వామి, పాఠశాల ప్రధాన సలహాదారులు ఎం.వెంకటయ్య, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగినది.

## "సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బతుకమ్మ సంబరాలు



సంగారెడ్డి సెప్టెంబర్ 22 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయం లో జిల్లా కలెక్టర్ బతుకమ్మ సంబరాలు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మధురి అదనపు కలెక్టర్ (ఏసీ) చంద్రశేఖర్ సబ్ కలెక్టర్ ఉమా హారతి ఏడీ సర్వే లాండ్స్.వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## చిట్కుల్ కాలనీల జలమయం: సిపిఎం వినతిపత్రం

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 22 తెలంగాణ పత్రిక



ఇస్నాపూర్ మున్సిపాలిటీ చిట్కుల్ పరిధిలోని కాలనీలు భారీ వర్షాలకు జలమయమయ్యాయని, రోడ్లలో మోకాలు లోతు నీళ్లు చేరడం వల్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోందని సిపిఎం డివిజన్ కార్యదర్శి నాగేశ్వరరావు తెలిపారు. సోమవారం సిపిఎం బృందం ముత్తంగి చెరువు పరిధిలోని నాగార్జున కాలనీ, రాధమ్మ కాలనీ, నవోదయ కాలనీ, పార్థసారథి నగర్, ఓడిఎఫ్ కాలనీలను పరిశీలించి, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలంటూ ఇస్నాపూర్ మున్సిపల్ కమిషనర్ వెంకట్ కిషన్ రావుకు వినతిపత్రం అందజేశారు.నాగేశ్వరరావు తెలిపారు ముత్తంగి చెరువు కింద ఉన్న సహజసిద్ధ కాలువలను మూసివేసి అనేక నిర్మాణాలు జరుగడం వలన వర్షపు నీరు ఇళ్లలోకి చేరుతోంది. వర్షపు నీరు, మురుగు నీరు కలిసే పరిస్థితి ప్రజల ఆరోగ్యానికి హానికరం. కాబట్టి కబ్జాలను తొలగించి కాలువలను పునర్రూపకల్పన చేసి, అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్, కల్వర్ట్ వ్యవస్థను ఏర్పాటు చేయాలి. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు శాంత కుమార్, నల్లగండ్ల రాజు, రాజేష్, రాజు గౌడ్, పోచయ్యలు పాల్గొన్నారు.

## జన్నారం లో జనం ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

-సమాజంలో పాత్రికేయుల పాత్ర కీలకం

-వారి సమస్యల పరిష్కారానికి కృషి

-నూతన కమిటీ ఎన్నిక

తెలంగాణ పత్రిక, మంచిర్యాల జిల్లా ఆర్సి, తుదుం జితేందర్ సెప్టెంబర్ 22:




అధ్యక్షులుగా కండ్ల శ్రావణ్, ప్రధాన కార్యదర్శిగా తుదుం జితేందర్, ఉపాధ్యక్షులుగా శనిగారపు వెంకటేష్, కోశాధికారిగా శనిగారపు మహేష్, సంయుక్త కార్యదర్శిగా జునుగురు గణేష్, ప్రచార కార్యదర్శిగా దాసన్న నవీన్, కార్యవర్గ సభ్యులు భోజనపు సురేందర్, బొట్ల భాగ్య రావు, అంబటి శరత్, పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి తన వంతు పూర్తి సహకారం అందిస్తానని బి ఆర్ ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ భూక్య జాన్సన్ నాయక్ అన్నారు. సోమవారం జన్నారం మండలంలోని రామకృష్ణ హాస్పిటల్ పైన నూతనంగా ఎన్నికైన జనం ప్రెస్‌క్లబ్ కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. సమాజంలో పాత్రికేయుల వృత్తి ఎంతో గౌరవప్రదమైందని ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారంలో భాగస్వాములు కావాలని అన్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులచే ఆయన ప్రమాణస్వీకారం చేయించి కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు.

## కార్మికులకు ఇచ్చే లాభాల్లో 75% పైగా కోత విధించారని ఆగ్రహం, వ్యక్తం చేసిన

-రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం, నాయకులు,కాపు కృష్ణ

కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 22 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.మొత్తం రూ. 6394 కోట్ల లాభాలు గడిస్తే, కేవలం 2360 కోట్లలో 34% ఇవ్వడం ఏమిటని నిలదీత దసరా పండుగ పూట కార్మికులకు చేదు కబురు చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,సమైక్య రాష్ట్రంలో అయినా, ఇప్పుడైనా సింగరేణి కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ద్రోహమే చేసింది,నమ్మి ఓటేసినందుకు సింగరేణి కార్మికులను నయ వంచన చేసిందని మండిపాటు బిఆర్ఎస్ పాలనలో సింగరేణి కార్మికుల సంక్షేమం.. కాంగ్రెస్ పాలనలో ఘోరమైన సంక్షోభం అంటూ ఫైర్,నికర లాభాల్లో కోట్లలో 34% ను కార్మికులకు బోనస్ గా ప్రకటించాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం పక్షాన కాపుకృష్ణ డిమాండ్ చేశారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటితే చేతలు గడప దాటవనే విషయం సింగరేణి కార్మికుల విషయంలో మరోసారి రుజువైంది.దసరా సందర్భంగా సింగరేణి కార్మికులకు తీపి కబురు బదులు చేదు కబురు చెప్పి కార్మికుల కడుపు మీద కొట్టి తీవ్ర నిరాశకు నెట్టారు. మొత్తం లాభం 6394 కోట్ల నుండి కాకుండా, 2360 కోట్ల నుండి బోనస్ చెల్లించడం దారుణం.పంచాల్సిన వాటాను తగ్గించి, శాతాలు పెంచి సింగరేణి కార్మికులను దారుణంగా మోసము చేశారు.ఇంకా గతడాది కూడా ఇదేవిధంగా మోసం చేసి, బోనస్ లో సుమారు 50% వాటా కోత విధించారు.మొత్తంగా సంస్థ గడించిన లాభాల ఆధారంగా ప్రతి ఏడాది కార్మికులకు ఇచ్చే బోనస్ ను కూడా బోగస్ చేసారు. లాభాల వాటలో నికర లాభం నుండి సుమారు 75% కోత విధిస్తూ కార్మికులకు చేసిన అన్యాయాన్ని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాం. ఎంతో శ్రమించి సంస్థకు మంచి ప్రాఫిట్ చూపించినందుకు డబుల్ వాటా సుమారు 5 లక్షలు వస్తుందన్న కార్మికుల ఆశలను అడియాశలు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం.గతంలో కేసీఆర్ సర్కారు ఎప్పుడైనా నికర లాభంలో కార్మికులకు వాటా ఇచ్చారు. కాంగ్రెస్ మాత్రం వచ్చిన లాభాన్ని మూడో వంతు పక్కన పెట్టి మిగిలిన ఒక వంతులో వాటా ఇవ్వడం దుర్మార్గం.గతేడాది సింగరేణి భవిష్యత్ ప్రణాళిక కోసమని పక్కన రూ.2,289 కోట్లు ఏమయ్యాయో తెలియని పరిస్థితి. ఇప్పుడు 4034 కోట్ల సింగరేణి సొమ్ముకు ఎసరు పెట్టారు! గత సంవత్సరం 33% ఇవ్వగా మిగిలిన 67% ఈ సంవత్సరం ఇస్తానన్న 34 శాతం మిగిలిన 66% తో ఏ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కాంగ్రెస్ గవర్నమెంట్ వచ్చినంక ఒకే సంవత్సరంలో సింగరేణి సంస్థ అభివృద్ధికి అని రెండుసార్లు అమౌంట్ ని ఉంచుతున్నారు. కార్మికులకు హక్కుగా రావాల్సిన వాటా ఎవరి జేబులకు మళ్లిస్తున్నట్లు,కార్మికులు చేసిన కష్టానికి, ఫలితం ఇవ్వకపోవడం దారుణం.కెసిఆర్, మార్గనిర్దేశనంలో తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి సింగరేణి సంస్థ లాభాల్లో దూసుకు పోయింది.కార్మికుల కష్టానికి గుర్తింపుగా ఆర్జించిన నికర లాభాల నుంచి కార్మికులకు ప్రతి ఏడాది వాటాను పెంచుతూ వచ్చారు. సమైక్య రాష్ట్రంలో 1998-99 నుంచి 2010-11 వరకు సింగరేణి లాభాల్లో కార్మికులకు ఇచ్చిన వాటా కేవలం 11నుండి 16 శాతమే. అప్పుడున్న ప్రభుత్వాలు యూనియన్లు 12 సంవత్సరాల లో 6% మాత్రమే పెంచడం జరిగింది. కానీ టీబీజీకేఎస్ వచ్చిన తర్వాత తెలంగాణ రాష్ట్ర ఏర్పడ్డ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు 16% నుండి 32 శాతం వరకు పెంచడం జరిగింది 10 సంవత్సరాలలో 16% పెంచడం జరిగింది. కానీ ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం నికర లాభం నుండి సింగరేణి సంస్థ అభివృద్ధి గాని దాదాపు నాలుగు వేల కోట్లు పక్కన పెట్టడం జరిగింది మరి కార్మికులకు ఇస్తున్న 34% ఇవ్వగా మిగిలిన 66% సింగరేణి సంస్థ అభివృద్ధికే కదా,స్వరాష్ట్ర సాధన కోసం ఉద్యమం వెంట నడిచిన సింగరేణి కార్మికుల కష్టాలను దృష్టిలో పెట్టుకుని సీఎం కేసీఆర్ ఎంతో ఉదారతతో వ్యవహరించి ఏ రాష్ట్రం ఏర్పడినప్పుడు లేని ఇంక్రిమెంట్ తెలంగాణ రాష్ట్రం ఏర్పడగానే సింగరేణి కార్మికులకు తెలంగాణ ఇంక్రిమెంట్ ఇవ్వడం జరిగింది సకల జనుల సమ్మె చేసి నష్టపోయిన జీతం సింగరేణి కార్మికులకు మరల ఇవ్వడం జరిగింది.2022-23లో కార్మికులకు సంస్థ లాభాల్లో ఏకంగా 32 శాతం వాటాను ప్రకటించి కార్మికుల కష్టానికి గుర్తింపు, గౌరవం ఇచ్చారు. లాభాల వాటాను 16 శాతం ఉన్నదానిని 32 శాతం వరకు పెంచిన ఘనత తెలంగాణ కేసీఆర్ కే దక్కుతుంది.కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అందరికీ వెలుగు అందించే సింగరేణి కార్మికుల జీవితాల్లో చీకటి నింపే ప్రయత్నం చేస్తుంది. సమైక్య రాష్ట్రంలో కార్మికులకు జరిగిన అన్యాయం కంటే తీవ్ర అన్యాయం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నది. బి ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రతి ఏటా కార్మికులకు చెల్లించినట్లుగానే లాభాల్లో వాటా చెల్లించాలని, నికర లాభం లో 34% బోనస్ గా ప్రకటించాలని వచ్చిన నికర లాభం నుండి 34% ఇస్తే సుమారుగా ప్రతి ఒక్క కార్మికునికి ఐదు లక్షల వరకు వస్తాయి. టీబీజీకేఎస్ పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపుకృష్ణ .తెలంగాణ ఉద్యమంలో, తెలంగాణ రాష్ట్ర ప్రగతిలో ఎంతో కీలకంగా ఉన్న సింగరేణి కార్మికులకు అన్యాయం జరిగితే టీబీజీకేఎస్, బి ఆర్ ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదు. కార్మికుల పక్షాన పోరాటం చేస్తుంది. దీనిలో భాగంగా రేపు అన్ని మైన్స్ ల మీద అన్ని డిపార్ట్మెంటులలో అన్ని ఆఫీసులలో నల్ల బ్యాడ్జీలు పెట్టుకొని నిరసన తెలియజేయాలని పేర్కొన్నారు. సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసాన వీరభద్రం, కొత్తగూడెం ఏరియా వైస్ గడప రాజయ్య, కార్పొరేట్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ తుమ్మ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బతుకమ్మ ఉత్సవాలను వైభవంగా నిర్వహించాలి

-కామారెడ్డి జిల్లా కలెక్టర్

కామారెడ్డి ,సెప్టెంబర్ 22,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)




కామారెడ్డి జిల్లాలో బతుకమ్మ ఉత్సవాలను వైభవంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. దసోమవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ జిల్లాలో బతుకమ్మ ఉత్సవాలను వైభవంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు బతుకమ్మ పండుగ సందర్భంగా తెలంగాణ సాంస్కృతి మరియు పండుగ వాతావరణం వెల్లి విరిసేలా వివిధ శాఖల అధికారుల సమన్వయంతో జిల్లావ్యాప్తంగా బతుకమ్మ పండుగ నిర్వహించాలని అన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ లైట్లతో ముస్తాబు చేయాలని, జిల్లాలో బతుకమ్మ హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని, మున్సిపాలిటీలు మరియు గ్రామాలలో బతుకమ్మ ఆడే ప్రాంతాలు మరియు బతుకమ్మను నిమజ్జనం చేసే చెరువులు ఇతర నీటి వనరుల వద్ద విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, మైకులను ఏర్పాటు చేయాలని, పరిసరాలను శుభ్రపరచాలని, నిమజ్జనం ప్రాంతంలో గజ ఈతగాలను అందుబాటులో ఉంచాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో పౌష్టికాహారం మేళాలను నిర్వహించాలని, కలెక్టరేట్ లో సద్దుల బతుకమ్మ వరకు ప్రతీ రోజు ఒక డిపార్ట్మెంట్ బతుకమ్మ పండుగను నిర్వహించాలని, 30వ తారీకు సద్దుల బతుకమ్మ రోజు కలెక్టరేట్ లో ప్రభుత్వ ఉద్యోగులచే పెద్ద ఎత్తున బతుకమ్మ పండుగ నిర్వహించాలని ఆదేశించారు. బతుకమ్మ పండుగ ఉత్సవాలకు జిల్లా నోడల్ అధికారిగా డిఆర్డిఓ అన్ని పనులు సక్రమంగా జరిగేలా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకోవాలని డిఆర్డిఓ సురేందర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా అదనపు కలెక్టర్లు విక్టర్, చందర్, ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి చరిత్రలో ఇది మరోసారి ఐఎన్టియుసి నాయకుల కృషి ఫలితంగా కార్మికుల కుటుంబాలలో ఆనందం

-ఐ ఎన్ టి సి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్,ఎండి రజాక్

కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 22 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, హైదరాబాద్:- సింగరేణి లాభాల వాటా ప్రకటన చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఐటి శాఖ మంత్రి శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ శ్రీ బి.జనక్ ప్రసాద్, సింగరేణి సంస్థ సీ - ఎం.డి, శ్రీ ఎన్ బలరాం నాయక్, డైరెక్టర్స్ మరియు సింగరేణి ఉద్యోగులందరికీ, డిఎల్ఆర్ కార్మికులందరికీ కొత్తగూడెం ఐఎన్టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, మరియు కొత్తగూడెం ఏరియా ఐఎన్టీయూసీ నాయకులు అభినందనలు తెలియజేయడం జరిగింది సింగరేణి కంపెనీ 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను లాభాలను ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,మొత్తం ?2360 కోట్ల లాభాల్లో 34% ను కార్మికులకు కేటాయించడం జరిగింది, సింగరేణి లోని పర్మనెంట్ ఉద్యోగులకు ?802.4 కోట్లు పంపిణీ చేయనున్నారు. ఒక్కో కార్మికునికి సగటున ?1.95 లక్షలు అందనున్నాయి, కాంట్రాక్టు కార్మికులకు ప్రత్యేకంగా ?5,500 చొప్పున ఇవ్వనున్నారు,పెర్మనెంట్ మరియు కాంట్రాక్టు కార్మికులకు కలిపి సింగరేణి మొత్తం ?819 కోట్లు చెల్లించనుంది. కార్మిక కుటుంబాలలో ఆనందం వ్యక్తం వెల్లి విరిసింది. సంబరాలు జరుపుకున్న యూనియన్ నాయకులు. ఈ యొక్క కార్యక్రమాన్ని యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.